www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
VELTHURU TELUGU DAILY
రంగారెడ్డి
# వెలుతురు
తెలుగు దినపత్రిక
శుక్రవారం 07 మార్చి 2025
సంపుటి :06 సంచిక : 277 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH

## అసత్య ప్రచారాలు చేస్తే పరువునష్టం కేసు వేస్తాం

- టీజీపీఎస్సీ




2 లో..

# కాంగ్రెస్‌కు కర్రుకాల్చి వాత పెట్టారు

- ఇప్పటికైనా ఇచ్చిన హామీలు నెరవేర్చండి
- ఎమ్మెల్సీల విజయంతో మా బాధ్యత పెరిగింది
- ప్రజా సమస్యలపై ఇక చట్టసభల్లో నిలదీస్తాం
- సిఎం రేవంత్ గాలి మాటలకు సమాధానం చెప్పాలా
- మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి





**హైదరాబాద్,మార్చి6 ( వెలుతురు):** ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను ఆశీర్వదించి అఖండ విజయాన్ని కట్టబెట్టిన తెలంగాణ సమాజానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు . బీజేపీ రెండు ఎమ్మెల్సీ స్థానాలను కైవసం చేసుకున్న సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 'ఈ విజయం తెలంగాణ సమాజానికి, ఉపాధ్యాయులకు అంకితం ఇస్తున్నామని అన్నారు.రెండు ఎమ్మెల్సీలు ఏక కాలంలో రావడం చాలా సంతోషం. గత పార్లమెంటు ఎన్నికల్లో ప్రత్యామ్నాయ పార్టీగా బీజేపీని ఆదరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొద్దీ నెలల్లోనే కాంగ్రెస్ 2 లో..

## ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లుకు కేబినెట్ ఆమోదం

- ముసాయిదా బిల్లుకు తుది మెరుగులు దిద్దాలని సిఎం ఆదేశం



**హైదరాబాద్,మార్చి6( వెలుతురు):** ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. న్యాయ నిపుణుల సలహాలు తీసుకుని ముసాయిదా బిల్లుకు తుది మెరుగులు దిద్దాలని, న్యాయపర చిక్కులు లేకుండా చూడాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో కేబినేట్ భేటీ కొనసాగింది. మాల, మాదిగ, దక్కలి.. ఇలా తెలంగాణలో 59 ఎస్సీ కులాలు ఉన్నాయి. ఆ జాబితాలోని కులాలకు ప్రభుత్వ విద్య, ఉద్యోగాల్లో కొంత శాతం వరకు రిజర్వేషన్ ఉంటుంది. తెలంగాణలో అది 15 శాతం ఉంది. అంటే వందలో 15 2 లో..

## జానారెడ్డితో సిఎం రేవంత్ భేటీ

- తాజా రాజకీయాలపై ఇరు నేతల చర్చ



**హైదరాబాద్,మార్చి6( వెలుతురు):** తాజా రాజకీయాల నేపథ్యంలో అనూహ్యంగా సీఎం రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జానారెడ్డి నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా సుమారు అరగంటకు పైగా వీరి మధ్య పలు అంశాలపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. అయితే జానారెడ్డితో సీఎం రేవంత్ భేటీపై ప్రభుత్వ వర్గాలలో ఆసక్తికర చర్చ నడుస్తోంది. జానారెడ్డిని ప్రభుత్వ ముఖ్య సలహాదారుగా 2 లో..

## బీజేపీ ఎమ్మెల్సీకి ప్రధాని అభినందనలు



**న్యూఢిల్లీ,మార్చి6( వెలుతురు):** తెలంగాణలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయంతో కొత్తగా ఎన్నికైన మల్క కొమరయ్య, అంజిరెడ్డిని ప్రధాని మోదీ అభినందించారు. బీజేపీకి మద్దతుగా నిలిచిన తెలంగాణ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలతో కలిసి పనిచేస్తున్న తమ 2 లో..

## ముదిగొండలో రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**వెలుతురు, ఖమ్మం జిల్లా, మార్చి 6:** మధిర నియోజకవర్గం ముదిగొండ మండల కేంద్రంలో ముదిగొండ- వల్లభి రోడ్డును నాలుగు లైన్లకు విస్తరిస్తూ డ్రైనేజీ సదుపాయం మరియు ఫుట్పాత్ ఉండేలా అభివృద్ధి చేయాలని రూపాయలు 28 కోట్లతో నిర్మాణ పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గురువారం నాడు శంకుస్థాపన చేశారు, అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు, అలాగే ప్రతి గ్రామంలో రోడ్లు అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని భట్టి విక్రమార్క తెలిపారు, అలాగే రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని, ప్రతి ఒక్క కుటుంబానికి ప్రభుత్వం ఉచితంగా ఇండ్లు నిర్మించాలని లక్ష్యం గా ఉన్నదని తెలిపారు, అలాగే ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు, అలాగే రాష్ట్రంలో అన్ని రకాల ఉచిత రేషన్ కార్డులను పంపిణీ చేయాలని నిర్ణయించి ప్రజలకు త్వరగా అందించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు, ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు జిల్లా, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు,



## ఎన్నికల్లో గెలుపోటములు సహజం

- మంత్రి పొన్నం ప్రభాకర్

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 6:** రంజాన్ గిఫ్ట్ ఇచ్చానంటూ మాట్లాడుతున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు ఆయన రాజకీయ 2 లో..

## కాంగ్రెస్- బీఆర్ఎస్ పార్టీలు ఏకమైన బీజేపీ ని ఓడించలేవు

**ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై బి.జె.ఎల్.పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి**



(రాపర్తి భాస్కర్ గౌడ్)


**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 6:** కాంగ్రెస్, బీఆర్ఎస్ ఏకమైనా బిజెపిని ఓడించలేవని ఎమ్మెల్సీ ఎన్నికలు నిరూపించాయని బీజేపీ శాసన సభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు, ఆయన గురువారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో పలు అంశాలను ప్రస్తావించారు, రాష్ట్రంలో రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ విజయం పెరుగుతున్న బిజెపి బలానికి నిదర్శనం అన్నారు, మొన్న లోకసభ, నేడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలంగాణలో ప్రధాన ప్రతిపక్షం బిజెపినే అని నిరూపించాయి. ఇక నుంచి జరిగే ఏ ఎన్నికల్లో అయినా గెలుపు కమలానిదే. సిఎం రేవంత్ రెడ్డి సుడిగాలి కాంపేయిన్, మంత్రుల విస్తృత ప్రచారం కూడా కాంగ్రెసును గెలిపించలేదంటే ప్రభుత్వ వ్యతిరేకత తీవ్రంగా ఉందని రుజువైందని మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు, తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో బీజేపీ రెండు సీట్లను గెలుచుకోవడం పార్టీకున్న జనాదరణకు అద్దం పట్టింది. ఆదిలాబాద్-నిజామాబాద్-కరీంనగర్-మెదక్ ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్ సెగ్మెంటు నుంచి గెలిచిన బీజేపీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి ,ఇదే నియోజకవర్గం నుంచి టీచర్స్ 2 లో..

## ఎస్ఎల్‌బీసీ ఘనటపై నిజాలు దాస్తున్న కాంగ్రెస్

- ప్రమాదం గురించి పట్టించుకోలేదు
- కమీషన్ల కోసమే పనులు
- మాజీమంత్రి కేటీఆర్ ఆరోపణలు



**హైదరాబాద్,మార్చి6( వెలుతురు):** ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ప్రమాదం జరుగుతుందని ముందే తెలిసినా కాంగ్రెస్ ప్రభుత్వం నిజాలను దాచి ఉంచిందని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం జరుగుతుందని ముందే 2 లో..




## ఎన్టీఆర్ దగ్గర ఇద్దరమూ తర్ఫీదు పొందాం

- ఎన్టీఆర్ ఆదేశాలను తప్పకుండ పాటించేవాళ్లం
- దగ్గుబాటిలో ఇంతటి డెప్త్ ఉందనుకోలేదు
- ప్రపంచచరిత్ర పుస్తకావిష్కరణలో సిఎం చంద్రబాబు

**విశాఖపట్నం,మార్చి6( వెలుతురు):** మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు ప్రపంచతత్వం, నాయకత్వంపై అధ్యయనం చేసి పుస్తకం రాశారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు ప్రతి అంశాన్ని లోతుగా విశ్లేషిస్తారని.. ఆయన పుస్తకం రాస్తారని ఎప్పుడూ అనుకోలేదని.. వెంకటేశ్వరరావులో ఇంత డెప్త్ ఉందని తెలియదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. విశాఖలోని గీతం యూనివర్సిటీలో దగ్గుబాటి వెంకటేశ్వరరావు రచించిన 'ప్రపంచ చరిత్ర' పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. సీఎం చంద్రబాబు , మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ , బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి,ఎంపి శ్రీభరత్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. దగ్గుబాటి వెంకటేశ్వరరావు తమ కుటుంబంలో

## రాష్ట్ర సమస్యలపై పార్లమెంటులో నిలదీయండి

- పోలవరం ఎత్తు తగ్గింపు..విశాఖ స్టీల్ ప్రైవేటీకరణలపై మాట్లాడండి
- డీ లిమిటేషన్ వ్యవహారంపైనా కేంద్రాన్ని నిగ్గదీయండి
- పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఎంపిలకు జగన్ సూచన



**అమరావతి , మార్చి6 ( వెలుతురు):** రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఎక్కడా రాజీ పడొద్దు.. రాష్ట్ర సమస్యలపై పార్లమెంటులో గట్టిగా గళం వినిపించండని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 2 లో..

## విజయవాడలో ఎన్టీఆర్ ట్రస్ట్ భవనం

- శంకుస్థాపన చేసిన ట్రస్టీ నారా భువనేశ్వరి
- వచ్చే ఏడాదికల్లా అందుబాటులోకి తెస్తామని ప్రకటన



**విజయవాడ,మార్చి6( వెలుతురు):** విజయవాడలో ఎన్టీఆర్ ట్రస్టు భవన్ నిర్మాణానికి ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి గురువారం ఉదయం శంఖుస్థాపన చేశారు. స్థానిక సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శంకుస్థాపన కార్యక్రమంలో భువనేశ్వరి పాల్గొన్నారు. విజయవాడ 2 లో..



## అమెరికా సుంకాలపై అధ్యయనం చేస్తున్నాం

- బడ్జెట్‌పై దేశవ్యాప్తంగా చర్చ చేస్తున్నాం
- బాధ్యతగా ఎపికి సహకారం అందిస్తున్నాం
- మీడియాతో కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్

8 లో..

(మొదటి పేజీ తరువాయి..)

## అసత్య ప్రచారాలు చేస్తే పరువునష్టం కేసు వేస్తాం

హైదరాబాద్,మార్చి6( వెలుతురు):
తెలంగాణ పబ్లిక్ కమీషన్ (టీజీపీఎస్సీ) మొత్తం 563 గ్రూప్ 1 పోస్టుల భర్తీకి సంబంధించి గతేడాది గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు అక్టోబర్ 21వ తేదీ నుంచి అక్టోబర్ 27వ తేదీ వరకు మొత్తం 7 పేపర్లకు రాష్ట్ర వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షలకు మొత్తం 31,383 మంది క్వాలిఫై అవగా కేవలం 21,093 మంది అభ్యర్థులు మాత్రమే హాజరయ్యారు. అంటే 67.17 శాతం మాత్రమే పరీక్ష రాశారన్నమాట. దీని ప్రకారం ఒక్కో పోస్టుకు దాదాపు 38 మంది పోటీపడుతున్నారు. మరోవైపు గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాల వెల్లడికి ప్రభుత్వం చకచకా ఏర్పాట్లు చేస్తుంది. అయితే తాజాగా గ్రూప్ 1 ఉద్యోగాలపై కొందరు వ్యక్తులు తప్పుడు వార్తలను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేస్తున్నారు. తాజాగా వీటిపై స్పందించిన టీజీపీఎస్సీ ఆ వార్తలను ఖండించింది. సోషల్ మీడియాలో జరుగుతోన్న అసత్య ప్రచారంపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. పరువునష్టం దావా వేస్తామంటూ కమిషన్ ప్రకటించింది. అతి త్వరలోనే గ్రూప్ 1 ఫలితాలు వెల్లడిస్తామని స్పష్టం చేసింది. మార్కుల జాబితాను వెబ్‌సైట్‌లో పెడతామని.. అభ్యర్థుల లాగిన్‌లో పేపర్ల వారీగా మార్కులు చేసుకోవచ్చని పేర్కొంది. అంతేకాకుండా గ్రూప్ 1 నియామక ప్రక్రియ పారదర్శకంగానే జరుగుతోందని, ఎలాంటి తప్పులు జరగకుండా చర్యలు తీసుకున్నామనీ పేర్కొంది. సోషల్ మీడియాలో చేస్తున్న తప్పుడు ప్రచారాలను అభ్యర్థులు నమ్మొద్దని విజ్ఞప్తి చేసింది. టీజీపీఎస్సీ గ్రూప్ -1 పోస్టుల అమ్మకమంటూ సోషల్‌మీడియాలో గత కొన్ని రోజులుగా జోరుగా ప్రచారం జరగడంతో టీజీపీఎస్సీ స్పందించింది. తప్పుదోవ పట్టించే సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్న వారిపై మార్చి 5 బేగంబజార్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అలాగే సైబర్ క్రైమ్స్ డీసీపీకి సైతం లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసింది. గ్రూప్ 1 ఆశావాహుల్లో అపోహలు, గందరగోళం సృష్టించేందుకు నకిలీ వార్తలను ప్రచారం చేస్తున్న వారిపై క్రిమినల్ పరువునష్టం దావా వేసినట్టు కమిషన్ ఇన్‌చార్జి కార్యదర్శి సుమతి తెలిపారు. గ్రూప్1 ఫలితాలను పారదర్శకంగా ప్రాసెస్ చేస్తున్నామని, ఏ అభ్యర్థికీ అన్యాయం జరగదని హామీ ఇచ్చారు.

## ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లుకు కేబినెట్ ఆమోదం

ఉద్యోగాలు ఈ కులాలకు చెందిన వారికే ఇస్తారు. అయితే, ఆ జాబితాలోని కులాల మధ్య కూడా అసమానతలు ఉన్నాయి. అందులో కొన్ని కులాలు ముందున్నాయి, మరి కొన్ని కులాలు వెనుకబడి ఉన్నాయని ఆయా కులాల వారు చెబుతూ వచ్చారు. దీనివల్ల ఎస్సీలకు మొత్తంగా ఇచ్చిన రిజర్వేషన్లను కొన్ని కులాలే ఉపయోగించుకుని ముందుకు వెళ్తున్నాయనీ, మిగతా వారు వెనుకబడే ఉంటున్నారనీ ఇతర కులాల వారు ఆరోపిస్తూ వస్తున్నారు. అందుకే ఎస్సీలకు ఇచ్చిన 15 శాతం రిజర్వేషన్‌ను తిరిగి, కులాల మధ్య విభజించి పంచాలనే డిమాండ్ వినిపించింది. ప్రధానంగా రిజర్వేషన్ ఫలితాలు మాలలు వారు ఎక్కువ అనుభవించారు కాబట్టి, ఎస్సీ కులాలను వర్గీకరణ జరపాలంటూ మాదిగలు పోరాడారు. మందకృష్ణ మాదిగ తెలుగునాట ఆ పోరాటంలో ముందు ఉండి అందరిని నడిపించారు.

## జానారెడ్డితో సిఎం రేవంత్ భేటీ

నియమిస్తారని ప్రచారం జరుగుతోంది. ప్రభుత్వం అడిగితే సలహాలు ఇస్తానని జానారెడ్డి బుధవారం మీడియాతో తెలిపారు. దీంతో వీరి భేటీపై అంతా ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. జానారెడ్డి వ్యాఖ్యల వల్లే.. ముఖ్య సలహాదారు పదవి ఆఫర్ చేయడానికి సీఎం వెళ్లారంటూ చర్చించుకుంటున్నారు. త్వరలో కేబినెట్ విస్తరణ ఉంటుందనే ఊహాగానాలతో ఈ భేటీ ప్రాధాన్యతతలను సంతరించుకుంది. అలాగే ఇటీవలి ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు తదితర అంశాలపైనా ఇరువురు నేతలు చర్చించివుంటారని అనుకుంటున్నారు.

## బీజేపీ ఎమ్మెల్సీకి ప్రధాని అభినందనలు

పార్టీ కార్యకర్తలను చూసి గర్విస్తున్నానన్నారు. కరీంనగర్-ఆదిలాబాద్-నిజామాబాద్-మెదక్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గపు ఎమ్మెల్సీలుగా బీజేపీ అభ్యర్థులు చిన్నమైల్ అంజిరెడ్డి, మల్క కొమరయ్య విజయం సాధించారు. కొమరయ్య విజయం రెండు రోజుల క్రితమే ఖరారుకాగా, పట్టభద్రుల ఫలితం బుధవారం వెలువడింది. కాగా, గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్య ఓట్ల లెక్కింపులో ఫలితం తేలకపోవడంతో.. రెండో ప్రాధాన్య ఓట్లతో అంజిరెడ్డి గెలుపొందారు. రెండు రోజుల పాటు జరిగిన కౌంటింగ్ ప్రక్రియ అడుగడుగునా ఉత్కంఠ రేపింది. బీజేపీ-కాంగ్రెస్ అభ్యర్థుల మధ్య 'నువ్వానేనా' అన్నట్టుగా గెలుపు దోబూచులాడింది. ఉమ్మడి నాలుగు జిల్లాల్లో పట్టభద్రుల స్థానానికి మొత్తం 2,52,029 ఓట్లు పోలయ్యాయి. ఇందులో 28,686 ఓట్లు చెల్లలేదు.వీటిలో 75,675 బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డికి, 70,565 కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి, 60,419 ఓట్లు బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు వచ్చాయి. నిబంధనల ప్రకారం మొదటి ప్రాధాన్యతలోనే 1,11,672 ఓట్లు పొందిన అభ్యర్థిని విజేతగా ప్రకటించాలి. కానీ మొదటి ప్రాధాన్యంలో ఏ అభ్యర్థికి కూడా అన్ని ఓట్లు రాలేదు. దీంతో రెండో ప్రాధాన్య ఓట్లు లెక్కించారు. మొత్తం 56 మంది పోటీచేయగా, రెండో ప్రాధాన్య ఓట్లను లెక్కించేందుకు గాను 54 మందిని ఎలిమినేట్ చేస్తూ వచ్చారు. చివరకు బీజేపీ అభ్యర్థికే అత్యధిక ఓట్లు వచ్చాయి. గెలుపు కోటాకు అవసరమైన ఓట్లు రాకపోయినా 5వేల పైచిలుకు ఓట్ల ఆధిక్యం ఉండడంతో మూడో ప్రాధాన్యానికి వెళ్లకుండా అంజిరెడ్డి గెలిచినట్టు అధికారులు ప్రకటించారు.

## ఎస్ఎల్‌బీసీ ఘనటపై నిజాలు దాస్తున్న కాంగ్రెస్

రెండు నివేదికలు హెచ్చరించినా ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. కార్మికుల ప్రాణాలను ఫణంగా పెట్టి, నిర్లక్ష్య ధోరణితో ప్రభుత్వం ముందుకు పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు జరుగుతున్న ప్రాంతాన్ని రెడ్ జోన్‌గా ప్రకటిస్తూ గతంలో రెండు నివేదికలు ప్రభుత్వం వద్ద ఉన్నా, కేవలం కమీషన్ల కోసమే పనులను నిర్వహించిందని కేటీఆర్ అన్నారు. ఆ నివేదికలలో చెప్పిన విధంగానే రెడ్ జోన్ ప్రాంతంలోనే ప్రమాదం జరిగిందని తెలిపారు. ఎనిమిది కుటుంబాల జీవితాలు చిన్నాభిన్నమయ్యాయయని ఆవేదన వ్యక్తం చేశారు. వేల కోట్ల ప్రజాధనం వృథా అయిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మొత్తం కేబినెట్ ఈ ప్రమాదానికి బాధ్యత వహించాలని పేర్కొన్నారు. ఈ రెండు నివేదికల అంశంపై స్పష్టతను ఇవ్వాలని.. హైకోర్టు న్యాయమూర్తి ఆధ్వర్యంలో దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రాణాలు కోల్పోయిన ఎనిమిది మంది కుటుంబాలతో పాటు రాష్ట్ర ప్రజల తరఫున ఈ అంశంపై పూర్తి వివరాలు విడుదల చేయాలని కేటీఆర్ అడిగారు. ఈ ప్రమాదానికి బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## విజయవాడలో ఎన్టీఆర్ ట్రస్ట్ భవనం

టీచర్స్ కాలనీలోని సాయిబాబా గుడి వీధిలో 600 గజాల స్థలంలో భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి మాట్లాడుతూ.. ఐదంతస్థుల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడం చాలా సంతోషంగా ఉందని.. సమాజానికి ఏది అవసరమో, సేవభావంతో అది చేసేందుకు ఎన్టీఆర్ ట్రస్టు ఎప్పుడూ ముందు ఉంటుందని తెలిపారు. ప్రజలకు ఏదైతే చెప్పామో అది చేసి చూపటమే ఎన్టీఆర్ ట్రస్ట్ లక్ష్యమని పేర్కొన్నారు. రక్తదానంతో పాటు తలసేమియా వ్యాధితో బాధపడే చిన్నారులను ఆదుకునే లక్ష్యంతో ఇక్కడ సేవలు అందిస్తామని భువనేశ్వరి స్పష్టం చేశారు. అత్యవసర వైద్య సేవకు ట్రస్టు తలుపులు ఎప్పుడు కొట్టినా 24 గంటలూ అందుబాటులో ఉంటామన్నారు. ఫిబ్రవరి 2026లో విజయవాడలో ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు అందుబాటులోకి వస్తాయని నారా భువనేశ్వరి చెప్పారు. విద్య, వైద్య సేవా కార్యక్రమాలు రాష్ట్రంలో మరింత విస్తృతం చేసే లక్ష్యంతో భవన నిర్మాణం చేపడతామన్నారు. సమాజానికి తిరిగి ఇవ్వాలని దాతృత్వం చాటుకునే వారు తమతో చేతులు కలపాలని కోరుతున్నామన్నారు. 25 ఏళ్లుగా నిరంతర సేవలు అందిస్తున్నామని, ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా హైదరాబాద్‌లో ప్రారంభమైన ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు వివిధ ప్రాంతాలకు విస్తరిస్తున్నామన్నారు. నైపుణ్యం శిక్షణ ద్వారా మహిళలు, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. నిరుపేద విద్యార్థులు ఎందరికో ఉచిత విద్య ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా అందిస్తున్నామని, ఎప్పుడు ఎక్కడ విపత్తులు వచ్చినా సేవలు అందించేందుకు ఎన్టీఆర్ ట్రస్ట్ ఎప్పుడూ ముందుంటోందని పేర్కొన్నారు. న్యూట్రిఫుల్ యాప్ ద్వారా డైట్ వివరాలు అందిస్తున్నామని, రక్తదానాన్ని ప్రతీ ఒక్కరూ అలవాటుగా మార్చుకోవాలని కోరుతున్నానని నారా భువనేశ్వరి అన్నారు.

# కాంగ్రెస్‌కు కర్రుకాల్చి వాత పెట్టారు

(మొదటి పేజీ తరువాయి..)
తో సమానంగా తెలంగాణ సమాజం బీజేపీకి ఎంపీ సీట్లు కట్టబెట్టింది . మూడు స్థానాల్లో రెండు కీలకమైనవి. కాంగ్రెస్ సిట్టింగ్ స్థానంలో బీజేపీని గెలిపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మోసం చేశాయని గ్రహించే రాష్ట్ర ప్రజలు బీజేపీని గెలిపించారని కిషన్ రెడ్డి అన్నారు. రెండు ఎమ్మెల్సీల విజయంతో బీజేపీ బాధ్యత మరింత పెరిగిందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి బీజేపీపైన అనేక తప్పుడు ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెందిందని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత జరిగిన రెండు ఎన్నికల్లో బీజేపీని గెలిపించారని.. కాంగ్రెస్ కు కర్రు కాల్చి వాత పెట్టారని కిషన్ రెడ్డి అన్నారు. శాసన మండలి, సభలో ప్రజల సమస్యలపైన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాం అన్నారు. శాసన మండలి, సభలో తెలంగాణ ప్రజల గుండె చప్పుడు వినిపిస్తాం. తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ రావాల్సిన అవసరం ఉంది. డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేరుతాయన్నారు. ఈ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పాలనకు రెఫరండమని తాము అనడం లేదు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఇప్పటివరకైనా నెరవేర్చాలని గుర్తు చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ గిఫ్ట్ మాకు అవసరం మాకు లేదు.. రాహుల్ గాంధీకి ఇచ్చుకోండి. తెలంగాణ ప్రజలు మాకు గిఫ్ట్ ఇస్తున్నారు.. ఇస్తారు. హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి వస్తుందని కిషన్ రెడ్డి కాంగ్రెస్‌ను విమర్శించారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి గాలి మాటలకు సమాధానం చెప్పాలా అని షన్‌రెడ్డి ప్రశ్నించారు. సీఎం గాలి మాటలకు సమాధానం, సంజాయిషీ ఇవ్వాల్సిన అవసరం లేదు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో రేవంత్‌రెడ్డి నాపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడారు. ఆ ఆరోపణలకు ప్రజలే సరైన సమాధానం ఇచ్చారు. ప్రజా తీర్పు.. కాంగ్రెస్ పాలనకు చెంపపెట్టులాంటిదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చాలి. రైతులకు ఎకరాకు రూ.15 వేలు, యువతకు నిరుద్యోగ భృతి, ఆడబిడ్డలకు నెలకు రూ.2,500, దళితులకు రూ.12 లక్షలు, ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామని ఆ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతున్నాం. జీవో 317 కారణంగా ఇబ్బందులు పడుతున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎన్నికైన ఇద్దరు ఎమ్మెల్సీలను కిషన్ రెడ్డి అభినందించారు.

## ఎన్నికల్లో గెలుపోటములు సహజం

అవగాహనలేమి కి నిదర్శనంగా ఉన్నాయని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు,దమ్ముంటే బిజెపి నేతలు కేంద్రం నుంచి వచ్చే నిధులు పనులు తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు,రామగుండం నుంచి హైదరాబాద్ వరకు ఎయిట్ లైన్ రహదారి నిర్మాణం చేపట్టాలని మంత్రి ప్రభాకర్ కోరారు,ఇదంతా బీఆర్ఎస్ బిజెపి మైత్రిని తెలిపే ముచ్చట అని మంత్రి అన్నారు, రెండూ పార్టీలు కలిసి కాంగ్రెస్ ను ఓడించాలని ప్రయత్నించాయని విమర్శించారు,కేసీఆర్,హరీష్ రావు కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఉమ్మడి జిల్లాల నుంచి ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగితే అభ్యర్థులను పెట్టకుండా బీఆర్ ఎస్ పార్టీ బిజెపితో కుమ్మక్కయ్యారనీ మంత్రి ఆరోపించారు,ఇదంతా తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు,కేంద్ర మంత్రి స్థాయిలో ఉన్న బండి సంజయ్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదు అని మంత్రి పొన్నం వ్యాఖ్యానించారు, హైదరాబాద్ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గతంలో టూరిజం ఆర్కియాలజీ మినిస్టర్ గా ఉండి హైదరాబాద్ కు చేసింది ఏంటి అని ప్రశ్నిస్తున్న?అని మంత్రి తెలిపారు,రాష్ట్రం పట్ల బీజేపీ ఇప్పటికీ వివక్ష చూపుతూనే ఉందనీ ఆయన విమర్శించారు,తెలంగాణకు సంబంధించిన ప్రాజెక్టుల విషయంలో బిజెపి ఎంపీలు ఎందుకు కృషి చేయడం లేదని మంత్రి పొన్నం ప్రశ్నించారు,కేటీఆర్, కేసీఆర్,హరీష్ ఎటు ఓటు వేశారో చెప్పాలని మంత్రి ప్రభాకర్ డిమాండ్ చేశారు,బీజేపీ చెల్లని ఓట్ల అంత మెజార్టీ కూడా రాలేదన్నారు, దీనికే ఎందుకు అంత మిడిసిపాటు..? అంటూ మండిపడ్డారు,ఎమ్మెల్సీ ఎన్నికల్లో తక్కువ తేడాతో ఓటమి పాలయ్యామనీ చెప్పారు,ఓటమిపై సమీక్షించుకుంటామన్నారు,ఈ ఓటమి భవిష్యత్ పై ఎలాంటి ప్రభావం చూపించదనీ మంత్రి పొన్నం ప్రభాకర్ అభిప్రాయపడ్డారు,

# కాంగ్రెస్- బీఆర్ఎస్ పార్టీలు ఏకమైన బీజేపీ ని ఓడించలేవు

(మొదటి పేజీ తరువాయి..)
ఎమ్మెల్సీగా నెగ్గిన మల్క కొమురయ్య లకు అభినందనలను తెలిపిన ఏలేటి మహేశ్వర్ రెడ్డి,బిజెపి అభ్యర్థులను గెలిపించిన గ్రద్యుయేట్స్, టీచర్స్, మేధావులకు, పార్టీ కార్యకర్తలందరికీ ధన్యవాదాలను తెలిపారు, గ్రాడ్యుయేట్ కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పోటీ చేయకుండా పరోక్షంగా కాంగ్రెసుకు సహకరించినప్పటికీ తెలివైన ప్రజలు ఆ రెండు పార్టీల కుట్రను గమనించి తెలంగాణ ప్రయోజనాలను కాపాడే బిజెపికి అండగా నిలవడం శుభపరిణామం. లోకసభ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా నెగ్గలేక 17 శాతం ఓట్లకు పరిమితమైన బీఆర్ఎస్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపిని నిలువరించడానికి తాను పోటీ చేయకుండా కాంగ్రెసుకు సహకరించింది. ఆ రెండు పార్టీలు ఏకమై కూడా బిజెపిని ఓడించలేకపోయాయి. తెలంగాణలో అసలైన ప్రతిపక్షం ఇక బిజెపినే అని మొన్నటి లోకసభలు తాజాగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలు నిరూపించాయి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి గెలిస్తే ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతుందని అంచనా వేసే బీఆర్ఎస్ ఎలక్షన్సుకు దూరంగా ఉండి, కాంగ్రెసుకు సహకరించింది. కానీ, తెలంగాణ ప్రజలు మాత్రం బలమైన ప్రతిపక్షం ఉండాలని బిజెపి అభ్యర్థులను గెలిపించారు. ఈ ఫలితాలతో తెలంగాణ రాజకీయ ముఖచిత్రం మారుతోందని స్పష్టమైందని మహేశ్వర్ రెడ్డి అన్నారు,ఇకనుంచి తెలంగాణలో జరిగే అన్ని ఎన్నికల్లో పోటీ ప్రధానంగా అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిజెపి మధ్య పోటీ అని చెప్పారు,గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ సీటును గెలుచుకునేందుకు మంత్రులు విస్తృతంగా ప్రచారం చేసారు. సీఎం రేవంత్ రెడ్డి కూడా ఎన్నికలు జరుగుతున్న నాలుగు ఉమ్మడి జిల్లాల్లో హెలికాప్టరులో తిరిగి సుడిగాలి కాంపేయిన్ చేసారు. కానీ ఓటర్లు మాత్రం సీఎం, మంత్రుల మాటలను నమ్మలేదు. అధికార పార్టీ నేతల ప్రలోభాలనుపట్టించుకోకుండా ప్రశ్నించే గొంతుకలను గెలిపించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెసుకు కౌంట్ డౌన్ మొదలైందని చెప్పకనే చెబుతున్నాయని అన్నారు ,ఈ ఫలితాలు చూసిన తర్వాత ఓటమి భయంతో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించడానికి అధికార కాంగ్రెస్ సాసహసించకపోవచ్చు. ఇక నుంచి తెలంగాణలో ఏ ఎన్నికలు జరిగినా గెలుపు బిజెపిదే. తన పాలనపై సీఎం రేవంత్ రెడ్డికి నమ్మకం ఉంటే, స్థానిక సంస్థలకు తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని ఏలేటి మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు,కేంద్రంలోని నరేంద్ర మోదీజీ సర్కారు తెలంగాణకు అన్యాయం చేస్తోందని, నిధులు ఇవ్వడం లేదంటూ సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు చేసిన తప్పుడు ప్రచారాన్ని ప్రజలెవరూ నమ్మలేదనడానికి గ్రాడ్యేయేట్ కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి విజయమే నిదర్శనం అని ఆయన పేర్కొన్నారు,ఇకనైనా సిఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు తెలంగాణకు కేంద్రం నిధులు ఇవ్వడం లేదనే తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలి. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం పదిలక్షల కోట్ల నిధులను సమకూర్చింది. తెలంగాణ అభివృద్ధి విషయంలో గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వాన్ని, హోంమంత్రి అమిత్ షా కృషిని తెలంగాణ ప్రజలు గుర్తిస్తున్నారు, కాబట్టే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించారు. కాంగ్రెస్ చేసిన తప్పుడు ప్రచారాన్ని నమ్మకుండా, ప్రలోభాలకు లొంగకుండా విజ్ఞతతో వ్యవహరించి బిజెపిని గెలిపించిన టీచర్లు, గ్రాడ్యుయేట్స్ కు ఏలేటి మహేశ్వర్ రెడ్డి కృతజ్ఞతలను తెలియజేశారు,


# రాష్ట్ర సమస్యలపై పార్లమెంటులో నిలదీయండి

ఎంపీలకు వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ దిశానిర్దేశర చేశారు. తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో జగన్ మాట్లాడుతూ.. రాష్ట్రానికి జీవనాడి పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో ఎత్తు ఎంతో కీలకం అన్నారు. ఈ ప్రాజెక్టు ఎత్తు తగ్గింపు రాష్ట్ర ప్రయోజనాలకు తీవ్ర విఘాతం.. కేంద్ర కేబినెట్‌లో ఇద్దరు టీడీపీ మంత్రులున్నా.. పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గింపుపై కేంద్ర నిర్ణయాన్ని వ్యతిరేకించక పోవడం దారుణం అన్నారు. రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నా.. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో నిమ్మకు నీరెత్తినట్టు టీడీపీ ఎంపీలు వ్యవహరిస్తున్నారని జగన్ మండిపడ్డారు.. ఆంధ్రుల హక్కుగా, ఎన్నో త్యాగాలతో సాధించుకున్న విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ఎలాగైనా కాపాడుకోవాలి.. ప్రైవేటీకరణ జరగకుండా కేంద్రంపై ఒత్తిడి తేవాలని సూచించారు. నియోజకవర్గాల పునర్విభజనపై రకరకాలుగా చర్చ సాగుతుంది.. ఉత్తరాదిలో పెరిగనట్లుగా దక్షిణాదిన సీట్లు పెరగవన్న ప్రచారం ఉంది.. నియోజకవర్గాల పునర్విభజన విషయంలో కేంద్రం నుంచి స్పష్టత వచ్చేలా పార్లమెంటులో ప్రస్తావించాలని ఎంపీలకు వైఎస్ జగన్ సూచించారు.. కేంద్రం, రాష్ట్రంలో ఒకేసారి ఎన్నికలు జరిగితే, ఈవీఎంలు కాకుండా బ్యాలెట్ విధానంలో ఎన్నికల కోసం డిమాండ్ చేయాలి.. అభివృద్ధి చెందిన దేశాల్లో బ్యాలెట్ విధానంలోనే ఎన్నికలు జరుగుతున్నాయి.. మొదట్లో ఈవీఎంలతో పోలింగ్ నిర్వహించిన దేశాలు ఆ తర్వాత బ్యాలెట్ విధానానికే మారాయని గుర్తుచేశారు. నిరుపేదలకు వైద్య విద్యను మరింత అందుబాటులోకి తెచ్చేందుకు వైసీపీ ప్రభుత్వంలో కొత్తగా 17 మెడికల్ కాలేజీల నిర్మాణం చేశాం.. పూర్తయిన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ దిశలో చంద్రబాబు ప్రభుత్వం ఉందని.. విద్యార్థులకు వైద్య విద్య.. ప్రతి జిల్లాలో పేదలకు అత్యాధునిక వైద్యాన్ని ఉచితంగా అందించే ఉద్దేశంతో కొత్త మెడికల్ కాలేజీలు నిర్మించామన్నారు.. ఎన్నో వ్యవప్రయాసలకోర్చి అన్ని రకాలుగా నిధులు, భూములు సేకరించి కాలేజీలను నిర్మించాం.. వాటిని ప్రైవేటుపరం చేస్తూ మంచి ఉద్దేశాలను కూటమి ప్రభుత్వం నీరుగారుస్తోందని దుయ్యబట్టారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు, విశాఖ స్టీల్ ఎ÷-లాంట్, మిర్చికి మద్దతు ధర.. వన్ నేషన్ వన్ ఎలక్షన్.. రాష్ట్రంలో కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ.. ఇంకా పలు అంశాలపై ఎంపీల సమావేశంలో చర్చ సాగగా.. డీలిమిటేషన్‌పైనా ఎంపీల సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది.. నియోజకవర్గాల పునర్విభజనపై స్పష్టత రావాలి.. ఆ మేరకు కేంద్రం స్పందించేలా చొరవ చూపాలి.. సమావేశంలో పార్టీ ఎంపీలకు వైఎస్ జగన్ సూచించారు..

# కేసులను కొట్టేయాలంటూ పోసాని పిటిషన్

## తొందరపాటు చర్యలు వద్దని పోలీసులకు హైకోర్టు సూచన

అమరావతి,మార్చి6( వెలుతురు):
సినీ నటుడు పోసాని కృష్ణ మురళికి ఆదోని కేసులో ఎదురుదెబ్బ తగులగా.. మరో రెండు కేసుల్లో స్వల్ప ఊరట లభించింది. తనపై పెట్టిన కేసులను కొట్టివేయలంటూ పోసాని కృష్ణ మురళి దాఖలు చేసిన పిటిషన్‌పై గురువారం హైకోర్ట్‌లో విచారణ జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, వారి కుటుంబ సభ్యులపై అసభ్యకర వ్యాఖ్యలు, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వ్యవహారంలో రాష్ట్ర వ్యాప్తంగా పోసానిపై కేసులు నమోదు అయ్యాయి. ఈ క్రమంలో తనపైన రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన ఐదు కేసులను కొట్టివేయాలంటూ పోసాని కృష్ణ మురళి క్వాష్ పిటిషన్‌ను దాఖలు చేశారు. దీనిపై హైకోర్టు విచారణ జరిపింది. ఆదోని పోలీసులు నమోదు చేసిన కేసులో ఇప్పటికే పీటీ వారెంట్ అమలు అయినందున పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. ఇక విశాఖలోని పద్మనాభం పోలీస్ స్టేషన్, ఉమ్మడి చిత్తూరు జిల్లా సూళ్ళూరు పేట, శ్రీకాకుళం జిల్లా పాతపట్నం, అనంతపురం పోలీసులు నమోదు చేసిన కేసులలో పీటీ వారెంట్ అమలు కాలేదని అడిషనల్ అడ్వకేట్ జనరల్ నివేదించారు. ఈ నాలుగు కేసులకు సంబంధించి పిటిషనర్ విషయంలో తొందరపాటు చర్యలు వద్దని సూచించింది. బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 35(3)కి అనుగుణంగా నడుచుకోవాలని పోలీసులకు హైకోర్ట్ స్పష్టం చేసింది. కాగా.. చంద్రబాబు, నారా లోకేష్,




పవన్ కళ్యాణ్‌లను దూషించారంటూ పోసాని కృష్ణ మురళిపై టీడీపీ, జనసేన పార్టీ నేతలు ఫిర్యాదు చేశారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా పోసానిపై దాదాపు 16 కేసులు నమోదు అయినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో గత నెలలో (ఫిబ్రవరి 28న) హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో పోసానిని అన్నమయ్య జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. రాజంపేట సబ్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న పోసానిని పీటీ వారెంట్‌తో నరసరావుపేట కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు పంపారు. ఆపై ఆదోని మూడో పట్టణ పోలీసులు పీటీ వారెంట్‌పై పోసానిని గుంటూరు జైలు నుంచి తీసుకొచ్చి ఆదోని జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ ఇన్‌చార్జి మేజిస్ట్రేట్ అపర్ణ ఎదుట హాజరుపరిచారు. న్యాయాధికారి ఆయనకు 14 రోజుల పాటు జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. తనను ఆదోని జైలులో కాకుండా కర్నూలు జిల్లా జైలులో ఉంచాలని పోసాని కోరగా.. ఆయన విజ్ఞప్తి మేరకు కర్నూలు జిల్లా జైలుకు పంపుతూ మేజిస్ట్రేట్ ఆదేశాలు జారీచేశారు. దీంతో ఆయనను కర్నూలు శివారులోని పంచలింగాలలో ఉన్న జిల్లా జైలుకు పోలీసులు తరలించారు.సినీ నటుడు పోసాని కృష్ణమురళి కేసుపై కర్నూలు జిల్లా ఆదోని కోర్టులో గురువారం విచారణ జరిగింది. పోసాని కృష్ణమురళిని కస్టడీకి అనుమతించాలని ఆదోని త్రీ టౌన్ పోలీసులు జెఎఫ్ఎంఎస్ కోర్టులో పిటిషన్ వేశారు. పోసాని కృష్ణమురళికి బెయిల్ మంజూరు చేయాలని ఆయన తరపు లాయర్లు జీవన్ సింగ్ కోర్టులో పిటిషన్ వేశారు. ఇరువురి వాదనలు విన్న న్యాయమూర్తి అపర్ణ తీర్పును రిజర్వు చేశారు. పోలీసుల తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ మహేశ్వరి వాదనలు వినించారు.

# మల్కాజ్ గిరి ఎంపీ పరిధిలో మురుగు నీటి సమస్య పరిష్కారానికి కృషి

- ఎంపీ ఈటల రాజేందర్

- **పార్లమెంట్ పరిధిలో మురుగు నీటి నిర్వహణ కోసం 133 కోట్ల ను కేటాయించాలని కేంద్ర మంత్రి కి వినతి**



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 6:**
హైదరాబాద్ నగరం లోని మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మురుగునీటి నిర్వహణ కోసం 133 కోట్ల రూపాయలు కేటాయించాలని కేంద్ర జలశక్తి మంత్రి సి ఆర్ పాటిల్ ను కలిసి వినతి పత్రం సమర్పించిన మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ అందుకు అంగీకరించిన కేంద్ర మంత్రి త్వరగా నిధులను మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోనున్నట్లుగా చెప్పారని ఈటల రాజేందర్ తెలిపారు, నగరం అభివృద్ధికి నిధులు తీసురావడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు, అలాగే దేశంలోనే అతిపెద్ద పార్లమెంట్ నియోజకవర్గంగా ఉన్న మల్కాజ్ గిరి నియోజక వర్గంలో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వం కు హై కోర్టు షాక్

- **లగ చర్ల, హకీంపేట ప్రాంతాల్లో భూముల సేకరణ ప్రక్రియ కు బ్రేక్ వేసిన హైకోర్టు**
- **హై కోర్టు తీర్పు తో రైతుల హర్షం- న్యాయం గెలిచిందన్న రైతులు**



( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 6:**
లగచర్ల, హకీంపేటల్లో రాష్ట్ర ప్రభుత్వం భూ సేకరణ కోసం ప్రత్యేక నోటిఫికేషన్ ను రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం రద్దు చేసింది, దీంతో రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు షాక్ తగిలింది, ఇక్కడ ప్రభుత్వం ఫార్మా కంపెనీలు ఏర్పాటు చేయాలని చూసిన వారికి స్థానిక రైతులు ఆందోళన, అభ్యంతరం తెలిపారు, అయితే ఆందోళన చేస్తున్న రైతులు అధికారుల పై ఆగ్రహం వ్యక్తంచేశారు, ప్రభుత్వం అధికారుల పై దాడి చేశారనే ఆరోపణలతో అధికారుల ఫిర్యాదు మేరకు రైతుల పై కేసులు నమోదు చేశారు పోలీసులు తద్వారా కొందరు రైతులను అరెస్ట్ చేసి జైలుకు తరలించారు, మరోవైపు రైతులను రెచ్చగొట్టి వారిని అధికారుల పైకి పంపించారని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ని సైతం పోలీసులు అరెస్టు చేయడం తో అక్కడ ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి, అయితే ప్రభుత్వం అప్పట్లో రైతుల నుంచి వచ్చిన ఆందోళనల కారణంగా లగ చర్ల, హకీంపేట లలో రైతుల నుంచి భూముల సేకరణను నిలిపివేశారు, ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతులు రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో వేసిన పిటీషన్ పై విచారణ జరిగింది, హై కోర్టు తీర్పు రైతులకు అనుకూలంగా రావడంతో రైతులు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

# కమిషన్ల కక్కుర్తితోనే ఎస్ఎల్‌బిఎసి ప్రమాదం

- **ప్రమాదానికి ప్రభుత్వానిదే బాధ్యత: కెటిఆర్**



**హైదరాబాద్,మార్చి6( వెలుతురు):**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఇంకొంతమంది మంత్రులు కమిషన్ల కోసం కక్కుర్తి పడడంతోనే ఎస్.ఎల్.బి.సి టన్నెల్ ప్రమాదం జరిగిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారావు ఆరోపించారు. పనులు జరుగుతున్న ప్రాంతాన్ని రెడ్ జోన్‌గా ప్రకటించిన రెండు నివేదికలు ప్రభుత్వం దగ్గర ఉన్నప్పటికీ తమ సొంతలాభం కోసం టన్నెల్ పనులు కొనసాగించి ఎనిమిది మందిని బలిచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వేల కోట్ల ప్రజాధనం వృథా చేయడంతో పాటు ఎనిమిది కుటుంబాల్లో ఎడతెగని శోకానికి కారణమైన ప్రమాదానికి రాష్ట్ర కేబినేట్ బాధ్యత వహించాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. టన్నెల్ పనులు చేస్తున్న జైప్రకాష్ అసోసియేట్స్ లిమిటెడ్ 2020లో అంబర్గ్ టెక్ ఏజి అనే సంస్థతో టన్నెల్ ప్రాంతంలో ఓ సర్వే నిర్వహించారని చెప్పారు. టన్నెల్ సిస్మిక్ ప్రెడిక్షన్ (టిఎస్‌పి) సర్వే చేసి మొన్నటి ప్రమాదాన్ని 2022లోనే అంబర్గ్ టెక్ ఏజి ఊహించి హెచ్చరించిందని అన్నారు. టన్నెల్‌లోని 13.88 కి.మీ నుండి 13.91 కి.మీ మధ్య ఫాల్ట్ జోన్ ఉందని స్పష్టంగా చెప్పారని, ఆ ప్రాంతంలోని రాళ్లు ధృడంగా లేకపోవడంతో పాటు నీటి లీకేజీలు భారీగా ఉన్న సంగతిని హైలెట్ చేశారని తెలిపారు. ఆ రిపోర్ట్‌లో ఉన్నట్టుగానే మొన్నటి ప్రమాదం ఫాల్ట్ జోన్‌లోనే జరిగిందని అన్నారు. 2022లోనే జియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా మాజీ డైరెక్టర్ జనరల్ మండపల్లి రాజుతో పాటు జైప్రకాష్ అసోసియేట్స్ భూగర్భ శాస్త్రవేత్త రితురాజ్ దేశ్ముఖ్‌లు చేసిన మరో సర్వే రిపోర్ట్ కూడా ప్రభుత్వం దగ్గర ఉందని పేర్కొన్నారు. ఆ నివేదిక ప్రకారం టన్నెల్ ఉపరితలాన్ని సరిగా అంచనా వేయకుండానే నిర్మాణాన్ని మొదలుపెట్టారని చెప్పారు. ఎస్.ఎల్.బి.సి టన్నెల్లో ప్రమాదం జరుగుతుందని ముందే చెప్పిన ఈ నివేదికలను రేవంత్ ప్రభుత్వం దాచి పెట్టి కార్మికులతో పనులు చేయించిందని ఆరోపించారు. ఈ రెండు నివేదికలపై ప్రభుత్వం స్పష్టతను ఇవ్వడంతో పాటు హైకోర్టు న్యాయమూర్తి ఆధ్వర్యంలో దర్యాప్తు జరిపించాలని కెటిఆర్ డిమాండ్ చేశారు.

# మైనింగ్ రంగంలో మహిళా సాధికారత సముచిత ప్రాధాన్యం, నాయకత్వానికి పెద్దపీట




**వెలుతురు హైదరాబాద్ మార్చి 6:**
అంతర్జాతీయ మహిళా దినోత్సవ ముందస్తు వేడుకల్లో భాగంగా "మైనింగ్ రంగంలో మహిళల పాత్ర" అనే కార్యక్రమాన్ని సీఐఎల్ సహకారంతో గనుల మంత్రిత్వ శాఖ విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జి.కిషన్ రెడ్డి, ఆ శాఖ సహాయ మంత్రి శ్రీ సతీష్ చంద్ర దూబే, తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి పాల్గొన్నారు. మైనింగ్ పరిశ్రమల్లో మహిళలు కీలక పాత్ర పోషించేలా చూసే విషయంలో తమ నిబద్ధతను వారు వ్యక్తం చేశారు.

జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. గనుల తవ్వకం రంగంలో సాధికారత, పురోగతికి ప్రతీకగా జ్యోతి ప్రజ్వలన చేయాల్సిందిగా కార్యక్రమానికి హాజరైన మహిళలను మంత్రులు ఆహ్వానించారు. అనంతరం మైనింగ్ రంగానికి విశేష సేవలందించిన 46 మంది నిపుణులను కేంద్ర మంత్రులు, తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సన్మానించారు. ఈ రంగంలో అడ్డంకులను అధిగమించి, పరిశ్రమలను పురోగతిలో నడిపించినందుకు ఐబీఎం, టాటా, జీఎస్ఐ, అదానీ, వేదాంత వంటి ప్రముఖ సంస్థలతో పాటు 10కి పైగా ప్రైవేటు కంపెనీలు, ఎన్‌జీఓలు, పలు పీఎస్‌యూలకు చెందిన మహిళలను ఈ సందర్భంగా గౌరవించారు. ఉత్తరప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలకు చెందిన మైనింగ్ విభాగాల మహిళా అధిపతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇది గనుల తవ్వకం రంగంలో మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి చేస్తున్న సహకార చర్యలను ప్రతిబింబిస్తోంది.

ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ మైనింగ్ రంగంలో మహిళల ప్రాముఖ్యత గురించి ప్రధానంగా ప్రస్తావించారు. ఈ రంగంలో మహిళల విలువైన సహకారాలను గుర్తిస్తున్నట్లు తెలిపిన ఆయన పురుషాధిక్య పరిశ్రమలో సమాన అవకాశాలను సృష్టించడానికి మరిన్ని చర్యలు తీసుకునేలా ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. లింగ వైవిధ్యాన్ని ప్రోత్సహించడానికి, మైనింగ్‌లో మహిళా నిపుణులకు అనుకూల వాతావరణాన్ని సృష్టించటానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సతీష్ చంద్ర దూబే వివరించారు.




గనుల తవ్వకం సహా అన్ని రంగాల్లో మహిళల సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి తెలిపారు.

మైనింగ్ రంగంలో మహిళా సాధికారత నిపుణుల చర్చ
ఈ కార్యక్రమంలో భాగంగా పరిశ్రమలోని అన్ని విభాగాలకు చెందిన నిపుణులతో రెండు బృంద చర్చలను కూడా నిర్వహించారు. మైనింగ్ రంగంలో మహిళా సాధికారతకు సంబంధించిన సవాళ్లు, వ్యూహాలపై తమ విలువైన అభిప్రాయాలను పంచుకున్నారు.

నిపుణుల చర్చ I: మైనింగ్ లో సమ్మిళితత్వంపై మహిళల దృక్పథం – సవాళ్లు, ముందుకు తీసుకెళ్లే మార్గాలు
మైనింగ్ రంగంలో మహిళలు ఎదుర్కొంటున్న అవరోధాలతోపాటు సమ్మిళితత్వాన్ని ఏ విధంగా ప్రోత్సహించవచ్చన్న అంశాలపై ఇందులో చర్చించారు. ఈ చర్చకు అనుసంధానకర్తగా జేఎస్, ఎఫ్ఏ శ్రీ నిరుపమ్ కొట్రు వ్యవహరించారు. మైనింగ్ రంగంలో మహిళల క్రియాశీల భాగస్వామ్యం, వారి నేతృత్వానికి అవకాశం కల్పించేలా నిర్మాణాత్మక, సాంస్కృతిక మార్పుల ఆవశ్యకత దిశగా ఆయన చర్చను ముందుకు నడిపారు. చర్చలో పాల్గొన్న నిపుణులు తమ వ్యక్తిగత ప్రస్థానానికి సంబంధించి ముఖ్యమైన అంశాలను వివరించడంతోపాటు.. మరింత సమగ్రమైన, సహాయక వాతావరణాన్ని సృష్టించేందుకు ఆచరణాత్మక పరిష్కారాలను సూచించారు.

నిపుణుల చర్చ II: గని రంగంలో మహిళా సాధికారత – సమ్మిళితత్వం, ఆవశ్యకత, మార్గం, కొనసాగింపు
మహిళలను సాధికారులను చేయడంతోపాటు మైనింగ్ రంగాన్ని మరింత సమ్మిళితం చేయడానికి అవసరమైన చర్యలపై నిపుణులతో కూడిన రెండో బృందం ప్రధానంగా దృష్టి సారించింది. ఈ చర్చకు అనుసంధానకర్తగా జేఎస్ (ఎఫ్ఎంఎన్) శ్రీమతి ఫరీదా ఎం. నాయక్ వ్యవహరించారు. లింగపరమైన అవరోధాలను బద్దలు కొట్టడానికి, ఈ రంగంలో మహిళలకు సమాన అవకాశాలు లభించేలా చేయడానికి అవసరమైన మార్గాలను ఇందులో చర్చించారు. ఎప్పటికప్పుడు మహిళలకు సమాన అవకాశాలను అందించి ఈ రంగంలో వారు ముందుకు నడిచేలా చేయడంలో మార్గదర్శకత్వం, నాయకత్వం, విధానపరమైన కార్యక్రమాల ప్రాధాన్యాన్ని నిపుణులు చర్చించారు.

ఈ రంగంలో మహిళలు ప్రాతినిధ్యం వహించడం మాత్రమే కాకుండా, సాధికారతను కూడా సాధించి ఉన్నతంగా ఎదగడం కోసం సమష్టిగా కృషి చేయాల్సిన ఆవశ్యకత ఉందని ఈ రెండు చర్చల్లోనూ నిపుణులు స్పష్టం చేశారు. మార్గనిర్దేశాన్ని, నైపుణ్యాభివృద్ధిని ప్రోత్సహించడం నుంచి సహాయక విధానాలను అమలు చేయడం వరకు.. మైనింగ్ రంగంలో మహిళలకు సమానావకాశాలను కల్పించడంలో ఉమ్మడి నిబద్ధతను ఈ కార్యక్రమం ప్రతిబింబించింది. మైనింగ్ రంగంలో నారీ శక్తి అస్తిత్వం పెరుగుతోందనడానికి వారి విజయాలే నిదర్శనం.

భవిష్యత్తు తరాల్లో స్ఫూర్తిని నింపి ముందుకు నడిచేలా అవి ప్రోత్సాహాన్నిస్తాయి. అవకాశాలను కల్పించి, మైనింగ్ రంగంలో మహిళలకు వారి అభ్యున్నతికి, విజయాలకు భరోసానివ్వడంలో ప్రభుత్వ, పరిశ్రమల కృతనిశ్చయాన్ని ఈ కార్యక్రమం పునరుద్ఘాటించింది. సాధికారత, సమ్మిళితత్వం, నాయకత్వాల ప్రాధాన్యాన్ని ప్రముఖంగా పేర్కొనడం ద్వారా.. మైనింగ్ పరిశ్రమ నిరంతర పురోగతి, విజయాల్లో మహిళల పాత్ర అత్యావశ్యకమని ఈ చర్చలు ప్రభావవంతంగా చాటాయి.

# అక్రమంగా షేర్లను బదిలీ చేసుకున్నారు

- **బదిలీ షేర్లపై స్టే విధించండి**
- **కంపెనీ లా ట్రిబ్యునల్‌లో జగన్ పిటిషన్**
- **విచారణ ఎప్రిల్ 3కు వాయిదా**



**హైదరాబాద్,మార్చి6( వెలుతురు):**
షేర్ల బదలాయింపునకు సంబంధించి హైదరాబాద్‌లోని జాతీయ కంపెనీ లా ట్రైబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ)లో వైకాపా అధినేత జగన్ దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ వాయిదా పడింది. కౌంటర్ దాఖలు చేసేందుకు వాద, ప్రతివాదులు సమయం కోరడంతో తదుపరి విచారణను ఎన్‌సీఎల్‌టీ ఏప్రిల్ 3కి వాయిదా వేసింది. తన పేరు మీద, వైఎస్ భారతి పేరు మీద ఉన్న షేర్లను తల్లి విజయమ్మ, చెల్లెలు షర్మిల అక్రమంగా బదిలీ చేసుకున్నారని పిటిషన్ దాఖలు చేశారు. కనీసం తన సంతకాలు లేకుండా షేర్ల బదిలీ జరిగిందని తెలిపారు. విజయమ్మ, షర్మిల, సండూర్ పవర్, రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్‌ను ప్రతివాదులుగా పేర్కొన్నారు. బదిలీ చేసుకున్న షేర్లపై స్టే విధించాలని గత వారం జగన్... మధ్యంతర పిటిషన్ దాఖలు చేశారు. తాజా పిటిషన్‌తో పాటు.. మధ్యంతర పిటిషన్లపైనా కౌంటర్‌లు దాఖలు చేయడానికి వాద, ప్రతివాదులు గడువు కోరడంతో తదుపరి విచారణను వచ్చే నెల 3కి వాయిదా పడింది. వైఎస్ ఫ్యామిలీలో ఆస్తి వివాదం కొనసాగుతున్న విషయం తెలిసిందే. వైఎస్ విజయలక్ష్మి, షర్మిల షేర్లను అక్రమంగా బదిలీ చేసుకున్నారంటూ నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్‌ను మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశ్రయించారు. గురువారం ఈ కేసుపై ఎన్సీఎల్టీ విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా తల్లి విజయలక్ష్మి, చెల్లి షర్మిల షేర్లు అక్రమంగా బదిలీ చేసుకున్నారంటూ జగన్ పిటిషన్‌లో తెలిపారు. షేర్ల బదిలీ పక్రియను వెంటనే రద్దు చేయాలని కోరారు. మరోవైపు జగన్‌తో సహా షర్మిల, ఇతర ప్రతివాదులు ఎన్సీఎల్టీలో మధ్యంతర పిటిషన్లు దాఖలు చేశారు. పిటిషన్లపై కౌంటర్ దాఖలు చేయడానికి వాదిప్రతివాదులు సమయం కోరారు. అయితే, సరస్వతి పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ వాటాల బదలాయింపులో షర్మిలను జగన్ అనవసరంగా లాగుతున్నారని ఇటీవల వైఎస్ విజయలక్ష్మి పేర్కొన్నారు. జగన్, తన భార్య భారతి రెడ్డి ట్రైబ్యునల్‌ను తప్పుదోవ పట్టిస్తున్నారని విజయలక్ష్మి నివేదించారు. సరస్వతి వాటాలపై సర్వహక్కులూ తనవేనని పేర్కొన్న విజయలక్ష్మి.. ఆస్తి వివాదాలతో తనను కోర్టులో నిలబెట్టారని, పిల్లల మధ్య వివాదంతో ఏ తల్లీ కోరుకోని విధంగా నిస్సహాయంగా కోర్టులో నిలబడాల్సి వచ్చిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

# అమెరికా పరిణామాలతో ఆందోళన

- **ట్రంప్ బెదరింపులపై మోడీ స్పందించాలి**
- **మోడీతో చంద్రబాబు మాట్లాడాలి**
- **మీడియా సమావేశంలో సిపిఐ కార్యదర్శి నారాయణ**

**హైదరాబాద్,మార్చి6( వెలుతురు):**
ట్రంప్ అమెరికా అధ్యక్షుడు అయ్యాక భారతీయులకు రక్షణ లేకుండా పోయిందని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. అమెరికాలో తాజా పరిస్థితిపై ఆయన మీడియాతో మాట్లాడారు. 'మోడీ వివిధ దేశాల అధినేతలతో సమావేశాలకే పరిమితం అవుతున్నారు.. ప్రపంచంలో అత్యంత శక్తి వంతమైన దేశంగా ఉన్న అమెరికా బెదిరింపులకు దిగడం సరికాదు.. ఇతర దేశాల సంపదను కొల్ల గొట్టేందుకు అమెరికా ప్రయత్నం చేస్తుంది.. ఎలాన్ మాస్క్ తో డిబేట్ సందర్భంగా వీధి రౌడీ లాగ ట్రంప్ ప్రవర్తన ఉంది.. ప్రపంచ వ్యాప్తంగా ట్రంప్ కు వస్తున్న వ్యతిరేతను భారత్ తరుపున మోడీ ఉపయోగించుకోవాలి.. లేదంటే వంద కోట్ల భారతియుల ప్రయోజనాలను అమెరికా కు తాకట్లు పెట్టినట్లు అవుతుందని నారాయణ అన్నారు. ప్రపంచ పెట్టుబడి దారులంతా ఏకం అయ్యే




ప్రమాదం ఉంది.. దీనిమీద చంద్రబాబు నాయుడు సమాధానం చెప్పి..మోడీతో ట్రంప్ కు చెప్పించే బాధ్యత చంద్రబాబు తీసుకోవాలని నారాయణ వ్యాఖ్యానించారు. అమెరికాలో అక్రమంగా ఉంటున్న భారతీయులను అక్కడి ప్రభుత్వం వెనక్కి పంపిస్తోంది. ఇప్పటికే మిలిటరీ విమానంలో వందలాది మంది భారతీయులకు తిరిగి పంపించింది. ఈ అంశంపై ఇప్పటికే ప్రతిపక్షాలు కేంద్ర ప్రభుత్వంపై మండిపడుతున్నాయి. భారత విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ.. ఈ అంశంపై స్పందించారు. అక్రమ మార్గాల ద్వారా దేశంలోకి ప్రవేశించిన వారిని తొలుత అమెరికా తిప్పి పంపిందన్నారు. వారంతా అమెరికా భద్రతకు ముప్పుగా పరిణమించారని అక్కడి ప్రభుత్వం భావిస్తోందని చెప్పారు.

# ఎమ్మెల్సీ కావాలని అడగబోను

- **కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**

**హైదరాబాద్,మార్చి6( వెలుతురు):**




తాను ఎమ్మెల్సీ అడగటం లేదని, తాను అడగనని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ నేత జగ్గారెడ్డి స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ కావాలని దేబురించే పరిస్థితి తనకు లేదన్నారు. తనకు పార్టీ ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ ఇచ్చిందని, పోటీ చేసినా పరిస్థితులు అనుకూలించక ఓడిపోయాయని, మూడు సార్లు ఎమ్మెల్యేగా ఉన్నానని ఆయన తెలిపారు. ఎమ్మెల్సీ పదవి కావాలని పదేపదే అడిగే గుణం తనది కాదని ఆయన తెలిపారు. గురువారం ఆయన ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ ఈ విషయంలో మీడియా మిత్రులు ఎవరూ కూడా ఎమ్మెల్సీ విషయంలో ఊహాగానాల వార్తలు రాయొద్దని ఆయన సూచించారు. 2017 లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సభ ఏర్పాట్ల గురించి ఆయన దృష్టికి తీసుకెళ్లాలని, ఆరు నెలల నుంచి ఢిల్లీకి వెళ్లి రాహుల్‌కు చెప్పాలని అనుకుంటున్నట్లు ఆయన స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ సభ ఏర్పాట్లు, ఎలాంటి పరిస్థితుల్లో ఆ సభ ఏర్పాట్లు చేశానో రాహుల్‌కు స్వయంగా చెప్పాలని ఢిల్లీకి వెళుతున్నట్లు ఆయన వెల్లడించారు. ఢిల్లీకి వెళ్లిన తర్వాత రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ దొరికితే ఆయనతో మాట్లాడుతానని ఆయన స్పష్టం చేశారు.

## సంపాదకీయం..

# బీమా పాలసీలపై జిఎస్టీ దందా !

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తొలిదశ ముగిసింది. మలిదశ సమావేశాలు మార్చి పదినుంచి పక్షం రోజులు జరుగనున్నాయి. ఇవే అత్యంత కీలకమైన రోజులు. విపక్షానికి ఇది నిజంగా పరీక్షాకాలం. వారు అనేకానేక సమస్యలను లేవనెత్తడానికి అవకాశం కొనితెచ్చుకోవాలి. గొడవలతో బాయ్‌కాట్లతో సమస్యలు పరిష్కారం కావు. ఇందులో అత్యంత ప్రధానమైనది జిఎస్టీ అని గుర్తించాలి. జిఎస్టీతో పేద, మధ్య తరగతి ప్రజలు ఎదుర్కొంటున్న బాదుళ్లను చర్చించాలి. ఎందుకంటే అధికార పార్టీ కాబూలీవాలాల లాగా వసూళ్లకు తెగిస్తోంది. పదేళ్లుగా పోరాటం చేస్తే..ఆదాయపు పన్నును 12 లక్షలకు చేర్చినా అందులోనూ మెలికలే పెట్టారు. మధ్యతరగతి ప్రపజలపై తీవ్ర ప్రభావం చూపుతున్న ఆర్థిక అంశాలపై పార్లమెంట్‌లో చర్చించడం లేదు. ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ కూడా కేవలం రాజకీయ ప్రయోజనాలు ఆశించి మాత్రమే తమ వాదనలు చేస్తోంది. బిజెపి ఎంపిలు కూడా ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టి పెట్టుకోవడం లేదు. కుక్కిన పేనుల్లా మోడీ ముందు మోకరిల్లుతున్నారు. ఆహా మోడీ..ఓహో మోడీ అంటూ భజనలు చేయడానికే సమయం కేటాయిస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎక్కడా చర్చ చేయడం లేదు. ఎవరైనా చర్చించినా దానిని పట్టించుకోవడం లేదు. అంతెందుకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఎదురుదాడితో విపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారు. జిఎస్టీపై గత పార్లమెంట్ సమావేశాల్లో ఆమె చేసిన ఎదురుదాడి ప్రసంగమే ఇందుకు నిదరర్శనం. జీవిత, ఆరోగ్య బీమా పాలసీల ప్రీమియంలపై కేంద్ర ప్రభుత్వ 18 శాతం జిఎస్‌టి విధించడం అత్యంత దుర్మార్గం. ఆపద వచ్చినప్పుడు ప్రజలకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం ఆ కష్టాన్ని సైతం ఖజానాను నింపుకోవడానికి మార్గంగా చూడటం అమానుషం! సొంత పార్టీ నుండే వ్యతిరేకత వ్యక్తమవుతున్నా, సీనియర్ నేతలే ఈ నిర్ణయాన్ని తప్పు పడుతున్నా మోడీ ప్రభుత్వం మాత్రం కష్టకాలంలోనూ ప్రజల మూలుగులను పీల్చి పిప్పి చేయాలనే భావిస్తోంది. అందుకే ప్రతిపక్షాలు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని టాక్స్ టెర్రరిజంగా అభివర్ణిస్తున్నాయి. జిఎస్‌టిలో వివిధ వస్తువులు, సేవలపై సున్నా నుండి గరిష్టంగా 28 శాతం వరకు పన్నులు విధించవచ్చు. ఈ పట్టికలో చివరి నుండి రెండవ స్థానంలో ఉన్న 18 శాతం జిఎస్‌టిని బీమాపై పాలసీలపై విధిస్తున్న కేంద్రం బంగారం పై మూడు శాతం, వజ్రాలపై 0.25 శాతం మాత్రమే పన్ను వసూలు చేస్తుండటం గమనార్హం. కొన్ని సంవత్సరాలుగా బీమా కంపెనీలు రకరకాల కారణాలు చెబుతూ ప్రీమియం మొత్తాలను ఇష్టా రాజ్యంగా పెంచుతున్నాయి. ఈ పెంపును నియంత్రించే ప్రయత్నాన్ని కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు చేయలేదు. రెండు సంవత్సరాల క్రితం 22 సంవత్సరాలున్న ఒక వ్యక్తి ఐదు లక్షల రూపాయల బీమా మొత్తానికి పది వేల రూపాయలు ప్రీమియంగా చెల్లించే పరిస్థితి ఉంటే, గతేడాది ఆ ప్రీమియం 15 వేల రూపాయలకు చేరింది. ఇదే తలకు మించిన భారంగా మారుతుండటంతో అనేక మంది తమ పాలసీలను రద్దు చేసుకుం టున్నారు. ఇప్పుడు 18 శాతం జిఎస్‌టి విధించడంతో కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై సర్వత్రా ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి. గతంలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కూడా దీనిని లేవెనెత్తినా..ఆయనను ఈగలాగా తీసిపారేశారు. ఆయన సూచనలకు విలువనివ్వలేదు. దీంతో పాలసీలపై పడే భారం మరింత పెరుగుతుం దన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అదే జరిగితే, 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవడం ఎలా ఉన్నప్పటికీ రోగగ్రస్థ దేశంగా మారే ప్రమాదం ఉంది. ఆరోగ్య పాలసీలను పక్కన పెట్టి ప్రభుత్వం ఇచ్చే ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలు, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే ఆరోగ్యశ్రీలపై ఆధారపడాల్సి ఉంటుంది. ఇది కాస్తా కార్పోరేట్ ఆస్పత్రులను ప్రోత్సహించేలా మారుతోంది. నయా ఉదారవాద విధానాలు అమలు చేస్తున్న పాలక వర్గాలు ఒక వ్యూహం ప్రకారం దేశ వ్యాప్తంగా ప్రభుత్వ వైద్య వ్యవస్థను నిర్వీర్యం చేశాయి. వైద్య సేవల కోసం ప్రైవేటు రంగంపై ఆధారపడక తప్పని స్థితిని సామాన్యులకు కల్పించాయి. ప్రైవేటు రంగానికి లాభాల లెక్కలే కీలకం కావడంతో వైద్యం సాధారణ ప్రజలకు అందని ద్రాక్షగా మారింది. ప్రభుత్వ వైద్య రంగాన్ని తిరిగి పట్టాలెక్కిస్తామంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాటలు చెబుతున్నప్పటికీ ఆచరణలో అవి అమలుకు నోచుకోవడం లేదు. ఈ పరిస్థితే వైద్య రంగంలో బీమా ఆవశ్యకతను పెంచాయి. గతేదాది ప్రారంభంలో దేశంలోని నాలుగు రాష్ట్రాల్లో లండన్ స్కూల్ ఆఫ్ హైజిన్ అండ్ ట్రాపికల్ మెడిసిన్ సంస్థ టి.బి రోగులపై ఒక సర్వే నిర్వహించగా 30 నుండి 61 శాతం మంది ఆర్థిక సమస్యల కారణంగా పూర్తి స్థాయిలో చికిత్సను తీసుకోలేకపోయారని తేలింది. వీరికి ఆరోగ్య బీమా ఉండి ఉంటే పరిస్థితి మెరుగ్గా ఉండేదని ఆ సంస్థ పేర్కొంది. ఆరోగ్యశ్రీ వంటి ప్రభుత్వ పథకాలు అనేక రాష్ట్రాల్లో  అమలవుతున్నప్పటికీ దేశ వ్యాప్తంగా 2021 గణాంకాల ప్రకారం 40 కోట్ల మంది ఎటువంటి ఆరోగ్య బీమా లేకుండా ఉన్నారు. మరోవైపు ప్రభుత్వ బీమా పథకాలకు నిధుల కొరత వెంటాడుతుండటంతో అనేక రాష్ట్రాల్లో కార్పొరేట్ ఆస్పత్రులు వైద్య సేవలను నిరాకరిస్తున్నాయి. తాజా గణాంకాల ప్రకారం నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ బారిన పడి దేశంలో ఏటా 58 లక్షల మంది మృత్యువాత పడుతున్నారు. మెర్సర్ మార్ష్ బెనిఫిట్స్ (ఎమ్‌ఎమ్‌బి) హెల్త్ ట్రెండ్స్ నివేదిక ప్రకారం ఆసియా ఖండంలోని మెడికల్ క్లయిమ్‌లలో 55 శాతం క్యాన్సర్, 43 శాతం రక్తప్రసరణ వ్యవస్థ ఆధారిత వ్యాధులు ఉంటున్నాయి. మన దేశంలోనూ దాదాపుగా ఇదే పరిస్థితి నెలకొంది. జీవన శైలిలో మార్పులు, పెరుగుతున్న ఆరోగ్య సంరక్షణ ఖర్చుల కారణంగా ఆరోగ్య బీమా, జీవిత బీమా పాలసీలను కొనుగోలు చేయడం తప్పనిసరి అవసరంగా మారింది. ఒక్క ఆరోగ్య బీమా ప్రీమియంల పైనే ప్రభుత్వానికి గత ఆర్థిక సంవత్సరంలో 8,263 కోట్ల రూపాయలు వసూలైందని ఆనాటి కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి పంకజ్ చౌదరి లోక్‌సభలో తెలిపారు. అది చాలదన్నట్లు మరింతగా ప్రజల నుండి వసూళ్లు చేయాలని కేంద్రం భావిస్తోంది. 18 శాతం జిఎస్‌టి విధించడం ద్వారా ఏటా 24 వేల కోట్ల రూపాయలు కేంద్ర బొక్కసానికి చేరుతున్నాయని అంచనా! ప్రజల రక్త మాంసాలతో ఖజానాను నింపాలని చూడటం సబబు కాదు. దుర్మార్గమైన ఈ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరిచుకోవాలి. దీనిపై పోరాటం ఒక్కటే శరణ్యం. లేదా దీనిపై కేంద్రమే ఓ నిర్ణయం తీసుకుని జీవితబీమా, ఆరోగ్య బీమా పాలసీలపై జిఎస్టీ ఎత్తేయాలి. పేద, మధ్య తరగతి ప్రజలు రక్తమాంసాలు వెచ్చించి కడుతున్న పాలసీలపై జిఎస్టీ విధించడం దుర్మార్గం కాక మరోటి కాదని మోడీ ప్రభుత్వం గుర్తించాలి.

# సమాన హక్కులు ఎక్కడ?.. ఇంకా మహిళల పై వివక్షనా ..?




ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు సంచరిస్తారు అని మనం ప్రపంచానికి సందేశం అందించినప్పటికీ, వేల సంవత్స రాలుగా వేళ్ళూనుకుని ఉన్న మన పురుషాధిక్య సమాజం స్త్రీపట్ల వివక్ష చూపుతూనే ఉంది.

పురుషాహంకారానికి, సామాజిక కట్టుబాట్లకు మహిళ బలవుతూనే ఉంది. కుటుంబ ప్రతిష్ట అనే పంజరంలో స్త్రీని బందీని చేసి రక్షణ కల్పించామని సంబరపడుతుంది సమాజం. కాని ఆ రక్షణ ఎంత సురక్షితం? కంచే మేసిన చేను చందమ య్యింది. చాలా కుంటుంబాల్లో ఆడదాని జీవితం భారత రాజ్యాంగంలో సర్వస మానత్వం ప్రభోధించినా కొన్ని కుటుంబాల్లోని కుటిలనీతి స్త్రీని మానసికంగా, శారీరకంగా కుళ్లబొడుస్తూనే వుంది. ఈ సమాజంలో అసమానతలు దోపిడికి పీడనలు లేని సమసమాజం స్థాపన దిశగా ఉద్యమించాల్సిన బాధ్యత విద్యార్థిని ప్రగతిశీలపై ఉన్నది. ఇప్పుడు పితృస్వామిక సమాజంలో స్త్రీలు ప్రతిచోటా రాజకీయ అసమానతలకు అణచివేతలకు గురవుతున్నారు. ఈ సమాజంలో ఆర్థిక వ్యత్యాసాలున్నాయి, ఉన్నవాళ్ళు, లేనివాళ్ళు అని రెండుగా చీలిపోయిన సమాజంలో ఇది. శ్రమదోపిడి మీద అదనపు విలువలు స్వాధీనం చేసుకోవడం మీద ఆధారపడిన సమాజం ఇది. వర్గ కులస్త్రీ అసమానతలు లేని సమాజాన్ని నిర్మించడం కోసం పోరాడుతున్న నేడు లింగ అసమానతలు కొనసాగుతు న్నాయి. నేడు ధనిక వర్గాలలోనూ శ్రామిక వర్గాలలోనూ స్త్రీ, పురుషులు సమానులు కారు, ఈ భారత దేశంలో ఎక్కడైనా స్త్రీలు వివక్షకు గురవుతూనే వున్నారు. స్త్రీలు, విద్య కోసం ఆత్మరక్షణకోసం, రాజకీయ అస్థిత్వం, ఆస్తికోసం సమానత్వం కోసం పోరాటాలు చేస్తూనే వున్నారు. ఈ పోరాటాలకు మనదేశంలో సంస్కరణోద్యమంలోనే బీజాలు పడ్డాయి. సతీసహగమనం, బాల్య వివాహాలు, వితంతు సమస్యలు, స్త్రీల జీవితాన్ని ఎంత దుర్భరం చేస్తున్నయో తెలిసిరావడం వల్ల సంస్కరణోద్యమాలు ప్రారంభమయ్యాయి. ఆ క్రమంలోనే స్త్రీ విద్యకు ప్రాధాన్యత పెరిగింది. స్త్రీలు విద్యావంతులైతే తమ సమస్యలు తామే పరిష్కరించుకుంటారని, భావించి పూలే తన భార్య సావిత్రిబాయికి చదువు నేర్పించి ఏకంగా ఆమె చేత నిమ్నకులాల పిల్లలకోసం పాఠశాలలు తెరిపించారు. వితంతు స్త్రీలను చేరదీసి విద్యాబుద్ధులు నేర్పించి పునర్ వివాహాలు జరిపించారు. భారతదేశంలోనే తొలిమహిళా టీచర్ అయిన సావిత్రిబాయిపూలే, బహుజనులను బానిసత్వం నుంచి విముక్తి చేసేందుకు సమాజానికి జ్ఞానబోధ చేసిన బహుజన సమాజ స్వాప్నికురాలు సమాజంలో శూద్ర శోషిత వర్గాల మహిళలకు సామాజిక న్యాయపోరాటం నేర్పిన మహిళోద్యమ పతాక సావిత్రిబాయిపూలే. ఇకస్త్రీ పురుషులు సమానులే. శారీరకమైన తేడాలు మినహా వారిరువురికి సామాజిక, ఆర్థిక, సాంస్కృ తిక రంగాలతో సహా అన్ని రంగాల్లోనూ ఇంటివని పిల్లల పెంపకంలోను సమానమైన హక్కులు సాధ్యతలు ఉన్నాయి. కానీ నేడు కార్చుకునికి యజమాని ఉన్న సంబంధాలే ఆధా-మగా సంబందాలుగా మారాయి. భారతదేశాన్ని భరతమాత అనే కొలిచే దేశంలో అందరికీ స్వాతంత్రం అనేది బూటకమే, స్త్రీకి స్వాతంత్రమే లేనప్పుడు స్వేచ్ఛ గురించి ప్రస్తావించాల్సిన ఆవశ్యకత లేదు. సమానత్వం అనే పదానికి నిర్వచనం ఎరగ భారత నారీలోకం స్త్రీని మనిషిగా గుర్తించలేని దుస్థితి నేడు చోటుచేసుకుంది. స్త్రీకి విద్య అవసరమా? అనే తరుణంలో మనిషికి విద్య అవసరమా? అని ప్రశ్నించింది. మహిళాలోకం స్త్రీకి సంపాదన అవసరమే లేదు. పిల్లల పెంపకం మాత్రమే తన విధి అంటూ ఉన్న తరుణంలో మనిషి సంపాదన అవసరమైతే స్త్రీకి కూడా అవస రమని ప్రతిఘ టించాలి. ఈ దుస్థితికి కారణం పురుషాధికున్ని భరస్తూ ఉండడమే ఇంట్ల మొదలైన వివర్ల పడుజంలో ప్రతిఫ్ లించింది. ఇంట్లో అబ్బాయిలకు ఉన్న స్వేచ్ఛ అమ్మాయిలకు ఇవ్వకుండా వారి ఆలోచనలు గౌరవం ఇవ్వకుండా చిన్నతనంనుండే ఆంక్షలు విధిస్తూ. తనును అబులగా మార్చాలనే బాల్యం నుంచే అనగ తొక్కుతున్నారు. మహిళా హక్కులకు ప్రాధాన్యం ఇస్తూ రూపొందించిన హిందూ కోడ్ ముసాయిదా బిల్లు 1947 నవంబర్లో సెలెక్ట్ కమిటీ అంబేద్కర్ పంపించారు. ముసాయిదా బిల్లుపై 1949 ఫిబ్రవరి 11 నుంచి అదే ఏడాది సెప్టెంబబల్ 14 వరకు చర్చజరిగింది.ఈవిప్లవాత్మకముసాయిదా బిల్లును చూసి సంప్రదా యవాదులు గగ్గోలు పెట్టారు. 1952లో లోక్సభ ఎన్నికల తర్వాత బిల్లును ఆమోదింపచేస్తానని అప్పటి ప్రధాని నెహ్రూ హామీ ఇచ్చారు. 75 ఏళ్ల ప్రజాస్వామిక పాలనలో కేవలం ఒక మహిళా ప్రధాని, ఇద్దరు మహిళా రాష్ట్రపతి అంతే. మిగతా వారంతా మగవారేఅంటే మన దగ్గర ఎంత పురుషాధిక్యత ఉందన్న విషయం బహిరంగంగానే అర్థం అవుతుంది. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి75 ఏళ్లు గడిచింది. అయినా నేటికీ మహిళలకు మాత్రం స్వేచ్ఛా, సమానత్వం ఇంకా అందని ద్రాక్షగానే ఉన్నాయి. ఇప్పటికీ వారిని వంట ఇంటికే పరిమితం చేయాలని భారతదేశ సమాజం కోరుకుంటున్నట్లుగా అనిపిస్తుంది. మహిళలు కేవలం పిల్లలను కనేయంత్రాలుగానే మగవాళ్లు చూస్తున్నారు. ఓ పక్కన భారతదేశంలో అమ్మను భరతమాతతో పోలుస్తూ వారి బానిససంకెళ్లు మాత్రంఇంకా తెగనివ్వడం లేదు. దేశవ్యాప్తంగా అతివల అభివృద్ధి స్త్రీ పురుష సమానత్వంలో అంతరాలు నానాటికీ పెరిగిపోతున్నాయి. కొంతమంది మేధావులు ఆడ, మగా సమానమే కానీ మగవాళ్లుకాస్త ఎక్కువ సమానం అని చెబుతుంటారు. ఈ నేపథ్యంలో మహిళా అభివృద్ధి సమానత్వం అనేది ఉత్తి మాటలుగానే మిగులుతున్నాయి. కట్టుబాట్లు సంప్రదాయాల పేరిట నేటి మహిళలుఇంకా పురుషాధిక్య సంకెళ్లకే పరిమితమైపోయారు. మళ్లీ స్త్రీలకు పీడనకు తప్ప మరేమీ లేదని రాజ్యాంగ రచన సమయంలో అంబేద్కర్ గ్రహించారు. రాజ్యాంగం స్త్రీ పురుషులను సమానంగా గుర్తించి గౌరవిస్తోంది. స్త్రీలు అణచివేయబడుతున్నారని ఈ విషయాన్ని గమనించి స్త్రీల అభివృద్ధికి రాజ్యం నిర్వహించాల్సినకర్తవ్యాలను సూచించింది. ఆర్టికల్ 15(3) ప్రకారం స్త్రీల అభివృద్ధి ఉన్నతికి రాజ్యంప్రత్యేక చట్టాలు చేయవచ్చు. ఆర్టికల్ 39(బి) ప్రకారం సమాన వేతనం చెల్లించాలి. ఆర్టికల్ 39(ఎ) ప్రకారం స్త్రీపురుషులకు సమాన జీవన ఉపాధి కల్పించాలి. ఆర్టికల్ 39(సి) ప్రకారం స్త్రీ పురుషుల కార్మికుల ఆరోగ్య శక్తి వరిరక్షణకు కృషిచేయాలి. ఈ రెండు ఆదేశిక సూత్రాలు 15ఎ (ఈ) ప్రకారం స్త్రీ గౌరవ పరిరక్షణకు ప్రతి పౌరుడు కృషి చేయాలి. భారతదేశంలో ప్రతి విషయంలో రాజకీయాలు చోటు చేసుకోవడం ద్వారా అభివృద్ధి కుంటుపడుతుంది. ప్రతివిషయాన్ని భూతద్దంలో చూస్తూ దానికి రాజకీయాలు అంటగట్టడం ఆనవాయితీగా మారింది. మహిళలకు సమానత్వం, స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను ఇచ్చేందుకు స్వాతంత్రోద్యమ కాలంలో బీజాలు పడ్డాయి. సంఘసంస్కర్తలు మహిళలకు కూడా అన్నిరంగాల్లో అర్థభాగం ఇవ్వాలని సూచిం చారు. మహిళలను మన భారతీయ వ్యవస్థ సమాన అవకాశాలు సూచించబడలేదు. చేతిరాత తలరాతల్లో కూడా సమాన అవకా శాలు లేకుండాపోయాయి. సకల ఆచారాలు, మతాల్లోనూ పితృ స్వామిక భావజాలం కారణంగామహిళలకు రెండవ స్థానాన్ని కల్పించబడింది.

నేటికి కూడా 33% రిజర్వేషన్ అమలు కాక పోయింది అనేది నగ్నసత్యం. మహిళా దినోత్సవం పేరు వింటానికి బాగుంటుంది. ఆ ఒక్కరోజు మహిళలను గౌరవించినంత మాత్రాన సరిపోదు. మహిళ మంచికి మమతలకు నెలవు. తనకు ఎన్ని బాధలున్నా నలుగురిలో ఎంతో గుంభనంగా ఉంటుంది. అహర్నిశలూ తన కుటుంబం కోసమే పాటుపడుతూ ఉంటుంది. వ్యక్తిగతంగా, వృత్తిపరంగా ఎన్నో విజయాలను చవి చూస్తోంది. ఆకాశంలో సగం మీదేనంటారు. అవనిలో చోటే లేకుండా చేస్తారు. ఇటీవల జరిగిన ఉదంతాలను చూస్తే మహిళలకు అసలు రక్షణ ఉందా! అనిపిస్తుంది. గతంలో ఒక మహిళను గృహ నిర్బంధంలో పెట్టి సంవత్సరాల తరబడి ఉంచారు. తన సంతానం కూడా తనని గుర్తుపట్టలేని విధం కల్పించారు. మరి ఆ చేసిన వారు ఏమీ చదువు సంధ్యలేనివారనుకుంటే పొరపాటే. ఉన్నత విద్యావంతులు మరి. ఏటికేళ్ళు దొర్లిపోతూనే ఉంటాయి. మహిళల పరిస్థితిలో మార్పు మాత్రం ఇసుమంత కూడా కనిపించదు. మరిక మహిళా దినోత్సవ స్ఫూర్తి ఎక్కడికి పోతోంది. ఈ పరిస్థితి ఒక్క మనదేశంలో మాత్రమే కాదు. ప్రపంచ దేశాలన్నిటా ఇదే పరిస్థితి. మహిళా దినోత్సవం పేరుతో మహిళలు అన్ని రంగాల్లో సాధించిన విజయాలను చెప్పుకుని పొంగిపోవడంతో సరిపెట్టేసుకుంటే కుదరదు. అసలైన హక్కుల సాధనకు ప్రపంచవ్యాప్తంగా ఉద్యమించాలి. మగువలపై వివక్షను తొలగించేందుకు అంతర్జాతీయ స్థాయిలో ఆలోచించాలి. స్థానిక ప్రాంతాల నుంచి పోరాటాలను చేపట్టాలి. లింగ వివక్షకు వ్యతిరేకంగా కార్యాచరణ చేపట్టాలని ప్రతి మహిళా దినోత్సవాన నాయకులంతా ప్రతిజ్ఞ చేస్తారు. ఇది ఎంతవరకు అమలు జరిగింది ఎవరికి వారే ప్రశ్నించుకోవాలి! ఈ మాటలు, ఈ చేతలు ఒక్క మహిళా దినోత్సవానికే పరిమితమైతే మహిళల దుస్థితి ఎప్పటికీ మారదు! ఈ మహిళా దినోత్సవ స్ఫూర్తి ఎన్నాళ్లు కొనసాగుతోందన్నదే ఇప్పుడు ఉన్న ప్రశ్న! ఈ పోరాటం ఇంటి నుంచే ప్రారంభం కావాలి. తమకు సరైన విలువ, గౌరవం ఇవ్వాలనే డిమాండ్ తీసుకురావాలి. హక్కుల కోసం, సమానత్వం కోసం మహిళ అనాదిగా పోరాడుతోంది కనుకనే ఇప్పుడు తాను అనుకున్నది చేసేందుకు కొంతైనా స్వేచ్ఛను అందుకోగలుగుతోంది. హక్కుల్ని సాధించుకోవడమే కాదు, చట్టసభల్లో సగం స్థానాలు సంపాదించుకునే స్థాయికి మహిళలు ఎదగాలి. రోజురోజుకు స్త్రీలపై హింస రకరకాల రూపంలో పెరిగిపోతూఉంది. ఇలా ఎందుకు జరుగుతుంది? ముందు తరాలవారికి హింసలేని సమాజాన్ని అందించలేమా? ఆకాశంలో సగమైన స్త్రీలు, శ్రమ, ఉత్పత్తిలో సగానికి తక్కువ ఏమి కాదు. కానీ కడుపులో బిడ్డను కనాలన్నా, తాను ఏమి చదవాలి, ఎంతవరకు చదువుకోవాలి, ఎలా జీవించాలనే విషయాలలో నిర్ణయించుకొనే స్వేచ్ఛ మాత్రం స్త్రీకి లేదు. స్త్రీ నడక, నడత చివరకు నవ్వుపై కూడా ఆంక్షలు విధించారు. ఇలా స్త్రీలంటే చిన్నచూపు, వివక్ష. స్త్రీ ఎప్పుడు మగవాడి కనుసన్నల్లో జీవించాలి. చిన్నప్పుడు తండ్రి, పెళ్లి తర్వాత భర్త, మసలితనంలో కొడుకుల ఆధీనంలో జీవించాలి అంటూ స్త్రీని బందీని చెయ్యటం ఈ సమాజంలో మొదటి నేరం. ఘనమైన మన చరిత్ర, సంస్కృతిలో కూడ స్త్రీని పురుషునికి సొంత ఆస్తిగా మలిచారు. ఇలా భూస్వామ్య, పితృస్వామిక, సంస్కృతిని వ్యవస్థీకృతం చేశారు. ఈ పరిస్థితి మారాలి. స్త్రీని కనీసం మనిషిగా చూసి గౌరవించే ఒక మానవీయ సమాజాన్ని నిర్మించే కృషి అందరూ చేయాలి.

అమలుకు నోచుకోని చట్టాలతో స్త్రీలపై కుటుంబ, లైంగిక హింస, రాజ్య హింస రోజురోజుకు పెరిగిపోతుంది. 1956, 1986 లలో చేసిన హిందూ వారసత్వ చట్టం ప్రకారం స్త్రీ,పురుష తేడా లేకుండా ఆస్తిలో సమాన హక్కు ఇచ్చారు. కానీ భూస్వామిక, పితృస్వామ్య వ్యవస్థలో ఏ కుటుంబం మహిళలకు ఆస్తిలో సమానవాటా ఇవ్వటం లేదు. 1961 వరకట్న నిషేధచట్టం చేసినప్పటికి, వరకట్నం అమలు చేస్తున్నారు. పెళ్లి పేరుతో జరిగే తంతు పక్కువ్యాపారంగా మారి, మహిళలకు శాపమైంది. ఈ దురాచారానికి ఎంతో మంది స్త్రీలు బలైపోతున్నారు. ఈ దురాచారం కారణంగా ఆడశిశువుల భ్రూణ హత్యలు జరిగి, ఆడపిల్లలను గర్భంలోనే చంపుతున్నారు. ఫలితంగా దేశంలో స్త్రీల జనాభా తగ్గిపోయి పెళ్లికాని ప్రసాద్లు పెరిగిపోతున్నారు. ఇకమహిళల సమస్యలు చర్చించుకొని పరిష్కరించుకోటానికి చట్టసభలలో కనీసం స్త్రీలకు ప్రాతినిధ్యం లేకుండా పోయింది. ఏనాడు పార్లమెంటులో మహిళా ప్రతినిధులు 11 శాతానికి మించిలేరు. గత యుపిఎ ప్రభుత్వం చట్టసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ఇస్తూ మహిళా బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టింది. కానీ ఆమోదం మాత్రం పొందలేదు. ఒకవేళ పొందిన స్త్రీలు చట్టసభలకు ఎన్నికైతే పంచాయితీరాజ్ అనుభవమే పునరావృతం అవుతుంది. స్త్రీలు డమ్మీలుగా మిగిలిపోగలరు. స్త్రీలను ఇంటికే పరిమితం చేసే భూస్వామ్య భావజాలం నేడు రాజ్యమేలు తుంది. ఈ రకంగా మొదటి నుండి రాజకీయపరమైన వివక్ష కొనసాగు తూనే ఉంది.ఏదిఏమైనా మహిళల ఆలోచనల్లో ఎదగాలన్న తపన రావాలి. వారిని అన్ని విధాల ప్రోత్సహించే బుద్ధి మగవాళ్లకు రావాలి, మహిళలకు పూర్తి భద్రత కలిగించేలా చట్టాలని మార్చాలి. మగవారితో సమానంగా ప్రతి అవకాశం మహిళలకు దక్కాలి.  అంటే.... ఆటలు, పాటలు, వేడుకలతో సరిపెట్టేయడం కాదు. మహిళల కో హక్కుల సం, మహిళల అభివృద్ధి కోసం నిలబడడం. మహిళలపై వివక్ష, అణిచివేత లేని సమాజం కోసం పోరాడడం! దాన్ని అందుకోవడం! సమానత్వాన్ని సాధించడం దిశగా పోరాడుతూనే హక్కులను సాధించుకోవాలి. ఇదే మనిషికి క్ష్యంగా మహిళలంతా ముందుకు సాగాలని కోరుకుందాం .



మన్నారం నాగరాజు
తెలంగాణ లోక్సత్తా పార్టీ
రాష్ట్ర అధ్యక్షుడు
95508 44433

# శంకర్పల్లి పట్టణ కేంద్రంలో గుర్తింపు లేని మాస్టర్ మైండ్, శ్రీ చైతన్య పాఠశాలపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షులు ఎర్రవల్లి శ్రీనివాస్

శంకర్ పల్లి వెలుతురు మార్చి 6



శంకర్పల్లి పట్టణ కేంద్రంలో 2024-25 విద్యా సంవత్సరానికి అనుమతులు లేకుండా నడుస్తున్న ఈ విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గుర్తింపు లేని విద్యాసంస్థలపై అనేక పోరాటాలు నిర్వహిస్తున్న ఇలాంటి విద్యాసంస్థలు నడవడం వెనుక విద్యాశాఖ అధికారుల హస్తం ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ గుర్తింపు లేని విద్యా సంస్థలు అయినా మాస్టర్ మైండ్, శ్రీ చైతన్య పాఠశాలలలో తమ పిల్లలను చేర్పించరాదని భవిష్యత్తులో ఏదైనా ప్రభుత్వ ఉద్యోగం వస్తే అనేక ఇబ్బందుల పాలు అవుతారని కాబట్టి గుర్తింపు లేని విద్యాసంస్థలలో తమ పిల్లలను అడ్మిషన్ చేయరాదని తల్లిదండ్రులను కోరారు. అదేవిధంగా శంకర్పల్లి పట్టణంలో గుర్తింపు లేకుండా నడుస్తున్న విద్యా సంస్థలు అయినా మాస్టర్ మైండ్, శ్రీ చైతన్య విద్యాసంస్థలలో బిల్లింగ్ లకు ఫైర్ సేఫ్టీ లేదు, క్వాలిఫైడ్ టీచర్స్ లేరు పిల్లలకు ఆడుకోవడానికి ఆట స్థలం లేవు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బాత్రూంలో కూడా లేవు కాబట్టి వెంటనే మాస్టర్ మైండ్ శ్రీ చైతన్య యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఎమ్మెల్సీగా సిపిఐ కి అవకాశం వస్తే బీసీలకే ఇవ్వాలి.

- జాజుల లింగంగౌడ్

హైదరాబాద్ వెలుతురు మార్చి 06:



ఎమ్మెల్సీగా సిపిఐ కి అవకాశం వస్తే ఆ ఎమ్మెల్సీ అవకాశం బీసీలకే ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సిపిఐ జాతీయ,రాష్ట్ర నాయకత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఈ సంధర్భంగా జాజుల మాట్లాడుతు కమ్యూనిస్ట్ పార్టీలో బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు వాళ్ళ భుజాలు కాయలు కాసేలా జండాలు మోసారని, ఎంతో మంది కేసుల పాలైరాని త్యాగాలు బీసీలవి, భోగాలు అగ్రకులాల వారివి అని అన్నారు. గత ఎమ్మెల్యే ఎన్నికలలో పొత్తులో భాగంగా ఇచ్చిన ఒక సీటును అగ్రకులాల వారి దక్కించుకున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూడా వారే ఉన్నారని,50 శాతానికి పైగా ఉన్న బీసీలకు సిపిఐ గౌరవించి గౌరవప్రదంగా ఆ యొక్క ఎమ్మెల్సీ సీటును మొదటి నుంచి పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఒక బీసీ బిడ్డకు ఇచ్చి సిపిఐ పార్టీ సామాజిక న్యాయం పాటించాలని లింగంగౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్, బీసీ విద్యార్థి సంఘం ఓయు ఇన్చార్జి రవీందర్ పాల్గొన్నారు.

# కాలనీల పరిశుభ్రత అందరి బాధ్యత

- కార్పొరేటర్ కళ్లెం జీవన్ రెడ్డి



వెలుతురు, హయత్ నగర్, మార్చి 6:

హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి గురువారం నాడు కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు డివిజన్ లోని శారదా నగర్ కాలనీలో పర్యటించారు,ఈ సందర్భంగా కాలనీవాసులు కాలనీ లోని పలువురు చెత్త చెత్తాచెదారాన్ని స్వచ్ఛ ఆటో వెయ్యకుండా బహిరంగ ప్రదేశాలలో వేస్తున్నారని ఫిర్యాదు చేయడంతో కార్పొరేటర్ జీవన్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి చెత్తాచెదారాన్ని ఎవరు స్వచ్ఛ ఆటోలో వైయకున్నా పెనాల్టీ వెయ్యాలని కోరారు,అదేవిధంగా కాలనీలోని పలు వీధుల్లో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో తరచూ డ్రైనేజీ పొంగి మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తూ కాలనీవాసుల అవస్థలు పడుతున్నారని తెలపడం తో వెంటనే స్పందించిన కార్పొరేటర్ సంబంధిత భూగర్భ డ్రైనేజీ సిబ్బందితో చరవాణి లో మాట్లాడి మళ్లీ కాలనీ వాసులకి ఎలాంటి భూగర్భ డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు, ఈ కార్యక్రమంలో కేంద్ర సెన్సర్ బోర్డు సభ్యులు అప్పారావు,బీజేపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవింద చారి,బీజేపీ నాయకులు మధు ,మరియు కాలనీవాసులు నర్సింహా రావు ,బాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## శంషాబాద్ లో కాసాని వెంకటేష్ గౌడ్ కూతురు సంగీత పెండ్లి కి హాజరైన బిజెపి రాష్ట్ర నాయకులు బోసుపల్లి ప్రతాప్

శంషాబాద్ వెలుతురు మార్చి 06:

# దళిత అభివృద్ధికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి

- రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్

హైదరాబాద్ వెలుతురు మార్చి 06:



దళితుల అభ్యున్నతికి సబ్ ప్లాన్ తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ, విద్య, సామాజిక వికాసంతోపాటు, ఆర్థికంగా వారు నిలదొక్కుకునేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని. డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ అన్నారు. దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్ ) రాష్ట్ర కౌన్సిల్ ఆధ్వర్యంలో కే యేసు రత్నం అధ్యక్షతన పెరిగిన జనాభా కనుగుణంగా బడ్జెట్ పెంచాలని రౌండ్ టేబుల్ సమావేశం రాజ్ బహదూర్ గౌర్ హాల్, హిమాయత్ నగర్ జరిగింది. అనిల్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ, సంక్షేమం పేరిట గడిచిన ఏడు దశాబ్దాలుగా అనేక పథకాలు ప్రవేశపెట్టి, ఎంతో గొప్పగా అమలు చేస్తున్నట్లు చెప్పినప్పటికీ ఈ వర్గాల్లో వెనుకబాటుతనం, పేదరికం మాత్రం పోలేదు. ఇప్పటికీ సమాజంలో అత్యంత పేదరికం అనుభవించే వారు దళితులే లనే విషయం నిర్వివాదాంశం. రిజర్వేషన్లు, ప్రత్యేక చట్టాలు, ప్రత్యేక నిధులు, సబ్ ప్లాన్లు తదితర సదుపాయాలు, సౌకర్యాలు కల్పించామని చెబుతున్నప్పటికీ, వారి బతుకుల్లో మౌలికమైన మార్పు రావడం లేదు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల విద్య, సామాజిక వికాసంతోపాటు, ఆర్థికంగా వారు నిలదొక్కుకునేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించి, అమలు చేయాలి.సమాజంలో అత్యంత వెనుకబడిన వర్గాలైన ఎస్సీ లకు జనాభా నిష్పత్తి ప్రకారం నిధులు కేటాయించాలి. కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల అభివృద్ధి కోసం ఎన్నికల వాగ్దానమైన చేవెళ్ల డిక్లేషన్ అమలు చేయుటకు ఈ బడ్జెట్లో తగిన నిధులను కేటాయించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సామాజికంగా ఇంకా వెనుకబడి ఉన్న దళితుల. ఉన్న దళిత అభివృద్ధి కొరకు ప్రత్యేక బడ్జెట్ను రూపొందించి అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ధర్మేంద్ర. మాట్లాడుతూ దళిత సామాజిక వర్గం 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో విద్యా ,ఉపాధి అవకాశాలలో వెనక బాటు తనాన్ని ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రైవేటు రంగాల్లో రిజర్వేషన్లను అమలు చేయడం మూలంగా దళితులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కే సహదేవ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి కే వెంకటస్వామి, జేరుపోతుల కుమారస్వామి, రాష్ట్ర కోశాధికారియ రాజ్ కుమార్, కార్యవర్గ సభ్యులు డి రాములు, చెట్టుకింద శ్రీనివాస్,కొమ్ము బాబు తదితరులు పాల్గొన్నారు.

# అంబర్ పేట్ లో ఈస్ట్ జోన్ డీసీపీ కార్యాలయం ప్రారంభం

- మంత్రి పొన్నం ప్రభాకర్

- నేరస్తుల పట్ల కఠినంగా- బాధితుల పట్ల న్యాయం గా ఉండాలి





(రాపర్తి భాస్కర్ గౌడ్)

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి

హైదరాబాద్ నగర చే నెంబర్ అంబర్ పేట లో ఈస్ట్ జోన్ డీసీపీ నూతన కార్యాలయ భవనాన్ని గురువారం నాడు హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్,సీపీ సీవీ ఆనంద్ లు ప్రారంభించారు, అనంతరం నూతన పోలీస్ భవనాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ , ఐపీఎస్ లు విక్రమ్ సింగ్ మాన్ , రమేష్ కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్ , రొహిన్ రెడ్డి ,కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ ,ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఈస్ట్ జోన్ డీసీపీ కార్యాలయం ప్రారంభం సందర్భంగా మంత్రి శుభాకాంక్షలు తెలిపారు, కార్యాలయం నిర్మాణానికి కృషి చేసిన వారికి అభినందనలు అన్నారు,భవిష్యత్ లో మిగిలిన పనులు పూర్తి చేయడానికి సహకరిస్తామనీ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు,ఫైర్ స్టేషన్ కు ఇక్కడే స్థలం ఇచ్చేలా పోలీసులు సహకరిస్తారు. ఫైర్ స్టేషన్ నిర్మాణం ఇక్కడే పూర్తి చేయాలన్నారు, రిజిస్ట్రేషన్ కి దోమలగూడ పోవాలని చెప్తున్నారు స్థలం చూపిస్తే ప్రభుత్వానికి గతంలో కేటాయించి ఉపయోగించని స్థలాలను కేటాయించడానికి సిద్ధంగా ఉన్నామని మంత్రి పొన్నం తెలిపారు, నియోజకవర్గానికి యంగ్ ఇండియా నాలుగు గురుకులాలు ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తుందని మంత్రి చెప్పారు,స్థలం చూపిస్తే స్కూల్ నిర్మాణానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు,ప్రజలతో పోలీసుల సంబంధాలు హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ కి సంబంధించి మన పోలీస్ శాంతి భద్రతల పటిష్ఠంగా ఉందన్నారు, నేరస్తుల పట్ల కఠినంగా ఉండి బాధితుల పక్షాన



హైదరాబాద్ పోలీసులు పని చేయాలన్నారు, హైదరాబాద్ కాస్మోపాలిటన్ సిటీ. ఇక్కడ టూరిజం ఐటీ అన్ని అభివృద్ధి చెందుతున్నాయనీ మంత్రి తెలిపారు,పోలిసులు అంటే నేరస్తుల భయపడాలి. సీసీ కెమెరాలు టెక్నాలజీ మరింత ముందుకు పోతుందన్నారు,ఆర్థిక ఇబ్బందుల వల్ల పోలీసుల



సమస్య పరిష్కారం చేయాలేకపోవచ్చు. రాష్ట్ర డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క బడ్జెట్ లో పోలీస్ శాఖ ప్రాధాన్యత ఇస్తున్నామనీ తెలిపారన్నారు. సహాయం కొరకు వచ్చిన వారికి అండగా ఉండాలన్నారు, హైదరాబాద్ లో గాంగ్స్ ,గ్రూప్ లు లేవు. చైన్ స్నచింగ్ లు కూడా జరగకుండా హైదరాబాద్ పోలీసులకు చిక్కుతమనే భయం ఉండాలని తహసీల్దార్ ఆఫీస్ కి నిధులు కేటాయిస్తామని చెప్పారు, ప్రభుత్వానికి సంబంధించిన అడ్మినిస్ట్రేషన్ ఆఫీస్ సమస్యలు తిరుస్తామని తెలిపారు,డీసీపీ బాలస్వామి కి ఈ సందర్భంగా మంత్రి శుభాకాంక్షలు తెలిపారు,ఈస్ట్ జోన్ ప్రజలు సురక్షితంగా ఉన్నామనే విధంగా ఉండాల న్నారు, ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు,

# బిఆర్ఎస్ పదేండ్ల పాలనలో ఆర్థిక విధ్వంసం

- రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం
- అంబర్ పేట్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థా పనలో మంత్రి పొన్నం ప్రభాకర్

వెలుతురు, హైదరాబాద్ 06 మార్చి :



బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్స రాల పాలనలో ఆర్థిక విధ్వంసం జ రిగిందని నగర ఇంచార్జీ మంత్రి పొ న్నం ప్రభాకర్ విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రె స్ పార్టీ సంవత్సర కాలంలోనే అనేక సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ ప్రజల ఆకాంక్షల కనుగుణంగా హై దరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచుతూ అన్ని రకాల పథ కాలను అమలు చేస్తున్నామని చెప్పారు. అంబర్ పేట నియోజకవర్గ అభివృద్ధిని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నా రని, కేంద్ర మంత్రిగా అంబర్ పేట అభి వృద్ధికి ఒక్క రూపాయి కూడా ఖర్చు చే యలేదని ఆయన విమర్శించారు. అంబర్ పేట ని యోజకవర్గంలోని బాగ్ అంబర్ పేట, నల్లకుం ట, బర్కత్ పుర ప్రాంతాల్లో సుమా రు రూ .4.90 కోట్లతో పలు అభి వృద్ధి పనులకు మాజీ ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్ హను మంతరావు , అంబర్ పేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రో హిన్ రెడ్డి, ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షు రాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ తో కలిసి శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లా డుతూ.. అంబర్ పేట ని యోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సీని యర్ నేత హనుమంతరావు ఆధ్వ ర్యంలో అంబర్ పేట ఇంచార్జ్ రోహి న్ రెడ్డి ప్రతి పాదనలతో నియోజక వర్గానికి సంబంధించి దాదాపు రూ .5 కోట్ల రూ పాయలతో వివిధ అభి వృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశామని వివరించారు. ప్రారంభిం చిన అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేసి ప్రజలకు అందుబాటు లోకి తీసుకురావాలని సంబంధిత అధి కారులను ఆదేశించారు. భవి ష్యత్తులో నియోజకవర్గానికి సంబం ధించి ఏ సమస్య ఉన్న పెద్దల ద్వా రా తెలుసుకొని పరిష్కరింప చేస్తా నని హామీ ఇచ్చారు. మహిళలకు ఉచిత బస్సు ,200 యూనిట్ల ఉచి త విద్యుత్ ,500 కి గ్యాస్,కొత్త రేష న్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు లకు రెండు లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ , మహిళలకు వడ్డీ లేని రుణాలు, 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని తెలిపారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభు త్వం తెలంగాణ ప్రభుత్వం పక్షాన రాష్ట్రాల అభివృద్ధికి సహకరించాలని కోరుతున్నామన్నారు. కేంద్ర ప్రభు త్వం బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించ లేదని విమర్శించారు. ఈ కార్యక్ర మంలో పీసీసీ జనరల్ సెక్రెటరీ ఆర్ లక్ష్మణ్ యాదవ్, పీసీసీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్, ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు శంభు ల ఉషశ్రీ,, జమీర్ భాయ్, గడ్డం శ్రీధర్ గౌడ్, కోటం అనిల్ కుమార్, రావుల సుధాకర్, చెంగలి సుధాక ర్, సందీప్ గౌడ్, కోట్ల కిరణ్ కుమా ర్, రాజ్ కిరణ్, మహేందర్, మహేష్ గౌడ్, బస్తీ పెద్దలు సుహాసి న్ రెడ్డి, నాంపల్లి జైహింద్, బాబు, సునీల్ వీర్, రాకేష్ తదితరులు పాల్గొన్నా రు.

# హిమాయత్ నగర్ డివిజన్ చేబోయే పనుల గురించి సమీక్ష సమావేశం

- కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్

హైదరాబాద్ వెలుతురు మార్చి 06:



గురువారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ హెచ్ఎండిఏ అర్బన్ ఫారెస్ట్ ఏడి అయినా చక్రపాణి గారిని కలిసి హిమాయత్ నగర్ డివిజన్లోని మేలుకోటి పార్క్ బ్యూటిఫికేషన్ విషయంలో వారి యొక్క ప్రణాళిక మరియు చేబోయే పనుల గురించి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూషణ్ రావు, మహేష్, జైస్వాల్, సందీప్ కళ, బిందయా, సుజాత, లాస్య, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

జననం నీవే, గమనం నీవే,
సృష్టికి నీవే, కర్తవు నీవే,
కర్మవు నీవే, ఈ జనమంతా నీవే...
మహిళా సోదరీ మణులందరికీ
అంతర్జాతీయ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు.



చుక్క. మహేశ్వరీ, డొమెస్టిక్ ఇంజనీర్

## నూతన వధూవరులు జంగిలి కిరణ్ కుమార్ దంపతులను ఆశీర్వదించిన బీసీ నేత జాజుల లింగంగౌడ్



**మిర్యాలగూడ వెలుతురు మార్చి 06:**
దామరచర్ల మండలం తేట్టేకుంట గ్రామానికి చెందిన జంగిలి కిరణ్ కుమార్,కావ్యల వివాహేము కొండ్రాపోల్ లోని శ్రీ రాజరాజేశ్వరీ కన్వెన్షన్ హాల్లో జరిగిన వివాహానికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్, కాట్రాజు శ్రీనివాస్,లక్ష్మమ్మ,ఆలంపల్లి నరేష్, జయమ్మ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## వివాహానికి హాజరైన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్, మార్చ్ 6 :**
చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి బిజెపి 53వ బూతు అధ్యక్షులు సుర్నీల హరికృష్ణ, ఉమారాణి ల వివాహానికి లక్కారం వద్ద ఉన్న జయశ్రీ ఫంక్షన్ హాల్ కు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది . ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ నీట్టు శ్రీశైలం, చౌటుప్పల్ మండల అధ్యక్షులు కైరం కొండ అశోక్, మాజీ వార్డ్ మెంబర్ గట్టు మొగలయ్య , సీనియర్ నాయకులు శాగ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

## అసంపూర్తిగా మిగిలిన డ్రైనేజీ నిర్మాణాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేసిన బిజెపి



**వెలుతురు న్యూస్,చౌటుప్పల్, మార్చ్ 6 :**
మున్సిపల్ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ గేట్ ముందు అసంపూర్తిగా ఉన్న డ్రైన్ నిర్మాణం,స్థానిక కాలనీల నుండి వస్తున్న మురుగునీరు సర్వీస్ రోడ్డు వెంట ప్రవహిస్తుండటంతో అట్టి ప్రదేశాన్ని బిజెపి నాయకులు సందర్శించారు స్థానిక ప్రజలతో పాటు వాహనదారులకు పాదచారులకు దుర్గంధ వాసన రావడంతో పాటు, దోమలు విపరీతంగా ఉత్పత్తి చెందుతున్నాయి డ్రైనేజీ నిర్మాణం పనులు నత్త నడక నడుస్తున్న పట్టించుకునే అధికారులు, ప్రజాప్రతినిధులు లేరుమున్సిపల్ కమిషనర్ కు అనేకసార్లు విన్నపించుకున్న ఉపయోగం లేదు త్వరలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామనీ ఈ సందర్భనలో దూడల బిక్షం గౌడ్,రమణగోని శంకర్,కంచర్ల గోవర్ధన్ రెడ్డి, పోలోజి శ్రీధర్ బాబు, కడారి కల్పన, కైరం కొండ అశోక్ బత్తుల జంగయ్య గౌడ్,రిక్కల సుధాకర్ రెడ్డి,ముత్యాల భూపాల్ రెడ్డి,ఊడుగు వెంకటేశం గౌడ్,కట్ట కృష్ణ,దిండు భాస్కర్,పబ్బు వంశీ, కడారి ఐలయ్య,తేలుకుంట్ల శ్రీధర్ వనం ధనంజయ, సప్పిడి లింగారెడ్డి, బాతరాజు లింగస్వామి, దూసరి సన్నీ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన ఉపాధ్యా ఎం ఎల్ సి శ్రీపాల్ రెడ్డి





**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 6:**
రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ని జూబ్లీహిల్స్ నివాసంలో గురువారం నాడు వరంగల్ %-% ఖమ్మం %-% నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి శాసనమండలికి నూతనంగా ఎన్నికైన పింగిలి శ్రీపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ప్రజా ప్రభుత్వానికి సహకరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఆయన తెలిపారు. ఈ ఎన్నికలో విజయం సాధించిన శ్రీపాల్ రెడ్డి కి ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యా సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## మంత్రి సురేఖ పెంపుడు కుక్క హనీ హఠాత్మరణం

- రోదించిన మంత్రి సురేఖ,
- అంతిమ సంస్కారం లో పాల్గొన్న మంత్రి కుటుంబ సభ్యులు. సిబ్బంది

(రాపర్తి భాస్కర్ గౌడ్)



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 6:**
రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ పెంపుడు కుక్క హనీ ఆకస్మికంగా గుండెపోటుతో మృతి చెందడం తో మంత్రి కొండా సురేఖ తీవ్ర ఆవేదన చెందారు, పై గా మంత్రి సురేఖ రోదించడం చూసి ఆమె కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులు, వ్యక్తి గత సిబ్బంది తీవ్ర ఆందోళన చెందారు, కాగా మంత్రి సురేఖ పెంపుడు కుక్క హనీ ని ప్రేమగా పెంచుకున్న ఆమె అది మృతి చెందడంతో మంత్రి సురేఖ తీవ్ర దిగ్భ్రాంతి గురైయ్యింది, దీంతో ఆమె సిబ్బంది, కుటుంబీకులు కన్నీరుమున్నీరుగా విలపించారు తదనంతరం మధురాను భూతులుపంచుకుంటూ.మృతి చెందిన కుక్క హనీ కి ఘనంగా అంతిమ సంస్కారాలు నిర్వహించిన కార్య క్రమంలో మంత్రి సురేఖ కుటుంబ సభ్యులతో పాటు మంత్రి సిబ్బంది పాల్గొన్నారు,

## షమిమ్ అక్తర్ రిపోర్టులో ఉన్న లోపాలను సరి చేయాలి

- మాదిగలకు, అన్ని కులాలకు న్యాయం చేయాలి...
- అబ్రహం మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు

**జహీరాబాద్ వెలుతురు మార్చి 06:**
ప్రభుత్వం ఏర్పాటు చేసిన షమిమ్ అక్తర్ రిపోర్టులో ఉన్న లోపాలను సరి చేసి మాదిగలకు, అన్ని కులాలకు న్యాయం చేయాలని మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు అబ్రహం మాదిగ డిమాండ్ చేశారు. బుధవారం రాత్రి మహాజన నేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఇచ్చిన కార్యాచరణలో భాగంగా జహీరాబాద్ పట్టణ కేంద్రంగా ఐబీ నుండి అంబేద్కర్ కూడలి వరకు ఉల్లాస్ మాదిగ ఆధ్వర్యంలో డప్పుల ప్రదర్శన నిర్వహించారు. అనంతరం అబ్రహం మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మైసగాళ్ళ బుచెంద్ర ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షులు మట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ కోసం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 30 ఏళ్లుగా జరిగిన పోరాటం మాదిగలకు న్యాయంగా జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ వాట రావాలని పోరాటం చెయ్యటం జరిగిందని కానీ ఇప్పుడు తెలంగాణాలో అత్యధికంగా జనాభా ఉన్న మాదిగలకు 11 శాతం రావల్సి ఉండగా కమిషన్లో ఉన్న లోపం కారణంగా మాదిగలకు 9 శాతం మాత్రమే వచ్చిందని దానిని వెంటనే సవరించి మాదిగల జనాభా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిదంగా రేపు ప్రభుత్వం చేపట్టబోయే



మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని లేని పక్షంలో మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మరో ఉద్యమానికి సిద్ధమవుతమని హెచ్చరించారు. ఉమ్మడి ఎస్సీలను మూడు గ్రూపులుగా కాకుండా గతంలో ఉండే విధంగా నాలుగు ఏబీసీడీ లుగా వర్గీకరణ చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ జహీరాబాద్, ఝరాసంగం, కోహీర్ మండల అధ్యక్షులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గురువు లేని విద్య గుడ్డి విద్య

- కూచిపూడి నాట్య కళాకారిణి పైఇంటి భవ్యశ్రీ

**విజయవాడ, వెలుతురు మార్చి 06:**



గురువు లేని విద్య గుడ్డి విద్య అని ప్రముఖ కూచిపూడి నాట్య కళాకారిణి పైఇంటి భవ్యశ్రీ అన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ తాను కూచిపూడి నాట్యం వేదాంతం పార్థసారధి దగ్గర గత 7 సం.లుగా నేర్చుకుంటున్నానని తెలిపారు. తన గురువు క్రమశిక్షణ ద్వారా 20 కార్యక్రమాలు చేశానన్నారు. గురువు ద్వారా 4, 5 చోట్ల కూచిపూడి నాట్యం శిక్షణ ఇస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే ఈనెల 5న మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద నిర్వహించిన బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో ప్రదర్శన చేయడం ఆనందంగా ఉందన్నారు. ఇంత గొప్ప గురువు దగ్గర శిక్షణ పొందడం తన పూర్వజన్మ సుకృతం అని ఆమె అన్నారు.

## ఉమెన్స్ డే వాల్ పోస్టర్ 2025 విడుదల చేసిన టీజీవో నాయకులు







**హైదరాబాద్ వెలుతురు మార్చి 06:**
టీజీవో భవన్లో బుధవారం రోజున టీజీవో హైదరాబాద్ జిల్లా మహిళా విభాగం ఉమెన్స్ డే వాల్ పోస్టర్ 2025 విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమ ముఖ్య అతిథి గౌరవ శ్రీ ఏలూరి శ్రీనివాసరావు టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి ఏ సత్యనారాయణ మరియు బి శ్యాం అసోసి ప్రెసిడెంట్ కార్యక్రమం అధ్యక్షత వహిస్తున్న ఎం బి కృష్ణ యాదవ్ .కార్యదర్శి ఏమే ఖాదర్. అసోసియేట్ ప్రెసిడెంట్ ఆశన్న. టీజీవో హైదరాబాద్ జిల్లా శాఖ మహిళలు అన్నిరంగంలో ముందుండాలని జిల్లా మహిళా విభాగాన్ని బుధవారం రోజున ప్రకటించిన ఏలూరు శ్రీనివాసరావు. హైదరాబాద్ జిల్లా మహిళా భాగం చైర్పర్సన్ గా శ్రీమతి ఇంజులారెడ్డి. కన్వీనర్ గా డాక్టర్. సునీత జోషి. వైస్ చైర్ పర్సన్ గా చంద్రజ్యోతి. కేపీ జయ. నీరజారెడ్డి. కోకన్వీనర్ గా Dr అమరావతి యాదవ్. జి పావని. ట్రెజరర్ గా వందన. ఎగ్జిట్ మెంబర్గా స్రవంతి. ఇందిరా..పరమేశ్వర్ రెడ్డి. జి వెంకటేశ్వర్లు. శోకతు హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు తదితరులు.

## బిజెపి విజయోత్సవ ర్యాలీ



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్, మార్చ్ 5 :**
తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ లో ఒకటి పట్టభద్రులలో ఒకటి భారతీయ జనతా పార్టీ విజయం సాధించి,రాష్ట్రంలో ఎమ్మెల్సీ ప్రాతినిధ్యంలో అత్యధిక సీట్లను సాధించిన సందర్భంగా ఉపాధ్యాయులకు మరియు పట్టభద్రులకు ధన్యవాదాలు తెలిపే విజయోత్సవాన్ని గురువారం రోజున చౌటుప్పల్ పట్టణంలో ర్యాలీ నిర్వహించి బాణాసంచ కాల్చి మిఠాయిలు పంపిణీ చేయడమైనది, మున్సిపల్ అండ్ మండలం బిజెపి పార్టీ నుండి ఉపాధ్యాయులకు పట్టబద్రులకు ధన్యవాదాలు తెలుపుతూ ఉపాధ్యాయ సమస్యలపై నిరుద్యోగ సమస్యపై భారతీయ జనతా పార్టీ నిరంతరం పోరాడుతూ మీకు అండగా ఉంటుందని తెలియ చేస్తూ భవిష్యత్తులో తెలంగాణలో అధికారంలోకి రాబోయే పార్టీ భారతీయ జనతా పార్టీ అట్టడుగు స్థాయి నుండి ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా నీతివంతమైన పరిపాలన అందిస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దూడల బిక్షం గౌడ్, రమణ గోని శంకర్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి,కైరం కొండ అశోక్, కడారి కల్పన, పోలోజు శ్రీధర్ బాబు, బత్తుల జంగయ్య గౌడ్, ముత్యాల భూపాల్ రెడ్డి, రెక్కల సుధాకర్ రెడ్డి, ఉడుగు వెంకటేశం గౌడ్, కట్ట కృష్ణ, కడారి ఐలయ్య, సప్పిడి లింగారెడ్డి, వనం ధనంజయ, తేలుకుంట్ల శ్రీధర్, బాతరాజు లింగస్వామి, గణేష్ తదితరులు పాల్గొన్నారు

## 70 వేల లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డ చౌటుప్పల్ విద్యుత్ ఏడి శ్యాంప్రసాద్



**వెలుతురు న్యూస్ చౌటుప్పల్ మార్చ్ 6 :**
యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ విద్యుత్ ఏడి కార్యాలయం పై ఏసీబీ అధికారుల రైడ్ చేయగా మల్కాపూర్ లోని ఓ కంపెనీ యాజమాన్యం నుండి సోలార్ ప్రాజెక్టు కోసం 70 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు ..

## పాల రైతుల సమస్యలపై మార్చి 11న కలెక్టరేట్ కార్యాలయం ముందు జరిగే మహాధర్నాల జయప్రదం చేయండి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి

**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 6**
మదర్ డైరీ, విజయ డైరీ లో పెండింగ్ ఉన్న పాల బిల్లులను వెంటనే, విడుదల చేసి మదర్ డైరీ ఆస్తులను కాపాడాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి పిలుపునిచ్చారు. రైతు సంఘం ఆధ్వర్యంలో మార్చి 11న కలెక్టరేట్ ముందు జరిగే మహాధర్నా కరపత్రాలను స్థానిక రామన్నపేట సిపిఎం కార్యాలయం ముందు ఆవిష్కరించి మాట్లాడారు. మదర్ డైరీ పరిధిలోని రైతులకు ఆరు బిల్లులు సుమారు 25 కోట్ల రూపాయలు పెండింగ్లో ఉండగా 34 కోట్ల రూపాయలు అప్పుల్లో కూరుకుపోయి ఉందని అన్నారు. నష్టాలను గట్టెక్కించాలంటే సంస్థ ఆస్తులను విక్రయించాలని, మదర్ డైరీ పాలకవర్గం ప్రయత్నించడం సరికాదని అన్నారు. విజయ డైరీ పరిధిలో రైతులకు మూడు బిల్లులు సుమారు 60 కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్నవి. ఈ రెండు డైరీల పరిధిలో 85 కోట్ల రూపాయలు పెండింగ్ బిల్లులు ఉన్నాయని వెంటనే చెల్లించి పాల రైతులను ఆదుకోవాలని అన్నారు.డైరీ సంస్థల ఆస్తులు అమ్మకుండా అధికారులు, ప్రభుత్వ యంతంగం చొరవ చూపి గత ప్రభుత్వం ఇచ్చిన మాదిరిగా ప్రభుత్వం ప్రత్యేకంగా గ్రాండ్స్ ను విడుదల చేసి



పాల ఉత్పత్తిదారులను ఆదుకోవాలని అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటు సంస్థలను ప్రోత్సహించడం విదేశాల నుండి పాలను,పాలపొడిని దిగుమతి చేసుకోవడం వల్ల, దేశీయ పాల రైతులు నష్టపోతున్నారని అన్నారు.దిగుమతుల మీద సుంకాలు పెంచి విదేశాల నుండి దిగుమతయ్యే పాల ఉత్పత్తులను ఆపాలని దేశీయ పాల రైతులకు ప్రోత్సాహం కల్పించి పాడి పరిశ్రమ అభివృద్ధి చేయాలి. రైతులకు ఉచితంగా పశుగ్రాసం పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. పాల ఉత్పత్తిదారుల సమస్యల పరిష్కారం కోసం రైతు సంఘం ఆధ్వర్యంలో మార్చి 11న జిల్లా కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాకు రాజకీయాలకతీతంగా రైతాంగం అధిక సంఖ్యలో, పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గన్నెబోయిన విజయభాస్కర్, బోయిన ఆనంద్, పులిబిక్షం,బల్గూరి అంజయ్య బావండ్లపల్లి బాలరాజు, గాదె నరేందర్, బండ జగన్మోహన్ రెడ్డి శ్రీనివాస్,మునికుంట్ల లెనిన్,బూడిద బిక్షం,కొంగరి నరసింహ,గోగు లింగస్వామి,సాగర్ల శేఖర్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# నేడు గ్రీన్ ఇండస్ట్రియల్ పార్కులో డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్ఛేంజ్ పై అవగాహన సదస్సు

**చౌటుప్పల్, వెలుతురు మార్చి 6:**
చౌటుప్పల్ మండలంలోని దండుమల్కాపురం గ్రీన్ ఇండస్ట్రియల్ పార్కులో తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీన డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్ఛేంజ్ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ ఇండస్ట్రియలిస్ట్స్ ఫెడరేషన్ (టీఫ్) ప్రెసిడెంట్ కొండవీటి సుధీర్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈ సదస్సును మధ్యాహ్నం 2:30 గంటలకు పరిశ్రమల శాఖ చైర్ పర్సన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి ప్రారంభిస్తారని, ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ డైరెక్టర్ జి మల్సూర్ తదితర అధికారులు, యూనియన్ బ్యాంక్ ఉన్నతాధికారులు పాల్గొంటారని సుధీర్ రెడ్డి తెలిపారు.

# పంచాయతీ కార్యదర్శులకు నర్సరీ మొక్కలు గురించి శిక్షణ కార్యక్రమం





**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 6**
గ్రామం జనంపల్లి నర్సరీ యందు నర్సరీల నిర్వహణ పై అందరూ పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు వన సేవకులకు ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఇట్టి శిక్షణ కార్యక్రమంలో నర్సరీ మొక్కలకు నీరు పెట్టడం, నర్సరీలలో కలుపుతీత, నారుమడి, ప్రైమరీ బెడ్ ఏర్పాటు చేసుకుంటా అదేవిధంగా జీవామృతం తయారు చేయుట, తదితర అంశములపై ఎంపీడీవో భూక్య యాకుబ్ నాయక్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడమైనది. ఇట్టి శిక్షణ సమావేశానికి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రాజ్యానాయక్ , ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ప్రశాంతి, ఎంపీ ఓ రావుఫ్ , ఏపీవో వెంకటేశ్వర్లు అందరూ పంచాయతీ కార్యదర్శులు ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ లో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి విజయోత్సవ సంబరాలు




**జహీరాబాద్ వెలుతురు మార్చి 06:**
గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థి సి అంజిరెడ్డి గారి విజయోత్సవ సంబరాలు జహీరాబాద్ 2 టౌన్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి బసంతపూర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నౌబాద్ జగన్ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ శ్రీనివాస్ గుప్తా బక్కయ్య గుప్తా సుదీర్ బండారి, అరుణ్ మరియు 2 టౌన్ కార్యకర్తలు సంతోష్, వెంకట్, జీవన్ జైన్, దుర్గేష్, ప్రశాంత్, కృష్ణ కాంత్, చందు, జ్యోతి పండల్, బోడ రాజు, నరేష్, శేఖర్, విక్కీ, రాజు మరియు ఇతరులు పాల్గొన్నారు. రమేష్ రెడ్డి గారు మాట్లాడుతూ ఇది కీలకమైన విజయం అని రాబోయే లోకల్ బాడీ ఎలక్షన్స్, అసెంబ్లీ ఎలక్షన్స్ మీద ప్రభావం చూపుతోందని చెప్పారు. అలాగే ఓటు వేసిన ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్స్ కి మరియు టీచర్స్ కి కార్యకర్తలకి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# బడంపేట జాతర మహోత్సవాల్లో పాల్గోని ప్రత్యేక పూజలు నిర్వహించిన:

- యంపి సురేష్ కుమార్ షేట్కర్..
- మాజీ మంత్రి జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్....





**జహీరాబాద్ వెలుతురు మార్చి 06:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ మండల పరిధిలోని బడంపేట గ్రామంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి జాతర మహోత్సవాల్లో యంపి సురేష్ కుమార్ షేట్కర్ తో కలిసి మాజీ మంత్రి డాక్టర్ ఏ చంద్రశేఖర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయం అర్చకులు నిర్వాహకులు వారికి స్వాగతం పలికి తీర్థం ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి అమ్మవార్ల కృప నియోజకవర్గ ప్రజల పై ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం అని మామిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామలింగారెడ్డి, హన్మంతరావు పటేల్, శ్రీనివాస్ రెడ్డి, మహ్మద్ మక్సుద్ అహ్మద్, జహిరాబాద్ పట్టణ అధ్యక్షుడు కండెం నర్సింహులు, శుక్లా వర్ధన్ రెడ్డి, మాజీ వైస్ యంపిపి శాఖీర్ అలీ, ఐన్టియుసిఏఫ్ జిల్లా అధ్యక్షులు రాజ్ కుమార్, నాయకులు దయానంద్ పటేల్, ప్రభాకర్,శ్రీపాల్, గోపాల్, అరుణ్ కుమార్, సుధీర్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మొదటి ప్రాధాన్యత మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి.. ఆ తర్వాతే ఏదైనా

- వేసవి దృష్ట్యా ఎక్కడ కూడా తాగునీటి సమస్య రావద్దు
- పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు జరగాలి
- చండూరు, చౌటుప్పల్ మున్సిపాలిటీ లలో మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి పనుల పై అధికారులతో సమీక్షలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**హైదరాబాద్ వెలుతురు మార్చి 06:**
పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు ఉండాలని అన్నారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గంలోని చండూరు చౌటుప్పల్ మున్సిపాలిటీల లలో మౌలిక సదుపాయాల కల్పన, జరుగుతున్న అభివృద్ధి పనుల తీరుపై హైదరాబాదులో రెండు మున్సిపాలిటీల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వేసవి దృష్ట్యా తాగునీటి సమస్యలు రాకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు... ఇప్పటివరకు కొత్తగా నిర్మించిన ట్యాంకులు, పైపులైన్లు వాటి కనెక్టివిటీ, త్రాగునీటి వనరుల లభ్యత పై కులంకశంగా చర్చించారు.



2035 వరకు చౌటుప్పల్ మున్సిపాలిటీ జనాభా రెండు లక్షలకు పైగా పెరుగుతుందని పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి పనులు జరగాలన్నారు... చౌటుప్పల్ పట్టణంలోని రోడ్లన్నీ వెడల్పు చేయాలని 100 ఫీట్ల వెడల్పు, 80 ఫీట్ల వెడల్పు, 50 ఫీట్ల వెడల్పులలో రోడ్లు ఉండేలా ప్రణాళికలు జరగాలన్నారు... చిన్న కొండూరు రోడ్డు ను 80 ఫీట్ల వెడల్పు, తంగడపల్లి వలిగొండ రోడ్లను 100 ఫీట్ల వెడల్పుతో అభివృద్ధి చేసుకోవాలన్నారు... సర్వీస్ రోడ్ల వెడల్పు శాస్త్రీయంగా జరగలన్నారు.. చౌటుప్పల్ పట్టణంలోని ఊర చెరువు అలుగు ద్వారా వచ్చే నీటిని సర్వీస్ రోడ్ కింది నుండి బయటకు వెళ్లేలా ప్రణాళిక లు రూపొందించాలన్నారు. రెండు మున్సిపాలిటీలలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకే చోట ఉండేలా ఇంటిగ్రేటెడ్ ఆఫీసెస్ భవనాలను నిర్మించుకోవడానికి కావలసిన స్థలాలను గుర్తించాలన్నారు. చండూర్ మున్సిపాలిటీలో జరుగుతున్న డ్రైనేజీ పనులు, తాగునీటి పైపులైన్ల పనుల అభివృద్ధి పై ఆరా తీశారు.. ప్రతి పట్టణంలో డ్రైనేజ్ చివర తప్పనిసరి గా ట్రీట్మెంట్ ప్లాంట్(ఎస్ డి పి) నిర్మించేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. అభివృద్ధి పనుల ప్రణాళికలు మీరు రూపొందించండి.. వాటికి కావలసిన నిధుల సమీకరణ నేను చూసుకుంటానని అధికారులకు తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో చౌటుప్పల్ చండూరు మున్సిపాలిటీల అధికారులు పాల్గొన్నారు..

# శ్రీ రాచన్న స్వామి వారిని దర్శించుకున్న రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి

**జహీరాబాద్ వెలుతురు మార్చ్ 06:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని కోహీర్ మండలం బడంపేట్ గ్రామంలోగల శ్రీ రాచన్న స్వామి జాతర మహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. వారికి ఆలయ అర్చకులు ఘనస్వాగతం పలికారు. గిరిధర్ రెడ్డి శ్రీ రాచన్న స్వామి వారికి పాలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి కి ఆలయ సిబ్బంది, కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో, జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.నర్సింహారెడ్డి, ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షులు దయానంద్ పాటిల్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండలాల నాయకులు, మాజీ వైస్ యం.పి.పి, మాజీ యం.పి.టి.సిలు, మాజీ సర్పంచ్ లు, మాజీ కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఆలయ సిబ్బంది, అర్చకులు హాజరయ్యారు.





# ఎమ్మెల్సీ ఉపాధ్యాయ, పట్టుబద్రుల విజయోత్సవ సంబరాలు

- బిజెపి నియోజకవర్గ అధ్యక్షులు దార కళ్యాణి

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ మార్చి 06**
ఉమ్మడి అదిలాబాద్ కరీంనగర్ నిజామాబాద్ మెదక్ జిల్లాలలో ఉపాధ్యాయ, పట్టుబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించిన సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలో బీజేపీ నియోజకవర్గ అధ్యక్షులు దార కళ్యాణి ఆధ్వర్యంలో కాంటా చౌరస్తా ఏరియాలో టపాకాయలు కాలుస్తూ మిఠాయిలు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా దార కళ్యాణి మాట్లాడుతూ .... ముందుగా గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ గా గెలుపొందిన అంజి రెడ్డి కి అదేవిధంగా టీచర్ ఎమ్మెల్సీగా గెలుపొందిన మల్కా కొమరయ్య కి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. 6 గ్యారంటీలు 66 అబద్దాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి అబద్ధాలతో గెలువలేమని మరొక్కసారి నిరుపన అయ్యిందన్నారు. నరేంద్ర మోడీ అభివృద్ధి తోటే ఈ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించామని అన్నారు. అలాగే భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి గెలిపించిన పట్టభద్రులకు, ఉపాధ్యాయులకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.







అలాగే ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం లో పాల్గొన్న కార్యకర్తలు, నాయకులకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ నాయకులు డాక్టర్ బ్రహ్మానందం, వడ్నాల స్వామి, జీదుల రాములు, గంపల చంద్రమౌళి, ఎస్సీ మోర్చా కార్యదర్శి కల్లపల్లి నవీన్,కార్యవర్గ సభ్యులు ఎరుకల నర్సింగ్ పట్టణ, కార్యదర్శి సల్లం సుమలత, బూత్ స్థాయి నాయకులు కోదాటి స్వర్ణలత, కోదాటి కళావతి, చింతకింది లావణ్య, గౌడ్ షేక్ బాబా, ఎర్రోజు శ్రీనివాస్, డి రాజేశం, కుని రాజుల అరవింద్, గాద సూర్య తేజ, సంతోషం గణేష్, రాజశేఖర్, హరీష్, బీజేపీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# మనోహరాబాద్ మండలంలో ఎమ్మెల్సీ విజయోత్సవ సంబరాలు



**మనోహరాబాద్ వెలుతురు మార్చి 06:**
గత నెల 27 వ తారీఖున జరిగిన ఎమ్మెల్సీ ఎలక్షన్లో భారతీయ జనతా పార్టీ టీచర్ ఎమ్మెల్సీ గా మల్కా కొమురయ్య గారు మరియు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ గా అంజి రెడ్డి గారు గెలుపొందిన సందర్భంగా ఈరోజు మనోహరాబాద్ మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు బక్క వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో టపాకాయలు కాలుస్తూ స్వీట్లు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ వరగంతం సాయిబాబా, ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మణ్ సింగ్ ఠాకూర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు నరేందర్ చారి, మాజీ సర్పంచ్ లు నత్తి మల్లేష్ ముదిరాజ్, సంద ఐలయ్య యాదవ్, జిల్లా నాయకులు పాగాల అజయ్ కుమార్, కొల్తూరి నరేష్ గౌడ్, కుమ్మరి నాగరాజు, తలారి రమేష్ ముదిరాజ్, మండల నాయకులు కొత్తూరు మల్లేష్ ముదిరాజ్,సాయి కిరణ్ గౌడ్, నారం రాజు, మామిళ్ళ ప్రణయ్, ఎర్ర కృష్ణ, మింగేడి కిరణ్, ఏమ నాగరాజు, కర్రె కనకరాజు, నాగేందర్ ముదిరాజ్, చల్ల నరేందర్. తదితరులు పాల్గొన్నారు.

# సిటీ ప్యాలెస్ ను ప్రారంభంచిన ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రాకేష్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ మార్చి 06**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ కేంద్రంలోని సిటీ ప్యాలెస్ సీట్స్, టీ చాపను ప్రారంభించిన వన్ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ పోలీస్ రాకేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలోని బజార్ ఏరియాలో సిటీ ప్యాలెస్ నూతనంగా ఏర్పర్చిన సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రాకేష్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం ఘనంగా జరగడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రమేష్, రాజు, తిరుపతి, శంకర్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు

# శాంతిభద్రతలకు అవరోధమయ్యే భూసమస్యలపై తక్షణ చర్యలు

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ మార్చి 06**
మంచిర్యాల జిల్లాలో శాంతిభద్రతలకు అవరోధంగా మారే భూ సంబంధిత సమస్యల పరిష్కారంపై తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. సమస్యల పరిష్కారం దిశగా మండల, సబ్-డివిజన్, జిల్లా స్థాయిలలో కమిటీలు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయి కమిటీలో తహశిల్దార్, ఎస్.హెచ్.ఓ.లు ఉంటారని, నివాస ప్రాంతాలు, నిర్మాణ అనుమతులు, సరైన అనుమతులు లేని అక్రమ కట్టడాలపై మండల పంచాయతీ అధికారి, మున్సిపల్ కమీషనర్లను ప్రత్యేక అధికారులుగా తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మండల కమిటీ ప్రతినిధులు ప్రతి సోమవారం ఉదయం 10.30 గం?ల నుండి మధ్యాహ్నం 2 గం.ఎల వరకు అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించి రిజిస్టర్లో వివరాలు నమోదు చేసి గ్రీవెన్స్ నంబర్ కేటాయిస్తారని తెలిపారు. దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారించడం జరుగుతుందని, కనీసం 15 రోజులు, గరిష్టంగా



21 రోజులలోగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కోర్టులో పరిష్కారమయ్యే సమస్యలపై సంబంధిత అర్జీదారులకు అవగాహన కల్పించి తగు సూచనలు చేయడం జరుగుతుందని తెలిపారు. మండల పరిధిలోని రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖల అధికారులు కమిటీ సూచనలు అనుసరించాలని తెలిపారు. సబ్-డివిజన్ స్థాయిలో రాజస్వ మండల అధికారి, ఎ.సి.పి.లు ఉంటారని, మండల స్థాయి కమిటీ పనితీరును 15 రోజులకు ఒకసారి పరిశీలిస్తారని, సమస్యల పరిష్కారంలో మండల కమిటీకి తగు సూచనలు చేస్తారని, డివిజన్ స్థాయిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత మండల స్థాయి కమిటీకి సిఫారసు చేసి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటారని తెలిపారు. జిల్లా స్థాయి కమిటీలో జిల్లా కలెక్టర్, డి.సి.పి. ఉంటారని, మండల, సబ్-డివిజన్ స్థాయి దరఖాస్తుల ప్రక్రియపై నెలవారి సమీక్ష నిర్వహిస్తారని, 21 రోజులలో పరిష్కారం కాని దరఖాస్తులను జిల్లా స్థాయి కమిటీకి పంపించాలని తెలిపారు. నకిలీ / తప్పుడు ధృవపత్రాలుగా అనిపించినట్లయితే తదుపరి చర్యల కొరకు జిల్లా స్థాయి కమిటీకి పంపించాలని తెలిపారు. కమిటీల సంబంధిత పనితీరు, ఫిర్యాదులు, సందేహాల నివృత్తి కొరకు జిల్లా స్థాయిలో కాల్ సెంటర్ ఏర్పాటు చేసి 08736-250106 నంబర్ను అందుబాటులో ఉంచడం జరుగుతుందని, ప్రజలు తమ సమస్యలను కమిటీల ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. కమిటీకి సంబంధించిన అధికారులు నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, విధులలో నిర్లక్ష్యం, అలసత్వం వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# ఈత చెట్ల తొలగింపు కొరకు అనుమతులు జారీ

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ మార్చి 06**
మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి మండలం బూదకలాన్ గ్రామంలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటులో భాగంగా ఈత చెట్ల తొలగింపు కొరకు అనుమతులు జారీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్తో కలిసి ఆబ్కారీ, మద్యనిషేధ, ఉద్యానవన, సింగరేణి, రెవెన్యూ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బూదకలాన్ గ్రామంలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న సోలార్ పవర్ ప్లాంట్ కొరకు సింగరేణి స్థలంలో 464 ఈత చెట్ల తొలగింపు కొరకు సంబంధిత శాఖల నుండి అనుమతులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. తొలగించిన చెట్లకు బదులుగా సింగరేణి భూములలో రెట్టింపు సంఖ్యలో మొక్కలు నాటాలనే నిబంధనతో అనుమతులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఈత చెట్లకు సంబంధించిన నష్టపరిహారం 50 శాతం భూమి యజమాని అయిన సింగరేణి సంస్థకు, 25 శాతం గీత కార్మికుల సొసైటీకి, మిగిలిన 25 శాతం ప్రభుత్వానికి అందించడం జరుగుతుందని, ఒకవేళ సొసైటీ మనుగడలో లేనట్లయితే ఆబ్కారీ, మద్యనిషేధ శాఖకు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆబ్కారీ, మద్యనిషేధ శాఖ పర్యవేక్షకులు నందగోపాల్, జిల్లా ఉద్యానవన అధికారి అనిత, డి సెక్షన్ పర్యవేక్షకులు అరవింద్, సింగరేణి సంస్థ సీనియర్ ఎస్టేట్ అధికారి నవనీత, ఫారెస్ట్రీ మేనేజర్ రమణారెడ్డి, డిప్యూటీ ఎస్.ఈ. ఆర్.నరేష్, జూనియర్ ఎస్టేట్ ఆఫీసర్ ఎండి. ఆసిఫ్, బెల్లంపల్లి నాయబ్ తహశిల్దార్ కల్పన తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ద్వితీయ సంవత్సరం మొదటి పరీక్షకు 97 శాతం హాజరు

- జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ మార్చి 06**
ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు మొదటి రోజున 97శాతం మంది విద్యార్థులు హాజరయ్యారని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం జరిగిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం సెకండ్ లాంగ్వేజ్ పరీక్షకు సాధారణ 5 వేల 433 మంది హాజరు కావలసి ఉండగా 5 వేల 299 మంది, ఒకేషనల్ 638 మంది హాజరు కావలసి ఉండగా 615 మంది హాజరయ్యారని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పరీక్షా కేంద్రాలలో పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు.

# పత్తి రైతు పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం సిగ్గుచేటు

- సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు రేగుంటచంద్రశేఖర్




**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ మార్చి 06**
దేశానికి వెన్నెముక లాంటి రైతు పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా నేడు రైతు కన్నీరు పెట్టాల్సిన దుస్థితి నెలకొంటుందని సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు చంద్రశేఖర్ చెన్నూరు పట్టణ కేంద్రంలోని తాపీ మేస్త్రి సంఘ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నారు. ఉమ్మడి జిల్లాలో పత్తి రైతులను అధికారుల అండదండలతో దళారులు విపరీతంగా దోచుకుంటున్నారని, పండించిన పత్తిని అమ్ముకోవడానికి కూడా చెన్నూరు నియోజకవర్గంలో రైతులు కన్నీళ్లు పెడుతున్నారని, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ఆయన కుమారుడు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పత్తి రైతుల ఆవేదనను పట్టించుకోకపోవడం సిగ్గుచేటని, రైతుల బాగోగులు చూడాల్సిన కనీస బాధ్యత స్థానిక నాయకులకు లేకుండా పోయిందని ఆయన ఆరోపించారు. పత్తి రైతుల ఆవేదనను పట్టించుకోని నాయకులు, అధికారుల తీరును ఉపేక్షించేది లేదని, పత్తి రైతులకు ఎర్రజెండా అండగా నిలిచి దళారుల దోపిడీ నుండి పత్తి రైతులను కాపాడే దిశగా ఎర్రజెండా అండగా రైతుల పక్షాన పోరాడతామని చంద్రశేఖర్ స్పష్టం చేశారు. చెన్నూరు మండల కార్యదర్శి నెన్నెల సమ్మయ్య, పట్టణ కార్యదర్శి సుంకరి చందు, నాయకులు సూత్రం నారాయణ, దుర్గం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీల విజయం బిజెపి కార్యకర్తలకు అంకితం

- ఘనంగా విజయోత్సవ సంబరాలు

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ మార్చి 06**



ఉమ్మడి కరీంనగర్ నిజామాబాద్ మెదక్ ఆదిలాబాద్ జిల్లాల భారతీయ జనతా పార్టీ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీల విజయం బిజెపి కార్యకర్తలకు అంకితం అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి, మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి అన్నారు. ఎమ్మెల్సీలుగా భారీ మెజారిటీతో గెలుపొందిన చిన్న మైల్ అంజి రెడ్డి, మల్క కొమరయ్య ఘన విజయం సాధించడం హర్షణీయం అన్నారు. వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థులు గెలిచిన సందర్భంగా బీజేపీ తాండూర్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు దూడపాక భరత్ కుమార్ అధ్యక్షతన విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు . బీజేపీ పార్టీ శ్రేణులు టపాకాయలు పేల్చి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజీ, మాజీ ఎమ్మెల్యే అమరరాజుల శ్రీదేవి, మండల అధ్యక్షులు దుడపాక భరత్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణలో ఉమ్మడి ఆదిలాబాద్ నుండి మొదలుకొని అలంపూర్ వరకు ప్రజలందరూ బీజేపీ వెంట ఉన్నారని ఎమ్మెల్సీ ఎన్నికలలో ధర్మ%శీ% గెల్చిందని అన్నారు. ఆరు గ్యారెంటీలతో తెలంగాణ ప్రజలను మోసం చేసి అబద్ధపు పునాదుల మీద అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికలు చెంపపెట్టు లాంటివని అన్నారు. పట్టభద్రులు మరియు ఉపాధ్యాయులు బీజేపీ కే పట్టం కట్టారని ఈ రాష్ట్రంలో గానీ దేశంలో గానీ బిజెపియే శ్రీరామరక్ష అని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. ఈ ఎన్నికలతో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్పారని ఇచ్చిన హామీలు ఇకనైనా పూర్తిస్థాయిలో నెరవేర్చాలన్నారు ఈ విజయం తమకు మరింత బాధ్యతను పెంచాయని ప్రజలిచ్చిన బాధ్యతను బిజెపి తీసుకుని ప్రజల పక్షాన రానున్న రోజులలో కొట్లాడి ప్రజలకు బిజెపి అండగా ఉంటుందని అన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కచ్చితంగా బీజేపీ అభ్యర్థులు మాత్రమే గెలుస్తారని ప్రజలు ఈ ఎన్నికల ద్వారా తెలియజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు , ఎఫ్ సి ఐ బోర్డు సభ్యులు పులగం తిరుపతి, జిల్లా కౌన్సిల్ సభ్యులు రామ గౌని మహేందర్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుధీర్ గౌడ్, సీనియర్ నాయకులు కేశవరెడ్డి , జిల్లా కార్యదర్శి గోవర్ధన్, నల్లుల సంగీత, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు సంఘర్ష సీతాలు, మండల ప్రధాన కార్యదర్శులు పుట్టా కుమార్, కోమండ్ల శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు రావుల మధుకర్, గుజ్జేటి శేఖర్, ఆవుల చందు సీనియర్ నాయకులు రేవెల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# ఏసీబీ వలలో చిక్కిన ఎస్ ఐ శంకర్

- కోరుట్ల పోలీస్ స్టేషన్ ఎస్ ఐ గా పనిచేస్తున్న రూపవత్ శంకర్



**వెలుతురు, జగిత్యాల జిల్లా, మార్చి 6:**
5 వేల రూపాయలను లంచం గా తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ ఎస్ ఐ రూపావత్ శంకర్ . కాగా ఎస్ ఐ శంకర్ జగిత్యాల జిల్లా కోరుట్ల పోలీస్ స్టేషన్ ఎస్ ఐ గా పని పనిచేస్తున్నారు, ఓ కేసు లో భాగంగా ఎస్ ఐ రూపావత్ శంకర్ 5 వేల రూపాయల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులకు చిక్కారు, దీంతో ఆయన పై కేసు నమోదైందని ఏసీబీ అధికారులు తెలిపారు, అయితే ఈ కేసు విషయంలో ఏసీబీ అధికారులు విచారణ ముమ్మరం చేశారు, కాగా ఏ అధికారి అయినా అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవని ఏసీబీ అధికారులు హెచ్చరించారు, అలాగే ఎవరైనా లంచం అడిగితే 1064 కు కచ్చితంగా కాల్ చేయండి అంటూ ఏసీబీ అధికారులు కోరారు,

# ప్రజాభిప్రాయ సేకరణలో గందరగోళం

- లాంగ్ వాల్ పనులను వెంటనే నిలిపివేయాలని పలు గ్రామస్తులు ఆందోళన



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ మార్చి 06**
బెల్లంపల్లి పట్టణం లోనీ శాంతిఖని గని ఆవరణలో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అధ్వర్యంలో మంచిర్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ మోతిలాల్, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అధికారి లక్ష్మణ్ ప్రసాద్ పర్యవేక్షణలో శాంతిఖని లాంగ్ వాల్ భూగర్భ బొగ్గు గని ప్రాజెక్ట్ పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు.. రైతులు , ప్రజాప్రతినిధులు, బాధిత గ్రామ ప్రజలు లాంగ్ వాల్ భూగర్భ బోగ్గు గని ప్రాజెక్ట్, ఓపెన్ కాస్ట్ వంటివి చెయ్యవద్దు అని డిమాండ్ చేశారు . కాంగ్రెస్ నాయకుడు కార్కురి రామచందర్ మాట్లడుతూ శాంతిఖని లాంగ్ వాల్ బుగర్భ బొగ్గు గని ప్రాజెక్ట్ వల్ల రైతలు, ప్రజల తీవ్రంగా నష్టపోతారని, వెంటనే భూగర్భ బొగ్గు గని ప్రాజెక్ట్ ప్రతిపాదనను వెనక్కు తీసుకోవాలన్నారు.



# బెజెపి శ్రేణుల్లో కొత్త ఉత్సాహం

- రెండు ఎమ్మెల్సీల గెలుపుతో సంబరాలు

**హైదరాబాద్,మార్చి6( వెలుతురు):**
ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపుతో బీజేపీలో కొత్త ఉత్సాహం నెలకొంది. రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు విజయఢంకా మోగించడంతో కమలం పార్టీలో నయా జోష్ కనిపిస్తోంది. పార్టీ కార్యాలయం వద్ద గత రెండురోజులుగా సందడి వాతావరణం కనిపిస్తోంది. వచ్చిపోయే వారితో పాటు, ఒకరినొకరు అభినందనలు తెలుసుకుంటున్నారు. రానున్న గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లోనూ ఇదే జోష్ చూపాలని పార్టీ నేతలు చర్చిస్తున్నారు. ఈ జోష్తోనే రాబోయే అన్ని ఎన్నికల్లోనూ విజయం సాధించాలనే పట్టుదలతో ఉంది బీజేపీ. ఇందు కోసం ఇప్పటి నుంచే ప్రణాళికలను కూడా రూపొందిస్తోంది. ఇక తెలంగాణలో కాంగ్రెస్ను ప్రత్యామ్నాయం తామే అని బీజేపీ నేతలు చెబుతున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఛరిష్మా తెలంగాణలో డబుల్ ఇంజిన సర్కార్ తథ్యమని కమలనాథులు అంటున్నారు.వచ్చే స్థానిక సంస్థలు, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని యోచన చేస్తోంది. త్వరలోనే ఎమ్మెల్యే ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులతో ప్రధాని మోదీతో సమావేశం ఏర్పాటు చేసేందుకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్లు సమన్వయం చేస్తున్నారు. ఇదిలావుంటే బీజేపీ కార్యాలయంలో రెండు ఎమ్మెల్సీల గెలుపుతో సంబురాలు చేసుకున్నారు.

# ఎన్టీఆర్ దగ్గర ఇద్దరమూ తర్ఫీదు పొందాం

విశిష్టమైన వ్యక్తి అని, వెంకటేశ్వరరావు నా తోడల్లుడు. ఎన్టీఆర్ వద్ద ఇద్దరం అన్నీ నేర్చుకున్నాం. ఆయన పుస్తకం రాస్తారని నేనెప్పుడూ అనుకోలేదు. రచయిత కానటువంటి రచయిత వెంకటేశ్వరరావు. ఎవరూ చేయని సాహసాన్ని ఆయన చేశారు. ప్రపంచ చరిత్రలో ఆది నుంచి ఇప్పటి వరకు మొత్తం వివరాలను పుస్తకంలో పొందు పరిచారు. ఎన్టీఆర్ అప్పజెప్పిన బాధ్యతలు నెరవేర్చేవాళ్లమి చెప్పారు. ఎన్ని కష్టాలున్నా సంతోషంగా కనిపిస్తారు. కలిసి 40 ఏళ్లు ఉన్నామని.. ఆయనలో ఇంత డెప్త్ ఉందని.. పుస్తకం రాస్తారని ఎప్పుడూ ఊహించలేదని అన్నారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు ఒక డాక్టరని.. ఆయన లైఫ్ను చాలా బాగా గడుపుతారని, ఆయన డాక్టర్ ప్రాక్టీస్ చేయకుండా సినిమాలు తీశారని.. ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారని, మంత్రిగా పనిచేశారని, ఒకసారి లోక్ సభ, మరోకసారి రాజ్యసభ మెంబర్గా ఉన్నారని సీఎం చంద్రబాబు చెప్పారు. ఇప్పటి వరకు ఆయన ఐదు పుస్తకాలు రాశారన్నారు. మొదటిది 'చరిత్రలో కొన్ని నిజాలు' రాష్ట్ర విభజన జరిగిన తర్వాత 'ఏర్పాటు వాదం ఎందుకొచ్చింది' పుస్తకం రాశారని.. మూడో పుస్తకం.. 'ప్రపంచ తత్వం.. నాయకత్వం' రాశారన్నారు. నాలుగోది.. 'ప్రపంచ దేశాలు..పాలనా వ్యవస్థలు' రాశారు. ఇప్పుడు 'ప్రపంచ చరిత్ర' ఆది నుంచి నేటి వరకు పుస్తకం రాశారని చంద్రబాబు తెలిపారు. గత ప్రభుత్వ విధ్వంస పాలనతో అందరం ఆవేదన చెందాం. గీతం వంటి ఉత్తమ విద్యాసంస్థను ఏం చేశారో చూశారు. ఇటీవల ఎన్నికల్లో దగ్గుబాటి పురందేశ్వరి చొరవను అందరం చూశాం. రాష్ట్ర ప్రజలకు మంచి చేసేందుకు అది ఉపయోగపడిందని చంద్రబాబు అన్నారు. తెలుగులో దగ్గుబాటి రాసిన 'ప్రపంచ చరిత్ర' పుస్తకాన్ని ఆవిష్కరించడం సంతోషంగా ఉందని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. రాబోయే తరాలకు జ్ఞానం, విజ్ఞానం అందించాలని మన పెద్దలు ఎప్పుడూ చెబుతుంటారని.. ప్రపంచ చరిత్రలో జరిగిన పరిణామ క్రమాన్ని సరళమైన భాషలో తీసుకురావడం ముదావహమని కొనియాడారు. భారత చరిత్రను కూడా రాయాలని ఈ సందర్భంగా దగ్గుబాటి వెంకటేశ్వరరావును వెంకయ్య కోరారు. భారత దేశచరిత్రలో విజయాలు సాధించిన ఎందరి గురించో మనం విన్నామని.. అలాంటి గాథలను ఒక చోట చేర్చి వెంకటేశ్వరరావు పుస్తకం రాశారని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. మరింత అధ్యయనం చేసి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పాలన సహా అన్ని విషయాలు రాయాలని ఆమె కోరారు.

## అమెరికా సుంకాలపై అధ్యయనం చేస్తున్నాం

భారత్పై అమెరికా సుంకాల మోతపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. సుంకాల విషయమై చర్చలకు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ అమెరికా వెళ్లారని తెలిపారు. అమెరికా వాణిజ్య మంత్రులతో ఆయన చర్చలు జరుపుతున్నారని చెప్పారు. భారత్ ఎగుమతుల విషయాన్ని దృష్టిలో ఉంచుకుని చర్చలు ఉంటాయన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న వ్యాపారవేత్తలు, చార్టెడ్ అకౌంటెంట్స్, లాయర్లు, వ్యాపార సంఘాల నుంచి సలహాలు, సూచనలు తీసుకొని బడ్జెట్లో మార్పులు చేస్తామని స్పష్టం చేశారు. ఆర్థిక వేత్తలు, వివిధ వర్గాల మేధావులతో కేంద్ర బడ్జెట్పై విశాఖలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఏపీకి కేంద్రంతో ముడిపడిన ప్రతి ప్రాజెక్టుకు ఎలాంటి లోటు లేకుండా చూస్తున్నట్లు పునరుద్ఘాటించారు. విశాఖ ఉక్కు పూర్వ వైభవానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. 'ఏటా బడ్జెట్ టేబుల్ చేశాక మధ్యలో గడువు ఉంటుంది. మళ్లీ పార్లమెంట్ మొదలయ్యాక ఫైనాన్స్ బిల్లుపై చర్చ జరుగుతుంది. ఆ తర్వాత ఆమోదం ఉంటుందన్నారు. ముఖ్యమైన అభిప్రాయాలు, సూచనలొస్తే సవరణలు చేసి బడ్జెట్ను ఆమోదిస్తాం. ప్రభుత్వ ఖర్చులతో రోడ్లు, ఆసుపత్రులు, విమానాశ్రయాలు నిర్మిస్తున్నాం. జల్జీవన్ మిషన్ ద్వారా ఒక్కో ఇంటికి తాగునీరు అందిస్తున్నాం. మనం ఉపయోగించుకున్న వాటికే పన్ను చెల్లిస్తాం. కారు కొంటే దానిపైనే పన్ను చెల్లిస్తాం.. కొనని వారు చెల్లించరు. రోడ్డు వినియోగించుకున్న వారే టోల్ ట్యాక్స్ చెల్లిస్తారు. ప్రజలు పన్నులు చెల్లిస్తేనే రహదారులు నిర్మించగలిగేది' అని ఆర్థిక మంత్రి వివరించారు.కేంద్ర ప్రభుత్వంగా కాదు.. మా బాధ్యతగా ఆంధ్రప్రదేశ్కు సహకారం అందిస్తున్నాం అని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్..అన్నారు.. బడ్జెట్ ప్రవేశ పెట్టిన తరవాత దేశ వ్యాప్తంగా చర్చలు నిర్వహిస్తున్నాం. మొదట ముంబైలో.. రెండో చర్చ విశాఖ లో నిర్వహించాం అన్నారు.. విశాఖలో బ్జడెట్ పై వివిధ వర్గాల ప్రజలను కలసి వారి సలహాలు, సూచనలు తీసుకున్నాం అన్నారు.. ఇక, పోలవరం ప్రాజెక్ట్ కి అధిక ప్రాధాన్యత ఇచ్చాం.. కేంద్ర ప్రభుత్వంగా కాదు, మా బాధ్యతగా సహకారం అందిస్తున్నాం అన్నారు.. విశాఖ స్టీల్ ఎ÷-లాంట్ కు ఎక్కువ మొత్తం కేటాయించాం.. స్టీల్ ఎ÷-లాంట్ ను పునరాభివృద్ధి చేయడానికి 11 వేల కోట్ల సహకారం అందిస్తున్నాం.. పారిశ్రామిక కారిడార్ కు.. కేంద్ర ప్రభుత్వం నుంచి అమరావతి రాజధానికి కూడా సహకారం అందిస్తున్నాం. కేంద్రం, రాష్ట్రం కలిసి చేస్తున్న అన్ని ప్రాజెక్టులకు లోటు లేకుండా కేటాయింపులు చేస్తున్నాం అన్నారు. అయితే, సాంకేతిక సమస్యలు వలన పోలవరం ప్రాజెక్ట్ ఆలస్యం అవుతుందన్నారు నిర్మలా సీతారామన్.. విభజన సమయంలో పోలవరం పూర్తి చేస్తామని హామి ఇచ్చాము. ఖచ్చితంగా పోలవరం ప్రాజెక్ట్ ను పూర్తి చేస్తాం. అది జాతీయ ప్రాజెక్ట్ అని స్పష్టం చేశారు.. ఇక, 12 లక్షలు వరకు టాక్స్ కట్టే అవకాశం లేకుండా వెసులుబాటు ఇచ్చాము. సర్వీస్ సెక్టార్ లో నిర్దిష్టమైన ఆదాయం వస్తుంది. ఇతర దేశాలు తరహాలో మన దేశం అభివృద్ధి చెందాలి అంటే ఆదాయ వనరులు పెంచుకోవాలని సూచించారు.. మరోవైపు.. నేను పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురంలో నివసించి అక్కడ నీటి కష్టాలు అనుభవించాను. జల్ జీవన్ మిషన్ ద్వారా నేరుగా ఇంటికి మంచినీరు ఇచ్చే బృహత్తర ప్రాజెక్టును చేపడుతున్నాము. ఆత్మ నిర్బర్ భారత్, మేక్ ఇన్ ఇండియా లాంటి కార్యక్రమాలు చేపట్టకపోతే వినాయక చవితికి విగ్రహం తయారుచేసే మట్టిని కూడా ఇతర దేశాలు నుంచి తెచ్చుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు.. విశాఖకు సమీపంలో ఫార్మా రంగం అభివృద్ధికి బల్క్ డ్రాగ్ పరిశ్రమలు విస్తృత పరిచామని వెల్లడించారు..
ఖీ।జీట ం౮ెనీ: ఃుతిసబీపజ్గీ÷జీ: శ్రీవారి భక్తులకు శుభవార్త.. అన్నప్రసాదం మెనూలో అదనంగా చేరిన గారె..
మరోవైపు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయంతో సుంకాలు పెరిగే అవకాశం ఉందన్నారు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా.. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ అమెరికా వెళ్లి అక్కడ ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నారు. అమెరికా సుంకాల పెంపు ప్రభావం మన దేశ ఆర్థిక స్థితి మీద పడుతుందన్నారు.. నూతన పద్ధతులు ద్వారా ఆదాయపను చెల్లింపు విధానం అనేది పన్ను చెల్లింపుదారులకు సులభతరమైన మార్గంగా చేశామని తెలిపారు.. మూడు కోట్ల మంది మాత్రమే పన్ను చెల్లిస్తున్నారు.. కొత్త పన్ను వెసులుబాటు ద్వారా ఈ సంఖ్య మరింత తగ్గుతుందని ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.

# రైల్వే విద్యార్థినికి వేధింపులు

**తట్టుకోలేక రైలు దూకి విద్యార్థిని ఆత్మహత్య**



**చండీఘడ్,మార్చి6( వెలుతురు):**
దేశంలో రోజుకు ఎక్కడో ఒకచోట అమ్మాయిలపై అఘాయిత్యాలు జరుగుతునే ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే హర్యానాలో 12వ తరగతి చదువుతున్న అమ్మాయి బలవన్మరణానికి పాల్పడింది. వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు కింద పడి ఆమె ప్రాణాలు విడిచింది. ఈ ఘటన గన్నౌర్‌లో చోటుచేసుకున్నది. తమ గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు లైంగికంగా వేధించడం వల్లే తన కూతురు ఆత్మహత్యకు పాల్పడినట్లు బాధితురాలి తండ్రి తెలిపాడు. ఖాన్‌పూర్ కలా న్‌లో ఉన్న భగత్ ఫూల్ సింగ్ మెడికల్ కాలేజీకి ఆ అమ్మాయి మృతదేహాన్ని పోస్టు మార్టమ్ కోసం జీఆర్పీ పోలీసులు తరలించారు. ముగ్గురు యువకులపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. తండ్రి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా.. ఆ ముగ్గుర్నీ విచారించనున్నారు. ఈ కేసులో ఇప్పటికే ఒకర్ని అరెస్టు చేశారు. తుషార్ అనే వ్యక్తిని కోర్టు ముందు ప్రవేశపెట్టనున్నారు. గన్నౌరు నుంచి బో ద్వాల్ మజ్రీ రైల్వే స్టేషన్ల మధ్య రైలు ముందు దూకి విద్యార్థిని సూసైడ్ చేసుకున్నట్లు జీఆర్పీ ఎస్‌హెచ్‌వో జోగిందర్ సింగ్ తెలిపారు. విద్యార్థిని మృతదేహాన్ని ఆమె కుటుంబీకులు గుర్తించారు. తుషార్, కమల్, మంజీత్ అనే ముగ్గురు యువకులు తన కూతుర్ని లైంగికంగా వేధించినట్లు తండ్రి పేర్కొన్నారు. వేధింపులు తట్టుకోలేక తన కూతురు సూసైడ్ చేసుకున్నట్లు తండ్రి తన ఫిర్యాదులో తెలిపాడు. ఐపీసీ, పోక్సో చట్టాల ప్రకారం కేసును నమోదు చేశారు. ఆధార్ కార్డు ప్రకారం బాధితురాలి వయసు 18 ఏళ్లు ఉందని, అంటే ఈ కేసులో పోక్సో చట్టం వర్తించకపోవచ్చు అని గన్నౌరు జీఆర్పీ సురేశ్ కుమార్ తెలిపారు.

# తమిళనాడు డిప్యూటీ సీఎంకు సుప్రీంకోర్టులో ఊరట

- ఉదయనిధి స్టాలిన్‌పై కేసు నమోదు చేయొద్దని ఆదేశాలు




**చెన్నై,చండీఘడ్, మార్చి6( వెలుతురు):**
డీఎంకే నేత, తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్‌కు సుప్రీంకోరు ఊరట కల్పించింది. సనాతన ధర్మంపై ఆయన చేసిన వ్యాఖ్యలకు గానూ కొత్త కేసులు ఏవీ నమోదు చేయొద్దని సర్వోన్నత న్యాయస్థానం తాజాగా ఆదేశాలు జారీ చేసింది. కాగా, 'సనాతన ధర్మం'పై ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. ఆయన వ్యాఖ్యలపై హిందూ సంఘాలు, పలువురు తీవ్రంగా తప్పుపట్టారు. ఇక ఆయన వ్యాఖ్యలపై దేశావ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో అనేక ఎఫ్ఐఆర్‌లు కూడా నమోదయ్యాయి. తాజాగా బీహార్‌లో ఇదే అంశంపై మరో కేసు నమోదైంది. దీంతో ఉదయనిధి స్టాలిన్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వివిధ రాష్ట్రాల్లో తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను ఏకీకృతం చేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్‌కుమార్‌లతో కూడిన ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. సనాతన ధర్మం అంశంలో కోర్టు అనుమతి లేకుండా ఉదయనిధి స్టాలిన్‌పై కొత్త కేసులు ఏవీ నమోదు చేయొద్దని ఆదేశించింది. 2023లో చెన్నైలో జరిగిన ఓ కార్యక్రమంలో ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ.. "సనాతన ధర్మం' డెంగీ, మలేరియా లాంటిది. దాన్ని నిర్మూలించాలి' అంటూ వ్యాఖ్యానించారు. దీంతో స్టాలిన్ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేగాయి. ఈ వ్యాఖ్యలపై పలువురు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అయితే, ఉదయనిధి మాత్రం తన వ్యాఖ్యలకు కట్టుబడే ఉన్నానని.. ఈ విషయంలో క్షమాపణలు చెప్పేదే లేదని తెగేసి చెప్పారు.

# ప్రేమను నిరాకరించడంతో చొప్పదండిలో ప్రేమికుల ఆత్మహత్య



**కరీంనగర్,మార్చి6( వెలుతురు):**
ప్రేమికులు ఆత్మహత్య చేసుకున్న సంఘటన నగరంలోని చొప్పదండి మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు, బంధువుల వివరాల ప్రకారం..చొప్పదండి మండలం చిట్యాలపల్లికి చెందిన కొండపర్తి అరుణ్ కుమార్ (24), అదే మండలం భూపాలపట్నంకు చెందిన నాంపెల్లి అలేఖ్య (22) గత కొంత కాలంగా ప్రేమించుకుంటున్నారు. దగ్గరి బంధువులు కూడా అయిన వీరు అలేఖ్య తల్లి దండ్రులకు తమ ప్రేమ విషయాన్ని తెలిపారు. అయితే అలేఖ్య తల్లిదండ్రులు కొంత కాలం క్రితం అరుణ్ ఇంటికి వెళ్లి మీ అబ్బాయికి మా అమ్మాయిని ఇస్తామని ఆయన తల్లి దండ్రులను అడిగారు. అరుణ్ తల్లిదండ్రులు ఇప్పుడే పెండ్లి చేయమని చెప్పారు. అప్పటి నుంచి ఈ రెండు కుటుంబాలు కాస్త దూరంగా ఉంటున్నాయి. ఈ మధ్య అలేఖ్యకు వేరే సంబంధం చూసి పెండ్లి నిశ్చయం చేశారు. ఈ నేపథ్యంలో ఇద్దరు ప్రేమికులు మనస్థాపానికి గురయ్యారు. బుధవారం కాలేజీకి వెళ్లి సర్టిఫికెట్లు తెచ్చుకుంటానని భూపాలపట్నం నుంచి అలేఖ్య కరీంనగర్‌కు వచ్చి కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ల్యాబ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న అరుణ్ వద్దకు వెళ్లింది. అక్కడి నుంచి ఇద్దరు కలిసి స్థానిక వావిలాలపల్లిలో అరుణ్ అద్దె గదికి వెళ్లి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారని కరీంనగర్ త్రీ టౌన్ సీఐ తెలిపారు. అరుణ్ తండ్రి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వివరించారు.

# కమలం అంటే పువ్వు కాదు... వైల్డ్ ఫైరేనా

**ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు చేదు అనుభవం**

**హైదరాబాద్, మార్చి 6, ( వెలుతురు)**
తెలుగు రాష్ట్రాల్లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలు చాలా విషయాలను చెబుతున్నాయి. ముఖ్యంగా తెలంగాణ జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లు స్పష్టమైన సిగ్నల్స్ అన్ని పార్టీలకు పంపించారు. ఇక్కడ మూడు స్థానాలకు ఎన్నికలు జరిగితే రెండింటిని బీజేపీ గెలుచుకుంది. ఇది అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి డేంజర్ బెల్స్ లాంటి ఫలితాలు. అందుకే కాంగ్రెస్ పార్టీ ముఖ్యంగా రేవంత్ రెడ్డి మేల్కోవాల్సిన టైం వచ్చిందని అంటున్నారు విశ్లేషకులు.తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతోంది. ఎన్నికల్లో కాంగ్రెస్ ఆరు ప్రధానమైన గ్యారంటీలు ప్రజలకు ఇచ్చింది. వాటిని అమలు చేయడంలో తడబడుతోంది. అదే ఇప్పుడు వచ్చిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై స్పష్టంగా కనిపించింది. మహిళలకు ఉచిత బస్ హామీ ఒక్కటి తప్ప వేరే పథకాలు ఏవీ కూడా ప్రజలకు సరిగా అందడం లేదన్నది వినిపిస్తున్న మాట. అందుకే తాము ప్రజల్లోకి వెళ్లలేకపోతున్నామని కాంగ్రెస్ నేతలే అంటున్నారు. వాటిని రూఢీ చేశాయని ఎమ్మెల్సీ ఎన్నికలు అనేది వారి అభిప్రాయం. అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడానికి ఆపసోపాలు పడుతోంది. వచ్చిన రోజే మహిళలకు ఫ్రీ బస్ పథకాన్ని అమలు చేసింది. తర్వాత ఆరోగ్య శ్రీలో రోగాల సంఖ్యతోపాటు అందులో కవర్ అయ్యే సొమ్మును కూడా పెంచింది. అక్కడికి ఏడాది తర్వాత రైతు రుణమాఫీ అమలులోకి తీసుకొచ్చింది. ఇప్పుడు రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, మిగతా పథకాలు అమలుపరిచేందుకు ప్రయత్నాలు చేస్తోంది. భారీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఖాళీ ఖజానా చూసి నివ్వెరపోయిందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఆర్థిక స్థితిగతులు తెలియకుండా హామీలు ఇవ్వడం ఏంటనే విమర్శ కూడా ఉండనే ఉంది. అందుకే ప్రజలు కాంగ్రెస్ పాలన పట్ల సంతృప్తికరంగా లేరని అంటున్నారు. అదే ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్‌లో స్పష్టమైంది. ప్రజల్లో ఉన్న కాస్త అసంతృప్తిని మరింతగా మండేలా ప్రతిపక్షాల ప్రచారం చేసిందని చెప్పాలి. ఓవైపు బీఆర్ఎస్, మరోవైపు బీజేపీ చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైంది. కాంగ్రెస్ డీఎన్ఏలో ఉన్న కుమ్ములాటలు ఇక్కడ కూడా సర్వసాధారణైపోయాయి. బయటకు అందరూ ఒక్కటిగా ఉన్నట్టే కనిపిస్తున్నప్పటికీ లుకలుకలు మాత్రం లోచెదలా పార్టీని, ప్రభుత్వాన్ని బలహీనపరుస్తున్నాయన్నది నిజం. ఎన్నికల తర్వాత పార్టీ బలోపేతానికి కానీ, ప్రభుత్వంపై వస్తున్న విమర్శలను తిప్పి కొట్టే ప్రతి వ్యూహం కాంగ్రెస్‌కు లేకుండా పోయింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఆ పార్టీకి ముగ్గురు ఇన్‌ఛార్జ్‌లు మారారు. కానీ పార్టీలో మాత్రం ఎలాంటి మార్పు రాలేదు. ప్రత్యర్థులు దూసుకొస్తుంటే కాంగ్రెస్ నేతలు మాత్రం తమపై తాము కత్తులు దూసుకుంటున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడిపోవడానికి ఇది కూడా ఓ కారణం. అన్నింటి కంటే ముఖ్యం మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసింది ఏదో తాయిళాలకు ఆశపడి వాళ్లు కాదు. అక్షరాస్యులు. అందరి కంటే ప్రభుత్వంపై వీరు పెట్టుకున్న ఆశలే ఎక్కువ. నిరుద్యోగ భృతి, ఉద్యోగ క్యాలెండర్ వంటి హామీలు పట్టభద్రులకు ఇచ్చింది కాంగ్రెస్, ఉపాధ్యాయులకు కూడా చాలా హామీలు ఇచ్చింది. ఏ హామీని కూడా నిలబెట్టుకోలేకపోయింది. ఇలాంటి చేదు ఫలితాలకు ఇవి కూడా మరో కారణం. అందుకే వీరు పంపించిన సిగ్నల్స్ కాంగ్రెస్ ప్రభుత్వానికి మేల్కొలుపు అంటూ విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ సర్కారు ఉన్నప్పుడు పట్టభద్రుల స్థానానికి ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయి. అప్పట్లో వైసీపీ అభ్యర్థి ఓడిపోయారు. ఆ స్థానంలో టీడీపీ అభ్యర్థి విజయం సాధించారు. దీనిపై అప్పటి అధికార పార్టీ నేతలు మాట్లాడుతూ.... వాళ్లు తమ ఓటర్లు కారని అందుకే ఓడిపోయామన్నారు. తమ ప్రభుత్వం నుంచి లబ్ధి పొందిన వాళ్లు మాత్రమే వేరే ఉన్నారని వాళ్లే వచ్చే ఎన్నికల్లో తమకు ఓట్లు వేస్తారని భ్రమ పడ్డారు. కానీ డిగ్రీ చేసిన వాళ్లు మరికొందర్ని ఇన్‌ఫ్లూయెన్స్ చేస్తారని, వారి ఫ్యామిలీ మెంబర్స్ కూడా పథకాలు అందుకున్న వాళ్లే అన్న సంగతి మర్చిపోయారు. ఇదే వారి ఓటమికి మొదటి అడుగు వేసేలా చేసింది. ఇప్పటి వరకు ప్రభుత్వంలో, పార్టీలో రేవంత్ రెడ్డి ఏం చెబితే అది జరిగింది. మొత్తం తానే ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారు. ఇప్పుడు ఈ ఓటమి ఆయన అధికారాలకు కత్తెర వేసే ఛాన్స్ లేకపోలేదనే వాదన ఉంది. ఆయనకు బయట శత్రువులు కంటే లోపల అంటే పార్టీలో ఉన్న ప్రత్యర్థులే ఎక్కువగా ఉన్నారు. అది ఆయన కెరీర్‌ను ప్రమాదంలోకి నెట్టేస్తుందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే రేవంత్‌పై అధిష్ఠానానికి నమ్మకాలు సన్నగిల్లుతున్నాయనే ప్రచారం నడుస్తోంది. అపాయింట్‌మెంట్‌లు కూడా దొరకడం లేదనే మాటలు కూడా వినిపించాయి. తెలంగాణలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలను విశ్లేషించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. తప్పులు జరగడం సహజమని వాటిని తెలుసుకొని సరి చేసుకొని ముందడుగు వేయడమే అసలైన నాయకత్వ పటిమకు నిదర్శనమని అంటున్నారు. ఓవైపు కాంగ్రెస్‌పై ప్రజల్లో అసంతృప్తి పెరగడమే కాకుండా బీజేపీ పట్ల ఆదరణ పెరుగుతోందనే భావన బలపడటం ప్రభుత్వానికి మంచిది కాదని కాంగ్రెస్ నేతలు అభిప్రాయపడుతున్నారు. బీజేపీని లైట్ తీసుకుంటే అసలకే ఎసరు వస్తుందని హెచ్చరిస్తున్నారు.



# వ్యూహాల్లో కిషన్... మండలి ఎన్నికల్లో స్వీప్...

**హైదరాబాద్, మార్చి 6, ( వెలుతురు)**
ఎవరైనా గట్టిగా కొడతారు.. లేకపోతే గురి చూసి కొడతారు.. ఈయనేంట్రా పద్ధతిగా అంటు కట్టినట్లుగా కొట్టాడు" అని ఓ సినిమాలో డైలాగ్ ఉంటుంది. ఇది ప్రస్తుత తెలంగాణ రాజకీయాలలో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి సరిగ్గా సరిపోతుంది. తెలంగాణలో జరిగిన మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు బీజేపీ గెల్చుకుంది. అభ్యర్థుల ఎంపిక నుంచి.. పోలింగ్ లో ఓట్లు వేయించుకునే వ్యూహం వరకూ తనదైన వ్యూహాలతో నడిపించిన కిషన్ రెడ్డి సైలెంట్ గా కాంగ్రెస్ పార్టీని చావు దెబ్బకొట్టారు. అధికారంలో ఉన్న పార్టీ నుంచి పట్టభద్రుల ఎమ్మెల్సీని గెలుచుకోవడం అంటే చిన్న విషయం కాదు. కానీ ఉత్తర తెలంగాణలోని నాలుగు జిల్లాల్లో బీజేపీని బలోపేతం చేయడమే కాదు... సానుభూతి పరుల్ని ఓటర్లుగా మార్చే వ్యూహంలో కిషన్ రెడ్డి తనదైన నాయకత్వాన్ని చూపించారు. తెలంగాణలో బీజేపీకి ప్రజల మద్దతు పూర్తి స్థాయిలో లభిస్తోందని దాన్ని ఓట్లుగా మార్చుకునే మెకానిజాన్ని కిషన్ రెడ్డి ఓ ప్లాన్ ప్రకారం ఏర్పాటు చేసుకుంటూ పోయారు. ఎమ్మెల్సీ ఎన్నికలు వస్తాయని తెలిసిన వెంటనే.. కార్యాచరణ ప్రారంభించారు. పట్టభద్రుల నియోజకవర్గం నాలుగు ఉత్తర తెలంగాణ ఉమ్మడి జిల్లాల్లో ఉంటుంది. అంటే టీచర్స్ నియోజవర్గాలు రెండింటిని కలుపుకుంటే 13 జిల్లా, 42 అసెంబ్లీ స్థానాలు, 270 మండలాలు, ఆరు లోక్ సభ నియోజకవర్గాల పరిధిలో ఈ ఎన్నికలు జరిగాయి. అన్ని చోట్లా ప్రతి గ్రాడ్యుయేట్, టీచర్ ఓటర్‌ను చేరేలా పకడ్బందీ ప్రచార ప్రణాళికను .. ప్రతి ఒక్క ఓటర్‌ను మూడు, నాలుగు సార్లు కలిసేలా ఓ వ్యవస్థను ఏర్పాటు చేసి కిషన్ రెడ్డి ప్రచారం చేశారు. ఈ వ్యూహాన్ని కాంగ్రెస్ అర్థం చేసుకోలేకపోయింది.. ఛేదించలేకపోయిందని.. ఫలితాలను బట్టి అర్థమవుతోంది. టీచర్స్ నియోజకవర్గంలో తొలి ప్రాధాన్యత ఓట్లతోనే కొమురయ్య గెలిచారు. పట్టబద్రుల నియోజకవర్గంలో అత్యంత హోరాహోరీగా జరిగినా ఓట్లు చీల్చే వ్యూహాలను కాంగ్రెస్ పార్టీ పాటించినా బీజేపీ విజయాన్ని ఆపలేకపోయారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు మరోసారి తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన కిషన్ రెడ్డికి .. ఆ ఎన్నికలను ఎదుర్కొనే విషయంలో సమయం సరిపోలేదు. ఓ వైపు కేంద్ర మంత్రిగా ఈశాన్య రాష్ట్రాల గురించి పట్టించుకుంటూనే తెలంగాణలో ఎన్నికలు ఎదుర్కోవాల్సి వచ్చింది. అయినప్పటికీ.. పార్టీ ఒక్క అసెంబ్లీ స్థానం నుంచి ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు చేరింది. ఓటు బ్యాంక్ 14 శాతానికి చేరింది. అంతకు ముందు ఈ ఓటు బ్యాంక్ ఆరు శాతం వరకే ఉండేది. ఈ ఉత్సాహంతో కిషన్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికలపై గురి పెట్టారు. ఐదు నెలల్లోనే పార్టీని ఆయన బలోపేతం చేశారు. మోదీ చరిష్మాను ఉపయోగించుకుని .. లోక్ సభ ఎన్నికల్లో గరిష్టంగా సీట్లు తీసుకురావడంలో సక్సెస్ అయ్యారు. ఎనిమిది పార్లమెంట్ సీట్లలో బీజేపీ తిరుగులేని విజయం సాధించింది. రెండు, మూడు చోట్ల మినహా అన్ని చోట్ల రెండో స్థానంలో నిలిచింది. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఓటు బ్యాంక్ 35 శాతానికి పెరిగింది. అంటే అధికార కాంగ్రెస్ పార్టీతో సమానంగా ఉంది. లోక్ సభ ఎన్నికల్లో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా వచ్చిన మెజార్టీలు చూస్తే.. 40 స్థానాల్లో బీజేపీ ఆధిక్యం



లభించింది. ఆ తర్వాత ఇక వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం లేకుండా పోయింది. భారతీయ జనతా పార్టీలో కింది స్థాయి నుంచి ఎదిగిన నేత కిషన్ రెడ్డి. ఆయనకు పార్టీ భావజాలంపై, విధానాలపై పూర్తి స్థాయిలో అవగాహన ఉంటుంది. ఏ మాత్రం పార్టీ లైన్ దాటరు. ఇప్పటి వరకూ ఆయన వివాదాస్పదంగా చేసిన ఒక్క ప్రకటన ఉండదు. అలాగని పార్టీ విధానాలను బలంగా చెప్పలేదన్న అభిప్రాయం కూడా ఉండదు. బీజేపీ ఐడియాలజీని ఎంత బలంగా చెబుతారంటే..ఆయన మాటల్ని ఎవరూ వివాదాస్పదం చేయలేరు. అలాంటి రాజకీయంతోనే బీజేపీని బలోపేతం చేస్తూ వస్తున్నారు. ఇతర నేతలపై పరుషంగా మాట్లాడితేనో.. తిట్లందుకుంటేనో వార్తల్లో ఉంటామని.. దాని వల్ల పార్టీకి నష్టం జరుగుతుంది. అందుకే ఎప్పుడు అలాంటి రాజకీయం చేయరు. కానీ రాజకీయంగా ఎప్పుడూ పార్టీ విధానాలు, భావజాలం విషయంలో రాజీపడరు. తెలంగాణ బీజేపీకి అలాంటి పునాదులు వేసిన కిషన్ రెడ్డి .. ఇప్పుడు విజయాల పరంపరంలోనూ కీలక పాత్ర పోషిస్తున్నారు. తెలంగాణలో పార్టీని బలోపేతం చేయడంలో కిషన్ రెడ్డి స్టైల్ ను జాతీయ నాయకత్వాన్ని కూడా ఆకర్షించింది. అందుకే పార్టీ పరంగా అయినా పాలన పరంగా అయినా కీలకమైన బాధ్యతల్ని అప్పగిస్తూ వస్తున్నారు. మొదటగా కేంద్ర సహాయ మంత్రిగా ప్రమాణ చేశారు కానీ కొద్ది కాలానికే ఆయనకు కేబినెట్ మంత్రిగా ప్రమోషన్ లభించింది. ఐదుగురు సహాయ మంత్రులు కిషన్ రెడ్డి శాఖలను చూసేందుకు ఉండేవారు. వెంటనే మరోసారి మోదీ కేబినెట్ లో చోటు దక్కించుకున్నారు. కిషన్ రెడ్డి పనితీరుపై నమ్మకంతోనే కేంద్రమంత్రిగా ఉంటూనే తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా కూడా కొనసాగించారు. మామూలుగా అయితే కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే.. పార్టీ పరమైన బాధ్యతల నుంచి విముక్తి చేస్తారు. రెండింటికి న్యాయం చేయలేరని అనుకుంటారు. కానీ కిషన్ రెడ్డి పనితీరుపై కేంద్ర పెద్దలకు ఉన్న నమ్మకం వల్ల ఆయనను కొనసాగించారు. గతంలో అమిత్ షా మాత్రమే జాతీయ అధ్యక్షుడిగా, కేంద్ర మంత్రిగా కొనసాగారు. ప్రధాని మోదీతో కలిసి కింది స్థాయి నుంచి కలిసి పని చేశారు కిషన్ రెడ్డి. ఆయన నిజాయితీ, కష్టపడే తర్వాత మోదీకి బాగా తెలుసు. జాతీయ నాయకత్వం మద్దతుతో కిషన్ రెడ్డి తెలంగాణలో బీజేపీని బలోపేతం చేస్తున్నారు. కిషన్ రెడ్డి దశాబ్దాల రాజకీయంలో అధికారంలో పదవులు చేపట్టింది చాలా తక్కువ. పార్టీ కార్యకర్త, పార్టీ నేతగానే ఎక్కువగా పని చేస్తూ వచ్చారు. తెలంగాణలో పార్టీ బలోపేతం వెనుక కిషన్ రెడ్డి వేసిన పునాదులే కీలకం. ఇప్పుడు ఆయనే తెలంగాణలో బీజేపీని అజేయశక్తిగా మారుస్తున్నారు. ఇప్పటికిప్పుడు అసెంబ్లీ ఎన్నికలు జరిగితే.. బీజేపీదే విజయం అన్నంతగా తెచ్చారు. ఇప్పుడు బీజేపీ ఎదురుచూస్తోంది.. పోరాడుతోంది.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విజయం కోసమే. ఈ విజయం వెనుక కిషన్ రెడ్డి ముద్ర చాలా బలంగా కనిపిస్తుంది. అందులో సందేహం ఉండదు.

**మొదటి నుంచి కనిపించిన పోటీ**

భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించింది. ఉత్తర తెలంగాణ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించారు. రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపుతో అంజిరెడ్డి విజయం ఖరారైంది. అంజిరెడ్డికి 78,635 ఓట్లు రాగా.. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి 73,644 ఓట్లు వచ్చాయి. బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు 63,404 ఓట్లు పడ్డాయి. అంజిరెడ్డి విజయం ఖరారు కావడంతో కౌంటింగ్ హాలు నుంచి నరేందర్ రెడ్డి వెళ్లిపోయారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి చివరి వరకూ గట్టిగా పోరాడారు. కౌంటింగ్ ఉత్కంఠగా సాగింది. మొదట్లో అంజిరెడ్డి ముందంజలో ఉన్నారు. కొన్ని రౌండ్లలో కాంగ్రెస్ అభ్యర్థికి మెజార్టీ ఓట్లు వచ్చాయి. తర్వాత మళ్లీ అంజిరెడ్డి ముందుకు వచ్చారు.బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ కూడా బలమైన పోటీ ఇచ్చారు. నామినేషన్లు పూర్తయ్యే నాటికి కాంగ్రెస్, బీజేపీ క్యాండిడేట్ల మధ్యే పోటీ ఉంటుందని అనుకున్నా.. ప్రసన్న హరికృష్ణ అనూహ్యంగా మిగతా ఇద్దరు క్యాండిడేట్లకు ప్రధాన ప్రత్యర్థిగా మారారు. రాష్ట్రంలో బీసీ నినాదం బలపడుతుండడం, చివరి రెండు రోజుల్లో బీఆర్ఎస్ లీడర్లు హరికృష్ణ కోసం పని చేయడంతో రేసులోకి వచ్చారు. నిజానికి ప్రసన్న హరికృష్ణ కాంగ్రెస్ తరపున పోటీ చేసేందుకు ప్రయత్నించినా అవకాశం రాలేదు. ఆ తర్వాత బీఆర్ఎస్ తరపున పోటీ చేయాలని కూడా ప్లాన్ చేశారు. అది కూడా వర్కౌట్ కాలేదు. దీంతో బీఎస్పీ తరపున బరిలోకి దిగారు. కాంపిటీటివ్ బుక్స్ రచయితగా పేరున్న వ్యక్తి కావడంతో.. గ్రాడ్యుయేట్లకు అందులోనూ ప్రధానంగా నిరుద్యోగులకు ఆయన బాగా కనెక్ట్ అయ్యారు. చివరి నిమిషంలో బీఆర్ఎస్ పరోక్ష మద్దతు కూడా కలిసొచ్చినట్లయింది. కానీ ఆయన మూడో స్థానానికే పరిమితమయ్యారు. విజయం సాధించిన బీజేపీ విస్తృతంగా ప్రచారం చేసింది. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌తో పాటు ముగ్గురు ఎంపీలు, ఏడుగురు ఎమ్మెల్యేలు చేసిన ప్రచారం చేశారు. ఉత్తర తెలంగాణలో పెరిగిన బలం, నిరుద్యోగులు, ఉద్యోగుల్లో బీజేపీ పట్ల సానుకూల ధోరణి ఆ పార్టీ అభ్యర్థి విజయానికి దోహదపడ్డాయి

# శాంతి భద్రతల పరిరక్షణ, సమాజ సేవ పోలీసుల ప్రధాన విధి

**కాకినాడ మార్చి6( వెలుతురు):**
శాంతి భద్రతల పరిరక్షణ, సమాజ సేవ పోలిస్ వారి ప్రధాన విధి అని కాకినాడ జిల్లా ఎస్ పి జి. బిందుమాధవ్ ఉద్ఘాటించారు. జిల్లా సాయుధ దళాల వార్షిక మొబలైజేషన్ కార్యక్రమం ముగింపు కార్యక్రమంలో ఎస్.పి. జి.బిందుమాధవ్ పాల్గొన్నారు. కాకినాడ జిల్లా సాయుధ దళాల వార్షిక మొబలైజేషన్ కార్యక్రమం ఫిబ్రవరి 15న ప్రారంభమై బుధవారం ఉదయం కాకినాడ జిల్లా పోలీస్ గ్రౌండ్ నందు పరేడ్ తో ముగిసాయి. శాంతి భద్రతల రక్షణ లోను, అసాంఘిక శక్తుల కార్యకలాపాలను అణిచి వేయడములో ఆర్మడ్ రిజర్వు పోలీసుల కృషి, సహకారం ఎంతో ఉందని తెలిపారు. జిల్లా సాయుధ దళాలు ముగింపు పరేడ్ లో మంచి ప్రతిభ ప్రదర్శించారని



సిబ్బందిని అభినందించారు. గత రెండు వారాలుగా జరిగిన వార్షిక మొబలైజేషన్ కార్యక్రమంలో సిబ్బంది శారీరిక దృఢత్వం, ఆయుధాలతో డ్రిల్లు, ఫైరింగ్ లోను, మాబ్ ఆపరేషన్ లోను మంచి శిక్షణ పొందారని, మనమంతా శాంతి భద్రతల పరిరక్షణ కు కృషి చేయాలని, అందరూ మంచి ఆరోగ్యముతో ఉండటానికి ప్రతి రోజు వ్యాయామం చేయాలని ఆకాంక్షించారు.

# విద్యార్థుల ఆత్మహత్యలు బాధాకరం

- ఘటనలపై పూర్తిస్థాయి విచారణ : మంత్రి నారా లోకేశ్



**అమరావతి,మార్చి6( వెలుతురు):**
విద్యాసంస్థల్లో పిల్లలు ఆత్మహత్యలు చేసుకోవడం బాధాకరమని మంత్రి లోకేశ్ అన్నారు కళాశాల విద్యార్థుల ఆత్మహత్యలపై శాసన మండలిలో వైసీపీ ఎమ్మెల్సీలు ప్రశ్నించారు. వారి ప్రశ్నలకు మంత్రి నారా లోకేష్ సమాధానం ఇచ్చారు. పలు సమస్యలతో పిల్లలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని చెప్పారు. ర్యాగింగ్, ఒత్తిడి, ఫీజుల చెల్లింపు వల్ల ఎక్కువగా పిల్లలు ఆత్మహత్యలకు కారణాలవుతున్నాయన్నారు. పాఠశాల విద్యలోనూ మానసికంగా వేధిస్తున్నారనే అంశాలు వెలుగులోకి వస్తున్నాయని చెప్పారు. ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి నారా లోకేష్ తెలిపారు. స్కూళ్లలో ప్రత్యేకంగా కౌన్సెలింగ్ చేసేందుకు చర్యలు తీసుకున్నామని నారా లోకేష్ అన్నారు. పిల్లల్లో విద్యాపరంగా ఒత్తిడి తగ్గించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. ఇంటర్మీడియట్ బోర్డులో సంస్కరణలు అవసరమని పేర్కొన్నారు. ఒక విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నా ప్రభుత్వం చాలా సీరియస్‌గా భావిస్తుందని పేర్కొన్నారు. ఆత్మహత్యలపై నివారణ చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలపైనా ఉందని చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలకు 12 లక్షల మంది పిల్లలు దూరమయ్యారని అన్నారు. చాలా మంది ప్రైవేటు విద్యా సంస్థలవైపు వెళ్తున్నారని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు, టీచింగ్ స్టాఫ్ పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

# గాయనిని పెళ్లాడిన ఎంపీ తేజస్వీ సూర్య



**న్యూఢిల్లీ,మార్చి6( వెలుతురు):**
దేశంలోనే అత్యంత పిన్న వయస్సు ఎంపీల్లో ఒకరిగా గుర్తింపు పొందిన తేజస్వి సూర్య ఓ ఇంటివాడు అయ్యాడు. చెన్నైకి చెందిన ప్రముఖ గాయని, శాస్త్రీయ సంగీతం, భరతనాట్య కళాకారిణి అయిన శివశ్రీ స్కంద ప్రసాద్‌ను మను వాడారు. వీరి వివాహం బెంగళూరులో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకకు పలువురు కేంద్ర మంత్రులు, ఎంపీలు, బీజేపీ నేతలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఈ ఫొటోలు చూసిన నెటిజన్లు, పలువురు నేతలు కొత్త జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. శివశ్రీ శాస్త్ర యూనివర్సిటీ నుంచి బయో ఇంజినీరింగ్ పూర్తి చేశారు. మద్రాస్ యూనివర్సిటీ నుంచి భరతనాట్యంలో ఎంఏ, మద్రాస్ సంస్కృత కాలేజీలో సంస్కృతంలో ఎంఏ పట్టా పుచ్చుకున్నారు. పొన్నియిన్ సెల్వన్ పార్ట్ -2లో కన్నడ వర్షన్‌లో శివశ్రీ ఓ పాట ఆలపించారు. ఆమె యూట్యూబ్ చానెల్‌కు 2 లక్షల మందికిపైగా సబ్‌స్క్రైబర్స్ ఉన్నారు.

# అంతుచిక్కని వ్యాధితో 13 మంది మృతి

**ఛత్తీస్‌గఢ్,మార్చి6( వెలుతురు):**
రాష్ట్రంలోఅంతుచిక్కని వ్యాధి కారణంగా సుక్మా జిల్లాలోని ఓ మారుమూల గ్రామంలో నెల రోజుల వ్యవధిలోనే 13 మంది ప్రాణాలు కోల్పోయారు. అప్రమత్తమైన అధికారులు గ్రామంలోని 80 మంది బ్లడ్ శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపారు. ఒడిశా సరిహద్దుకు సమీపంలో ఉన్న చిన్న గ్రామం ధనికొర్తలో ఈ ఘటన వెలుగు చూసింది. గ్రామంలో దాదాపు ప్రతి ఇల్లూ ఈ వ్యాధికి ప్రభావితమైంది. ఈవ్యాధి కారణంగా ఇప్పటి వరకూ 13మంది ప్రాణాలు కోల్పోయారు. వీరి మరణానికి ఖచ్చితమైన కారణం మాత్రం తెలియరాలేదు. బాధితులంతా వారి మరణానికి ముందు తీవ్రమైన ఛాతీ నొప్పి, ని రంతర దగ్గుతో బాధపడినట్లు తెలిసింది. అప్రమత్తమైన ఆరోగ్య శాఖ అధికారులు ఆ గ్రామానికి చేరుకొని పరిసరాలను పరిశీలించారు. గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి స్థానికులకు పరీక్షలు నిర్వహిస్తున్నారు. 80మంది స్థానికుల బ్లడ్ శాంపిల్స్‌ను సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపారు. ఈ అంతుచిక్కని వ్యాధితో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. అయితే సుక్మా చీఫ్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కపిల్ దేవ్ కశ్మప్ మాత్రం.. ఈ మధ్య కాలంలో ఐదు మరణాలే నమోదైనట్లు చెప్పారు. వృద్ధాప్య సంబంధిత కారణాలతో జిల్లా ఆసుపత్రిలో ముగ్గురు వ్యక్తులు మరణించినట్లు తెలిపారు. మరో ఇద్దరి మరణాలకు గల కారణాలపై దర్యాప్తు జరుగుతోందని పేర్కొన్నారు.

# రెచ్చగొట్టే చర్యలను ఖండిస్తున్నాం : భారత్

**న్యూఢిల్లీ,మార్చి6( వెలుతురు):**
భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ లండన్ పర్యటనలో భారీ భద్రతా వైఫల్యం చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఆయనపై ఖలిస్థానీ సానుభూతిపరులు దాడికి యత్నించడం కలకలం రేపుతోంది. ఈ అంశంపై భారత్ తాజాగా స్పందించింది. భద్రతాలోపంపై విదేశాంగ శాఖ ఆగ్రహం వ్యక్తం చేసింది. రెచ్చగొట్టే చర్యలను ఖండిస్తూ.. గురువారం ఓ ప్రకటన విడుదల చేసింది. 'విదేశాంగ మంత్రి జైశంకర్ యూకే పర్యటనలో చోటు చేసుకున్న భద్రతా ఉల్లంఘన ఫుటేజీని మేం చూశాము. వేర్పాటువాదులు, తీవ్రవాదుల రెచ్చగొట్టే చర్యలను, ప్రజాస్వామ్య స్వేచ్ఛ దుర్వినియోగం కావడాన్ని మేం త్రీవంగా ఖండిస్తున్నాము. ఇలాంటి సందర్భాల్లో ఆతిథ్య దేశం వారి దౌత్యపరమైన బాధ్యతలను పూర్తిగా నెరవేర్చాలి. ఈ విషయంలో తగిన చర్యలు తీసుకుంటుందని మేం ఆశిస్తున్నాం' అని ప్రకటనలో పేర్కొంది. కాగా, జై శంకర్ ఈనెల 4న యూకే పర్యటకు వెళ్లిన విషయం తెలిసిందే. ఐదు రోజుల పర్యటనలో భాగంగా 9వ తేదీ వరకూ అక్కడే ఉండనున్నారు. ఈ నేపథ్యంలో పలు సమావేశాలకు హాజరవుతున్నారు. బుధవారం రాత్రి లండన్‌లోని ఛాఠమ్ హౌస్ లో నిర్వహించిన అధికారిక సమావేశాలకు హాజరయ్యారు. ఈ సమావేశాలు ముగించుకొని బయటకు వచ్చిన సమయంలో కొందరు ఖలిస్థానీ అనుకూల వ్యక్తులు దుశ్చర్యకు పాల్పడ్డారు. ఖలిస్థానీ జెండాలను ప్రదర్శిస్తూ భారత్, కేంద్ర మంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆ గుంపులోని ఓ వ్యక్తి భారత జెండాను చేత పట్టి మంత్రి కారుకు అత్యంత సమీపంలోకి దూసుకొచ్చాడు. జాతీయ జెండాను అవమానించేలా ప్రవర్తించాడు. అప్రమత్తమైన లండన్ పోలీసులు వారిని అడ్డుకున్నారు. కారువైపు దూసుకొచ్చిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

# వివేకా హత్య కేసులో మరో సాక్షి మృతి





**కడప, మార్చి 6, ( వెలుతురు)**
వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో మరో ప్రధాన సాక్షి చనిపోయారు. వివేకా ఇంటి వాచ్‌మెన్ రంగన్నఅనారోగ్యంతో బాధపడుతూ కడప రిమ్స్ ఆస్పత్రిలో చనిపోయారు. వివేకానందరెడ్డి హత్య జరిగినప్పుడు రంగన్న ఇంటి వాచ్ మెన్ గా ఉన్నారు. ఈ కేసులో పలుమార్లు రంగన్నను సీబీఐ అధికారులు ప్రశ్నించి స్టేట్ మెంట్ నమోదు చేశారు. వివేకా ఇంటి వాచ్ మెన్ రంగన్నను మొదట ఎవరూ పట్టించుకోలేదు కానీ..సీబీఐకి ఆయన ఇచ్చిన వాంగ్మూలం మాత్రం సంచలనం సృష్టించింది. ఎర్రగంగిరెడ్డి, ఉమా శంకర్ రెడ్డి, సునీల్ యాదవ్, దస్తగిరి కలిసి వివేకను హత్య చేశారని 164 స్టేట్‌మెంట్‌లో రంగన్న చెప్పారు. ఏ 1 నిందితుడు దస్తగిరి అప్రూవర్‌గా మారాడు. ఇదే కేసులో నిందితుడుగా ఉన్న కల్లూరు గంగాధర రెడ్డి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. శ్రీనివాసరెడ్డి మరో అనుమానిత్ను కూడా అనుమానాస్పదంగా చనిపోయారు. మృతదేహానికి కుట్లు వేసిన..వేయించిన వైద్యులు ఈసీ గంగిరెడ్డి, వైఎస్ అభిషేక్ రెడ్డి కూడా చనిపోయారు. ఇప్పుడు రంగన్న కూడా చనిపోవడంతో సాక్షులంతా వరుసగా చనిపోతున్నారన్న అభిప్రాయం ఏర్పడుతోంది. వివేకా హత్య కేసులో ప్రత్యక్ష సాక్షి కావడం వల్ల ఆయనకు 1o1 భద్రత కల్పించారు. కీలక సాక్షులంతా చనిపోతున్నా..కేసుల్లో మాత్రం అడుగు ముందుకు పడటం లేదని ఆరు నెలల్లో కేసు విచారణ పూర్తి చేయాలని వైఎస్ సునీత ఇటీవల తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేశారు. సునీత దాఖలు చేసిన పిటిషన్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో కూడిన ప్రత్యేక ధర్మాసనం విచారణ చేపట్టే అవకాశాలు ఉన్నాయి. ఈ కేసు సీబీఐ కోర్టుకు బదిలీ అయి రెండేళ్లయినా విచారణ ప్రారంభంకాలేదని . అందువల్ల 6 నెలల్లో విచారణ పూర్తయ్యేలా ఆదేశాలివ్వాలంటూ సునీతారెడ్డి పిటిషన్లో కోరారు. ఈ కేసు విచారణ జరగకుండా నిందితులు ప్రయత్నిస్తున్నారని పిటిషనర్ తరపు న్యాయవాది ఎస్.గౌతం వాదనలు వినిపించారు. ప్రస్తుతం ఇంకా కోర్టు నుంచి కాగితాలు తీసుకునే దశలోనే ఉన్నారని సునీత వాదిస్తున్నారు. దాదాపు 13 లక్షల ఫైళ్లు ఉండగా అందులో 13,000లు కూడా తెరవలేదన్నారు. ఇంత ఆలస్యంగా ఉంటే కేసు విచారణ ఏళ్లు పడుతుందన్నారు. ప్రస్తుత, మాజీ ప్రజాప్రతినిధుల కేసులపై ప్రత్యేక విచారణ చేపట్టేలా చూడాలంటూ సుప్రీంకోర్టు అన్ని హైకోర్టులకు ఆదేశాలు జారీ చేసింది ప్రధాన న్యాయమూర్తితో కూడిన ప్రత్యేక ధర్మాసనం ప్రజాప్రతినిధుల కేసుల పురోగతిని పర్యవేక్షిస్తోందని ఈ పిటిషన్ కూడా ప్రత్యేక ధర్మాసనం ముందుంచాలని రిజిస్ట్రీని న్యాయమూర్తి ఆదేశించారు. త్వరలో ఈ పిటిషన్ విచారణకు రానుంది. 2019 ఎన్నికలకు ముందు పులివెందులలోని తన నివాసంలోనే వైఎస్ వివేకానందరెడ్డి దారుణ హత్యకు గురయ్యారు. మొదట ఆయనకు గుండెపోటు వచ్చిందని... రక్తపు వాంతులు చేసుకున్నారని ప్రచారం చేశారు. అయితే ఆయనను చాలా దారుణంగా నరికి చంపారని ఫోటోలు వెలుగులోకి వచ్చాయి. దాంతో తర్వాత హత్యకేసుగా మారింది. ఈ వ్యవహారంలో ఇప్పటికీ విచారణ పూర్తి కాకపోవడం .. నిందితులు ఇంకా ధైర్యంగా బయట తిరుగుతూండటం రాష్ట్రంలో చర్చనీయాంశమవుతోంది.

# అధికారుల మధ్య సమన్వయ లోపం..

## ముందుకు సాగని పనులు




**విశాఖపట్టణం, మార్చి 6, ( వెలుతురు)**
విశాఖపట్నంలో అంతర్జాతీయ విద్యా సంస్థ ఏర్పాటు కోసం వైసీపీ హయంలో భూమిని కేటాయించినా వాటిని అప్పగించ పోవడం చర్చనీయాంశంగా మారింది. విశాఖలో రూ.700కోట్ల ఖరీదు చేసే భూముల్ని అంతర్జాతీయ విద్యా సంస్థ ఏర్పాటు చేయడం కోసం వైసీపీ ప్రభుత్వం కేటాయించింది. ప్రభుత్వం నిర్ణయించిన ధరను చెల్లించినా భూములను వారికి అప్పగించ లేదు. ఈ క్రమంలో భూకేటాయింపుతో పాటు పలు అంశాలతో మరో ఫైల్ సిద్ధం చేసి సర్క్యులేషన్‌లో పెట్టడం చర్చనీయాంశంగా మారింది.వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో విశాఖపట్నంలో బెంగుళూరుకు చెందిన ఇంటర్నేషనల్ స్కూల్‌కు మధురవాడ ప్రాంతంలో భూ కేటాయింపులు జరిగాయి. సార్వత్రిక ఎన్నికలకు కొద్ది నెలల ముందు 2023 డిసెంబర్ 22న భూ యాజమాన్య హక్కులను బదలాయిస్తూ ఏపీ రెవిన్యూ శాఖ జీవో నంబర్ 606 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది.గతంలోనే ఈ భూముల్ని విక్రయించాలని భావించినా పలు కారణాలతో ప్రభుత్వం వెనకడుగు వేసింది. అప్పటికే విశాఖలో భూములను అధికార పార్టీ నేతలు కబ్జా చేస్తున్నారనే ఆరోపణలు, ప్రభుత్వ భూముల్ని కారుచౌకగా విక్రయిస్తున్నారంటూ కోర్టు కేసులు నమోదు కావడంతో నాటి ప్రభుత్వం వెనకడుగు వేసింది. ప్రభుత్వ భూముల కేటాయింపుకు సంబంధించిన విధివిధానాలకు అనుగుణంగా భూముల కేటాయింపు వ్యవహారం సాగింది. ప్రభుత్వ భూమిని విక్రయిస్తే రాజకీయంగా ఇబ్బంది అవుతుందని భావించి పాఠశాల ఏర్పాటుకు నిర్వాహకులకు యాజమాన్య హక్కుల్ని షరతులపై బదలాయించారు.వైసీపీ ప్రభుత్వ హయంలో విశాఖపట్నంను రాజధాని చేయాలని చివరి వరకు ప్రయత్నాలు జరిగాయి. రాజధాని నిర్మాణంపై వివాదాలు తలెత్తడం, న్యాయస్థానాల్లో తలెత్తిన అభ్యంతరాలు నేపథ్యంలో రాజధాని తరలింపు సాధ్యపడలేదు. విశాఖకు అన్ని హంగులు ఉండాలనే లక్ష్యంతో బెంగుళూరుకు చెందిన ప్రముఖ విద్యా సంస్థకు భూ కేటాయింపులు చేశారు. విశాఖపట్నం నగరాన్ని రాజధాని చేయాలనే లక్ష్యంలో భాగంగా ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో భూ కేటాయింపులు జరిగాయి.విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ప్రతిపాదనల మేరకు విశాఖపట్నం రూరల్ మండలంలోని మధురవాడ గ్రామంలోని సర్వే నంబర్ 427/1లో ఉన్న 11.25 ఎకరాల భూమిని బెంగుళూరుకు చెందిన ఇంటర్నేషనల్ స్కూల్‌కు చదరపు గజం రూ.65వేల చొప్పున కేటాయించాలని ప్రతిపాదించారు. 2012లో రెవిన్యూ శాఖ భూ కేటాయింపులపై ఖరారు చేసిన విధివిధానాల ఆధారంగా కలెక్టర్ ఈ ప్రతిపాదన చేశారు. జిల్లా కలెక్టర్ ప్రతిపాదన సమర్పించే సమయానికి ఆ ప్రాంతంలో భూమి మార్కెట్ ధర ఎకరా రూ. 31.46కోట్లు ఉంది.విశాఖపట్నం జిల్లా కలెక్టర్ చేసిన ప్రతిపాదనలపై 2023 డిసెంబర్ 6న ఏపీ ల్యాండ్ మేనేజ్‌మెంట్ అథారిటీ సమావేశంలో చర్చించారు. కలెక్టర్ ప్రతిపాదనల మేరకు మధురవాడలో ప్రభుత్వ భూముల యాజమాన్య హక్కుల బదలాయింపుకు షరతులతో కూడిన అమోదం లభించింది.ఇంటర్నేషనల్ స్కూల్ వ్యవస్థాపకులు, ఛైర్మన్ పేరిట విశాఖపట్నంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేసేందుకు సదరు భూమిని కేటాయించేందుకు కమిటీ అమోదం తెలిపింది. కమిటీ అమోదం తెలిపే సమయానికి మధురవాడలో ఉన్న భూమి ఖరీదు రూ.707కోట్లు ఉంటుందని ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ప్రభుత్వ భూమి కేటాయింపుకు బదులుగా విద్యాహక్కు చట్టంలో భాగంగా 25శాతం సీట్లను విద్యా హక్కు చట్టం కింద కేటాయించడంతో పాటు మరో 25శాతం స్థానికులకు కేటాయించాలని పేర్కొన్నారు. దీంతో పాటు 2012 నాటి జీవో నంబర్ 571కు అనుగుణంగా విధివిధానాలను అమలు చేయాలని పేర్కొన్నారు. ఆ తర్వాత జరిగిన ఉన్నత స్థాయి సమీక్షల్లో మధురవాడలో ఉన్న భూమిని రూ.11.25కోట్లకు ఇంటర్నేషనల్ స్కూల్‌కు ప్రభుత్వం కేటాయించింది. రూ.31.46 కోట్ల ఖరీదు చేసే ఎకరం భూమి ధరను రూ. కోటి 25లక్షలకు తగ్గించారు.దీంతో పాటు స్థానికులకు 25శాతం సీట్లు, 25శాతం విద్యా హక్కు చట్టం కోటా అమలు చేయాలని పేర్కొన్నారు.ప్రభుత్వం స్కూల్ ఏర్పాటు కోసం కేటాయించిన భూమిని ప్రభుత్వ అనుమతి లేకుండా ఇతరులకు బదలాయించడం, లీజుకు ఇవ్వడం, అద్దెకు ఇవ్వడం చేయకూడదని పేర్కొన్నారు. ప్రభుత్వం కేటాయించిన భూమిలో సహజమైన నీటి ప్రవాహాలు ఉంటే వాటికి నష్టం లేకుండా చూడాలని, కేవలం విద్యా సంస్థ ఏర్పాటుకే పరిమితం కావాలని స్పష్టం చేశారు.నిబంధనలు ఉల్లంఘించినా, కేటాయింపు మేరకు భూమిని వినియోగించక పోయినా జిల్లా కలెక్టర్‌కు భూమి కేటాయింపు రద్దు చేసే అధికారం ఉంటుందని, ప్రభుత్వ భూమిలో ఉన్న రోడ్లను కొనసాగించాలని పేర్కొన్నారు. 11ఎకరాల భూమిలో ఉన్న చెరువులు, కుంటలపై యాజమాన్య హక్కులు సంక్రమించవని, వాటిపై ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని స్పష్టం చేశారు. భూ కేటాయింపులు జరిగినా ఆ స్థలంలో స్కూల్ ఏర్పాటు చేయలేదు.భూ కేటాయింపులు జరిగిన ఆర్నెల్లలోనే ఎన్నికల్లో వైసీపీ ఓటమి పాలై కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ప్రభుత్వం చేసిన భూ బదలాయింపులో షరతులు ఇబ్బందికరంగా ఉండటంతో సదరు భూమిని కొనుగోలు చేయాలని విద్యా సంస్థ భావించింది.

దీంతో వైసీపీ ప్రభుత్వం ఇంటర్నేషనల్ స్కూల్‌కు కేటాయించిన భూముల్నివారికి అప్పగించేందుకు తాజాగా ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ ఫైల్ ప్రస్తుతం వివిధ శాఖల మధ్య నడుస్తోంది. వైసీపీ ప్రభుత్వ హయంలో ప్రభుత్వ భూములను విక్రయించడంపై టీడీపీ పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించింది. భూముల బదలాయింపు వ్యవహారంపై హైకోర్టులో పిటిషన్లు దాఖలవడంతో గత ప్రభుత్వం షరతులతో కూడిన యాజమాన్య హక్కుల బదలాయింపు మాత్రమే చేపట్టింది.మరోవైపు విశాఖపట్నం మధురవాడలో ఏపీ ప్రభుత్వం కేటాయించిన భూములకు ప్రభుత్వం నిర్ణయించిన ధరను ఇప్పటికే చెల్లించడంతో ఆ భూములు వారికి అప్పగించాలని మాత్రమే స్కూల్ యాజమాన్యం కోరిందని, ఆ మేరకు ఫైల్ పెట్టినట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. భూమి కొనుగోలు హక్కులతో పాటు ఇతర మినహాయింపులు తాము కోరలేదని ఇంటర్నేషనల్ స్కూల్ వర్గాలు తెలిపాయి. ఏపీలో అంతర్జాతీయ విద్యా సంస్థ ఏర్పాటు కోసం 2017 నుంచి ప్రతిపాదనలు నడుస్తున్నాయని 2023లో భూ కేటాయింపు జరిగిందని తెలిపారు. మరోవైపు మధురవాడ భూముల వ్యవహారంపై రెవిన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోడియా వివరణ కోరినా ఆయన స్పందించలేదు.

# ఉద్యోగులకు మరో బంపర్ ఆఫర్




**గుంటూరు, మార్చి 6, ( వెలుతురు)**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయంలో టీడీపీ కూటమి అనేక హామీలు ఇచ్చిన సంగతి తెలిసిందే. మహిళల, ఉద్యోగులు, విద్యార్థులు, రైతులు ఇలా అన్ని వర్గాల వారికి చంద్రబాబు హామీలు ప్రకటించారు. ఇక టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. ఉద్యోగుల సంక్షేమానికి కూడా పెద్దపీట వేస్తోంది. ఈ క్రమంలోనే ఏపీ వైద్య ఆరోగ్య శాఖలోని కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల విషయంలో కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. వైద్యారోగ్య శాఖలోని కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు అదనంగా 5 క్యాజువల్ లీవులు ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు త్వరలోనే అధికారిక ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు సమాచారం.మరోవైపు వైద్య ఆరోగ్య శాఖలో పనిచేసే కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఇప్పటివరకు పరిమిత క్యాజువల్ లీవ్స్ మాత్రమే అందుబాటులో ఉండేవి. దీంతో ఉద్యోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ నేపథ్యంలో తమకు క్యాజువల్ లీవ్స్ పెంచాలంటూ వైద్యారోగ్య శాఖలోని కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు గత కొంతకాలంగా ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో ఉద్యోగుల విజ్ఞప్తిని పరిశీలించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. అదనంగా వారికి ఐదు క్యాజువల్ సెలవులు ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం. దీనిపై త్వరలోనే అధికారిక ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు తెలిసింది.ఇక ప్రభుత్వ నిర్ణయంపై ఉద్యోగులు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పరిమిత సంఖ్యలో క్యాజువల్ లీవ్స్ ఉండటంతో ఇంతకాలం అనేక ఇబ్బందులు పడ్డామని.. ఇప్పుడు అదనంగా ఐదు రోజులు క్యాజువల్ లీవ్స్ ఇవ్వాలనే నిర్ణయంతో తమకు ఎంతో ఉపశమనం కలుగుతుందంటున్నారు. ఈ నిర్ణయం ఉద్యోగుల వృత్తి నిబద్ధతను పెంచుతుందంటన్నారు. ఈ కొత్త పాలసీ గురించి ప్రభుత్వం వీలైనంత త్వరగా ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతున్నారు. ఈ నిర్ణయం ద్వారా అనేక మంది ఉద్యోగులకు ప్రయోజనం చేకూరుతుందని, వారి పనితీరు మెరుగుపడుతుందని అభిప్రాయపడుతున్నారు. అయితే ప్రభుత్వ నిర్ణయంపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# శ్రీలీలకు ఆఫర్ల మీద ఆఫర్లు..

శ్రీలీల ప్రధానంగా తెలుగు, కన్నడ సినిమాల్లో హీరోయిన్ గా నటిస్తుంది. ఆమె 2017లో చైల్డ్ ఆర్టిస్ట్‌గా తన కెరీర్‌ను ప్రారంభించింది. 2019 కన్నడ కిస్‌తో పాటు తెలుగులో పెళ్లి సందడి, ధమాకా వంటి చిత్రాలతో మంచి పేరు తెచ్చుకుంది. తెలుగు ఉత్తమ నటిగా అవార్డును గెలుచుకుంది ఈ బ్యూటీ. తర్వాత తెలుగు వరుస సినిమాలు చేస్తు బిజీగా ఉన్న ఈ వయ్యారి గురించి కొన్ని విషయాలు తెలుసుకుందాం రండి.. 14 జూన్ 2001న డెట్రాయిట్ లోని మిచిగాన్ లో ఒక తెలుగు కుటుంబంలో జన్మించింది శ్రీలీల. బెంగుళూరులో పెరిగింది. ఆమె తల్లి స్వర్ణలత బెంగళూరులో గైనకాలజిస్ట్. స్వర్ణలత పారిశ్రామికవేత్త సూరపనేని శుభాకరరావుతో విడిపోయిన తర్వాత స్వర్ణలతకు లీల జన్మించింది. తన చిన్నతనంలోనే 5 ఏళ్ల వయసులో భరతనాట్యంలో శిక్షణ ప్రారంభించింది. ఆమె డాక్టర్ కావాలని కోరికతో 2022లో ఆమె చివరి పూర్తి చేసింది ఈ వయ్యారి. 2017లో చిత్రాంగద అనే తెలుగు హారర్ సినిమాతో సినీ రంగ ప్రవేశం చేసింది. ఈ సినిమలో ప్రధాన పాత్రలో కనిపించిన సింధు తోలాని చిన్నప్పటి పాత్రలో నటించింది . తర్వాత కిస్ అనే కన్నడ చిత్రంతో తొలిసారి కథానాయకిగా కనిపించింది. 2021లో పెళ్లి సందడి సినిమాతో కథానాయకిగా తెలుగు చలనచిత్ర అరంగేట్రం చేసింది. ఇందులో ఈమె నటనకి సైమా వైదికపై మోస్ట్ ప్రామిసింగ్ న్యూకమర్ అవార్డు అందుకుంది. తర్వాత ధమాకా చిత్రంలో హీరోయిన్ గా నటించి బ్లాక్ బ్లాక్ బస్టర్ అందుకుంది. దీనికి సైమా ద్వారా ఉత్తమ నటి అవార్డు అందుకుంది. తర్వాత వరుస సినిమాలు చేసింది. 2023లో స్కంద, భగవంత్ కేసరి, ఆదికేశవ, ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్, వంటి సినిమాల్లో నటించగా భగవంత్ కేసరి మాత్రమే ఆకట్టుకుంది. 2024లో గుంటూరు కారంలో నటించిన అది ఆశించిన ఫలితాన్నిఅందుకోలేకపోయింది. అదే ఏడాది పుష్ప 2లో స్పెషల్ సాంగ్ చేసి అలరించింది. ప్రస్తుతం నితిన్ సరసన రాబిన్?హుడ్, రవితేజకి జోడిగా మాస్ జాతర, పవన్ కళ్యాణ్ పక్కన ఉస్తాద్ భగత్ ?సింగ్ చిత్రాల్లో నటిస్తుంది. అలాగే తమిళంలో శివ కార్తికేయన్ హీరోగా వస్తున్న పరాశక్తిలో కథానాయికగా నటిస్తుంది. వీటితో పాటు హిందీలో ఓ సినిమాకి సైన్ చేసింది.





# అందం.. అభినయంతో ఆకట్టుకుంటున్న మృణాళిని రవి

మృణాళిని రవి తమిళం, తెలుగు చిత్రాలలో నటించి కథానాయకిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది. సినిమాల్లో ఆమె నటనతో ప్రేక్షకులను తనదైన శైలిలో ఆకట్టుకుంటుంది ఈ బ్యూటీ. ఎప్పుడు సోషల్ మీడియాలో యాక్టీవ్ గా ఉంటూ తన సినిమా అప్డేట్స్, ఫొటోలతో అభిమానులను అలరిస్తుంది ఈ ముద్దుగుమ్మ. తాజాగా కొన్ని ఫోటోలను షేర్ చేరేసింది. చీరలో ఈ బ్యూటీని చుసిన కుర్రాళ్ల వావ్, సూపర్ అంటూ కామెంట్స్ పెడుతున్నారు. 10 మే 1995న కేంద్రపాలిత ప్రాంతం అయినా పాండిచ్చేరిలో ఓ సాధారణ తమిళ కుటుంబంలో పుట్టి, పెరిగింది మిర్నాళిని రవి. అందంతో పాటు అభినయంతో ప్రేక్షకులను తనదైన నటనకి ఫిదా చేస్తుంది ఈ బ్యూటీ. బెంగుళూరులోని ఈస్ట్ పాయింట్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ నుండి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్‌లో బ్యాచిలర్ డిగ్రీ పట్టభద్రురాలైంది. బెంగుళూరులోనిలో సాఫ్ట్‌వేర్ ప్రొఫెషనల్‌గా పనిచేసింది. నటనపై ఆసక్తితో తన ఉద్యోగాన్ని విడిచిపెట్టింది. తమిళం, తెలుగు భాషలలో సుపరిచితురాలు. డబ్స్మాష్ వీడియోలను అప్‌లోడ్ చేస్తూ సోషల్ మీడియాలో పేరు తెచ్చుకుంది. దర్శకుడు త్యాగరాజన్ కుమారరాజా ఆమె వీడియోలలో ఒకదాన్ని చూసి తనను ఆడిషన్ కోసం పిలిచి తన సినిమాలో ఎంపిక చేసారు. ఆలా 2019లో సూపర్ డీలక్స్ అనే ఓ తమిళ చిత్రంలో ఏలియన్ అమ్మాయిగా సినీ అరంగేట్రం చేసింది ఈ వయ్యారి భామ. తర్వాత అదే ఏడాది వరుణ్ తేజ్ గద్దలకొండ గణేష్ చిత్రంలో ప్రధాన పాత్రలో నటించి తెలుగు తెరకు పరిచయం అయింది. 2023లో సయ్యద్ సోహెల్ కి జోడిగా ఆర్గానిక్ మామా హైబ్రిడ్ అల్లుడు, సుధీర్ బాబుకి జంటగా మామా మశ్చేంద్ర చిత్రాల్లో కనిపించింది. ఇటీవల తమిళ రొమాంటిక్ కామెడీ డ్రామా చిత్రం రోమియో సినిమాతో ఆకట్టుకుంది ఈ అందాల తార.

# 300 కోట్లు దాటిన సంక్రాంతికి వస్తున్నాం




విక్టరీ వెంకటేష్ నటించిన సినిమాలు ప్రేక్షకులకి ఏ మాత్రం బోర్ కొట్టించవు. సూపర్ హిట్ కాకపోయిన మినిమం ఆడతాయి. ఆయన నటించిన తాజా చిత్రం సంక్రాంతికి వస్తున్నాం. ఈ మూవీ సంక్రాంతి కానుకగా వచ్చి సూపర్ హిట్ అయింది. థియేటర్లలో రూ. 300 కోట్లకుపైగా వసూళ్లు సాధించి రికార్డు సృష్టించింది.రీసెంట్‌గా 50 రోజులు కూడా పూర్తి చేసుకుంది. 92 సెంటర్లలో 50 రోజులు పూర్తి కావడంతో ఈ మైలురాయి తమ ఎగ్జిబిటర్లు, పంపిణీదారుల అచంచలమైన అంకితభావంతో సాధ్యమైందని, వారు సినిమాను అన్ని మూలలకు చేరేలా చూశారంటూ దర్శకుడు అనీల్ రావిపూడి ఎమోషనల్ ట్వీట్ చేశారు. అయితే ఇంత మంచి హిట్ తర్వాత వెంకటేష్ కథల విషయంలో చాలా జాగ్రత్తలు పడుతున్నాడట. ఏ సినిమా పడితే ఆ సినిమా చేయకుండా ప్రేక్షకులకి మరింత వినోదం పంచేలా సినిమా చేయాలని అనుకుంటున్నాడట. సంక్రాంతికి వస్తున్నాం సినిమా రిలీజ్ తర్వాత వెంకటేష్ దాదాపుగా 25కు పైగా కథలు విన్నాడని టాక్. అయితే వాటిలో వెంకీ ఒక్కటి కూడా ఓకే చేయలేదు అని టాక్ . ఏ మాత్రం కొద్దిగా బాలేదు అని అనిపించినా ఎంత పెద్ద డైరెక్టర్ అయిన కూడా వెంకటేష్ మొహమాటం లేకుండా నో చెప్పేస్తున్నాడట. అందుకు కారణం గత అనుభవాలే మరి. వెంకటేష్ ప్రధాన పాత్రలో రూపొందిన ఎఫ్ 2, ఎఫ్ 3 చిత్రాలు ఎంత పెద్ద విజయం సాధించాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ సినిమాల తర్వాత శైలేష్ కొలను డైరెక్షన్‌లో సైంధవ్ అనే యాక్షన్ సినిమా చేశాడు. ఆ మూవీ పెద్ద డిజాస్టర్‌గా మిగిలింది. ఆ అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని సంక్రాంతికి వస్తున్నాం సక్సెస్‌ను కంటిన్యూ చేయాలని భావిస్తున్న వెంకటేష్ కథల విషయంలో ఆచితూచి అడుగులు వేస్తున్నాడట.

# డైరెక్టర్ అట్లీకుమార్‌తో బన్నీ సినిమా ప్లాన్






ఒకరు వెయ్యి కోట్ల క్లబ్ లో తాజాగా చేరిన సౌత్ స్టార్ – మరొకరు తన హిందీ సినిమాతో వెయ్యి కోట్లు చూసిన తమిళ డైరెక్టర్. ఇప్పుడు వీరిద్దరూ కలిస్తే 'రెండు వేల కోట్లు' అవుతుందా ఏంటని అనుకుంటున్నారు. ఏమో గుర్రం ఎగరావచ్చు. ఇంతకూ ఆ ఇద్దరు ఎవరంటారా!? స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్, యంగ్ అండ్ ఎనర్జిటిక్ డైరెక్టర్ అట్లీ కుమార్. 'పుష్ప– ద రూల్' రిలీజై రికార్డులు కొట్టేయగానే బన్నీ తరువాతి సినిమా ఏంటనే చర్చ ఫ్యాన్స్ లో ఊపందుకుంది. త్రివిక్రమ్ డైరెక్షన్ లో బన్నీ సినిమా అని కొందరు, కాదు సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో అల్లు అర్జున్ నటించబోతున్నాడని ఇంకొందరు అన్నారు. వారిద్దరూ కాకుండా తమిళ దర్శకుడు అట్లీ కుమార్ తో సాగడానికి బన్నీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలుస్తోంది. ఎందుకని బన్నీ అట్లీ వైపు మొగ్గాడు అన్న ప్రశ్నకు సరైన సమాధానమే వినిపిస్తోంది. అదేమిటంటే – అట్లీ దగ్గర బన్నీకి తగ్గ స్క్రిప్ట్ సిద్ధంగా ఉందట! అంతేకాదు శరవేగంగా ఆ సినిమాను పూర్తి చేసేందుకు తగిన ప్రణాళికను కూడా అట్లీ రూపొందించుకున్నాడట. ఈ అంశాలు నచ్చడం వల్లే బన్నీ, అట్లీ సినిమాకు ఓటేసినట్టు సమాచారం. ఆ సినిమా షూటింగ్ జరుగుతూ ఉండగా, త్రివిక్రమ్, సందీప్ రెడ్డి ఇద్దరిలో ఎవరు ముందుగా సబ్జెక్ట్ తయారు చేసుకుంటే వారి సినిమాలోనే బన్నీ నటించబోతాడనీ తెలుస్తోంది. అంతేకాదు, ఈ సినిమా కోసం ఇప్పటికే బన్నీ విదేశాలకు వెళ్ళి మేకోవర్ అయ్యాడట. అందులో భాగంగానే స్పెషల్ ట్రైనింగ్ కూడా తీసుకున్నాడట. ప్రస్తుతం బన్నీకి ఆల్ ఇండియాలో ఉన్న ఇమేజ్ ను దృష్టిలో పెట్టుకొనే అట్లీ కథను రూపొందించాట. ఈ సినిమాను పాన్ వరల్డ్ మూవీగానూ సిద్ధం చేయాలని అట్లీ తపిస్తున్నట్టు సమాచారం. ఈ చిత్రంలో మరో కీలకమైన పాత్రకు తమిళ హీరో శివకార్తికేయన్‌ను ఎంపిక చేసుకున్నట్టూ తెలుస్తోంది. ప్రస్తుతం సుధా కొంగర దర్శకత్వం వహిస్తున్న చిత్రంలో శివకార్తికేయన్ నటిస్తున్నాడు. సుధతో తన పార్ట్ మొత్తం ఏప్రిల్ లోగా చిత్రీకరించాలని శివకార్తికేయన్ కోరినట్టు సమాచారం. మే నుండి బన్నీ సినిమాలో తాను పాల్గొనబోతున్నానని శివకార్తికేయన్ సన్నిహితులకు చెప్పినట్టూ వినిపిస్తోంది. 'అమరన్'తో తెలుగునాట కూడా క్రేజ్ సంపాదించుకున్న శివకార్తికేయన్ బన్నీ సినిమాలో నటించడమంటే విశేషమే! ఇదిలా ఉంటే బన్నీ – అట్లీ సినిమాలో హీరోయిన్ గా జాన్వీ కపూర్ నటిస్తోందట. ఆమెతో పాటు మరో ఐదుగురు విదేశీ అందాలభామలు కూడా బన్నీతో జోడీ కట్టనున్నట్టు తెలుస్తోంది. మొత్తానికి ఏ విధంగా చూసినా, ఈ సినిమాను ఇంటర్నేషనల్ ఆడియెన్స్ ను టార్గెట్ చేసుకొనే అట్లీ తీసేలా ఉందని తెలుస్తోంది. మరి చకచకా షూటింగ్ జరిపేసి, ఈ చిత్రాన్ని ఎప్పుడు అట్లీ జనం ముందు నిలుపుతాడో చూడాలి.

# రాంగోపాల్‌వర్మకు హైకోర్టులో ఊరట



టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మకి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఆయన దర్శకత్వంలో వచ్చిన కమ్మ రాజ్యంలో కడప రెడ్లు అనే సినిమాకు సంబంధించి నమోదైన కేసులో విచారణపై హైకోర్ట్ స్టే విధించింది. ఈ సినిమాలోని కొన్ని సన్నివేశాలు కొంతమంది వ్యక్తులను ఉద్దేశించి తీయడంతో పాటు విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉన్నాయని ఆర్జీవీపై మంగళగిరి సమీపంలోని ఆత్మకూరుకు చెందిన బండారు వంశీకృష్ణ సీఐడీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును స్వీకరించిన సీఐడీ పోలీసులు ఆర్జీవీకి నోటీసులు ఇవ్వడంతో పాటు విచారణకు హాజరుకావాలని కోరారు. అయితే సీఐడీ నోటీసులను సవాల్ చేస్తూ ఆర్జీవీ హైకోర్టును ఆశ్రయించారు. తనపై నమోదు చేసిన కేసును కొట్టేయాలని కోరుతూ హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేశాడు. అయితే ఈ పిటిషన్‌కి సంబంధించి ఆర్జీవీ తరపు న్యాయవాదులు నేడు తమ వాదన వినిపిస్తూ.. 2019లో విడుదలైన సినిమాపై ఇన్నాళ్లకు ఫిర్యాదు చేయడం సమంజసం కాదని వాదించారు. ఈ వాదనను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు, ఐదేళ్ల తర్వాత ఇప్పుడు ఫిర్యాదు చేయడం ఏంటి? అని ప్రశ్నించింది. అలాగే ఈ కేసుపై విచారణకు స్టే విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఆర్జీవీపై సీఐడీ తదుపరి చర్యలు తాత్కాలికంగా నిలిచిపోయాయి.



# ఛావా కోసం కలెక్టర్‌కు విజ్ఞప్తి

బాలీవుడ్‌లో బ్లాక్ బస్టర్ అందుకున్న ఛావా సినిమాను తెలుగులో విడుదల చేయనున్న విషయం తెలిసిందే. మార్చి 07న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా విడుదలకు ముందే చిక్కుల్లో పడింది. ఈ సినిమా తెలుగు వెర్షన్ విడుదలను ఆపివేయాలంటూ ఆంధ్రప్రదేశ్ ముస్లిం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మొహమ్మద్ జియా ఉల్ హక్ నేతృత్వంలోని బృందం నెల్లూరు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించింది. ఈ లేఖలో ఛావా చిత్రం విడుదలను ఆపివేయాలని ఈ చిత్రం చరిత్రను వక్రీకరించి చిత్రీకరించబడిందని, దీని విడుదల వల్ల రాష్ట్రంలో మత సామరస్యం దెబ్బతినే అవకాశం ఉందని తెలిపారు. ఈ వినతిపత్రంపై నెల్లూరు జిల్లా కలెక్టర్ నుంచి ఎలాంటి ప్రకటన రాలేదు. అయితే సినిమా విడుదలపై తుది నిర్ణయం స్థానిక అధికారులు సెన్సార్ బోర్డు అభిప్రాయాల ఆధారంగా ఉండే అవకాశం ఉంది. మరోవైపు ఈ విషయం సోషల్ మీడియాలో కూడా విస్తృత చర్చకు దారితీసింది, కొందరు ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తుండగా.. మరికొందరు ఫెడరేషన్ ఆందోళనలను సమర్థిస్తున్నారు. ఛావా సినిమా విషయానికి వస్తే.. మహారాష్ట్ర యోధుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ పెద్ద కుమారుడు శంభాజీ మహరాజ్ జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమా వచ్చింది.

## తాగునీటిని ఇతర అవసరాలకు వాడితే జరిమానా

**సిద్దిపేట,మార్చి6( వెలుతురు):**

వాటర్‌బోర్డు సరఫరా చేసే తాగునీటిని ఇతర అవసరాలకు వినియోగించిన వ్యక్తికి అధికారులు జరిమానా విధించిన ఘటన జూబ్లీహిల్స్‌లో బుధవారం చోటుచేసుకుంది. వాటర్‌బోర్డు ఎండీ అశోక్ రెడ్డి పంజాగుట్ట నుంచి జూబ్లీహిల్స్ ప్రధాన రహదారిపై వెళ్తుండగా రోడ్డు నంబర్ 78లో నీరు లీకేజీ అవుతున్నట్లు గమనించాడు. స్థానిక జీఎం హరి శంకర్‌ను పరిశీలించాలని ఆదేశించారు. దీంతో ఆయన మేనేజర్‌తో కలిసి అక్కడికి వెళ్లి చూడగా ఓ వ్యక్తి వాటర్‌బోరు సరఫరా చేసే నీటితో బైక్‌ను కడుగుతున్నాడు. ఈ విషయాన్ని ఎండీకి వివరించగా ఆగ్రహం వ్యక్తం చేశారు. అతడికి నోటీసు అందించి రూ.వెయ్యి జరిమానా విధించారు. తాగునీటి కోసం ఉద్దేశించిన రక్షిత నీటిని వాహనాలను శుభ్రం చేయడానికి, గార్డెనింగ్, ఇళ్ల పరిసరాలను కడగడానికి వినియోగిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

## వీసా గడువు ముగిసినా నగరంలోనే తిష్ట

- **ముగ్గురిని విదేశీయులను అరెస్టు చేసిన పోలీసులు**

**హైదరాబాద్,మార్చి6( వెలుతురు):**

నగరంలో చాలామంది విదేశాల నుంచి వచ్చి వీసా గడువు ముగుస్తున్నా అక్కడకు వెళ్లడం లేదు. దీంతో ఇలాంటి వారిని పట్టుకునేందుకు పోలీసులు విస్తృత తనిఖీలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే వీసా గడువు ముగిసినా నగరంలో అక్రమంగా ఉంటూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న ముగ్గురు విదేశీయులను వెస్ట్‌జోన్ పోలీసులు అదుపులోకి తీసుకుని వారి దేశాలకు పంపించారు. లైబీరియాకు చెందిన కర్మో మార్టిన్ స్టూడెంట్ వీసాపై 2019లో నగరానికి వచ్చాడు. నిజాం కళాశాలలో 2020 నుంచి 2023 వరకు చదువుకున్నాడు. బ్యాక్ లాగ్‌లు ఉన్నాయని తప్పుడు సమాచారం ఇస్తూ వీసాను పొడిగించుకుంటున్నాడు. సీసీఎస్ అధికారులు అతడిని అదుపులోకి తీసుకొని ఫిబ్రవరి 26న లెబనాన్‌కు పంపించారు. ఉగాండాకు చెందిన పి కబటుకు మేరీ అపోలో ఆస్పత్రిలో చికిత్స తీసుకోవాలంటూ మెడికల్ వీసాపై 2024 డిసెంబర్‌లో నగరానికి వచ్చింది. నగరంలో ఉంటూ వ్యభిచారం చేస్తుండగా సీసీఎస్ అధికారులు అరెస్ట్ చేశారు. విచారణలో మెడికల్ వీసాపై వచ్చిన మేరీ ఇప్పటి వరకు అపోలో ఆస్పత్రికి వెళ్లలేదని తెలుసుకున్నారు. ఆమెను ఈనెల 4న ఉగాండాకు తిరిగి పంపించారు. నైబీరియాకు చెందిన స్టూడెంట్ వీసాపై 2022లో నగరానికి వచ్చాడు. ఏవీ కాలేజ్‌లో చదువుకునేందుకు వీసా తీసుకున్న ఇతడు కనీసం అడ్మిషన్ కూడా తీసుకోకుండా అక్రమంగా ఉంటున్నాడు. వ్యభిచార గృహం నిర్వహణ కేసులో సీసీఎస్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇతడిని ఈనెల 5న లైబీరియాకు పంపించారు.

## అప్పుల బాధతో దంపతుల ఆత్మహత్యాయత్నం

- **భర్త మృతి.. భార్య పరిస్థితి విషమం**




**ఆదిలాబాద్,మార్చి6( వెలుతురు):**

అటు ప్రకృతి కన్నెర్ర.. ఇటు ప్రభుత్వం నిర్లక్ష్యంతో రైతులు ఆత్మహత్య బాట పడుతున్నారు. ఆదిలాబాద్ జిల్లా నేరేడుకొండ మండలంలో ఓ రైతు దంపతులు అప్పుల ఇబ్బందులతో ఆత్మహత్యకు ఒడిగట్టారు. వీరిలో భర్త మృతి చెందగా భార్య పరిస్థితి విషమంగా ఉంది. మండలంలోని వదూర్‌కు చెందిన ఆడెపు పోశెట్టి(60), ఇందిరా(52) అనే రైతు దంపతులు ఆర్థిక సమస్యల కారణంగా పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారు. పోశెట్టి మరణించగా భార్య ఇందిరాను చికిత్స కోసం రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. ఇద్దరి దంపతులకు మూడెకరాల భూమి ఉండగా ఇటీవల పత్తి కంది పంటలను సాగు చేశారు. వీరికి రెండు లక్షల 30 వేల వరకు అప్పులు ఉన్నాయి. పంట నష్టంతో పాటు వారికి ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ సైతం మాఫీ కాలేదు. ఇటీవల ఇద్దరు కూతుర్ల వివాహం చేయడంతో పాటు, నూతన గృహం సైతం నిర్మించినట్లు స్థానికులు తెలిపారు.

## అడుగంటుతున్న భూగర్భ జలాలు

- **ఆందోళన చెందుతున్న రైతులు**



**పెద్దపల్లి,మార్చి6( వెలుతురు):**

రోజురోజుకూ భూగర్భ జలాలు పడిపోతున్నాయి. దీంతో ఒక వైపు బోర్లు ఎత్తిపోతుండగా.. మరో వైపు బావుల్లో నీరు అడుగంటి పోతున్నాయి. దీంతో సాగు కష్టాల్లో, ఆర్థిక నష్టాల్లో రైతులు కూరుకుపోతున్నారు. నిన్న మొన్నటి వరకు పెద్దపల్లి జిల్లాపై కుండగా ఉన్న కాళేశ్వరం ప్రాజెక్టులోని అంతర్భాగమైన అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో చుక్కనీరు లేకపో వడంతో బోర్లు, బావులు అడుగంటుతున్నాయి. దీంతో రైతులు తిరిగి బోర్లు వేసుకోవడం, బావులను పూడిక తీయడం లాంటి పనులను చేపడుతూ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. తలాపున పారుతున్న గోదావరి నీ సేను నీ సెలుక ఎడారి అని స్థానిక కవి రచయిత మల్లావజ్జల సదాశివుడు మూడు దశాబ్ధాల క్రితం తెలంగాణ సాగు నీటి కష్టాలను ఏకరువు పెట్టగా పదేళ్ల తర్వాత తిరిగి అదే పరిస్థితులు నెలకొనడంతో కాంగ్రెస్ పాలన వచ్చింది కష్టాలను వెంట బెట్టుకొని వచ్చిందనే విధంగా పాలన సాగుతుండటంతో రైతుల్లో అసహనం వ్యక్తం అవుతున్నది. పెద్దపల్లి జిల్లాలోని మంథని, ముత్తారం, పాలకుర్తి, అంతర్గాం, ధర్మారం మండలాల్లో భూగర్భ జలాలు పడిపోతున్నాయి. 2023 ఫిబ్రవరి నెలలో భూగర్భజలాలు 5.47మీటర్ల లోతులో ఉండగా 2024ఫిబ్రవరి మాసంలో 5.09మీటర్ల లోతులో, 2025 ఫిబ్రవరి మాసంలో 5.44మీటర్ల లోతులోకి పడిపోయాయి. బీఆర్ఎస్ పార్టీతో కక్షతో కాళేశ్వరంను పక్కన పెట్టి తెలంగాణ రైతాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిలువునా ముంచుతున్నదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ పాలనలో మోటార్లతో పని లేకుండానే కాలువల్లో సాగు నీరు పారిందని, కాళేశ్వరం గేట్లు ఎత్తడంతో బోర్లన్నీ ఎత్తిపోయి బోర్లల్లో కూడా చుక్క నీరు రావడం లేదని మూడేళ్ల దాకా ఇక సాగు అంతేనా..? అలాగైతే తాము ఎలా బ్రతుకుతామని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# అధికార కాంగ్రెస్‌కు దిమ్మతిరిగే షాక్

- **ఎమ్మెల్సీ ఎన్నికల్లో చతికిలపడ్డ పార్టీ**
- **క్షేత్రస్థాయిలో కానరాని సమన్వయం**
- **అధికారం దక్కడంతో ప్రజలకు దూరంగా కార్యకలపాలు**




**కరీంనగర్,మార్చి6( వెలుతురు):**

రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీకి దిమ్మతిరిగే షాక్ తగిలింది. కాంగ్రెస్ కొత్త వ్యయహారాల ఇన్‌ఛార్జ్ ఇక్కడికి వచ్చిన సమయంలోనే ఎమ్మెల్సీ ఫలితాలు చేదు అనుభవాన్ని చూపాయి. కాంగ్రెస్ కార్యకర్తలు క్షేత్రస్తాయిలో పనిచేయాలని, నటనలు చేయొద్దని హెచ్చరిస్తున్న నేపథ్యంలోనే రెండు ఎమ్మెల్సీలను బిజెపి కైవసం చేసుకుంది. ఇది ఓ రకంగా అధికార కాంగ్రెస్‌కు హెచ్చరిక లాంటిది. ఉత్తర తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా భావించే ఈ ఎన్నికల్లో రెండు స్థానాలను బిజెపి ఎగురేసుకు పోయింది. గ్యాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీలను రెండూ బిజెపి ఖాతాలో పడ్డాయి. ఇది ఓ రకంగా విద్యావంతుల్లో కాంగ్రెస్ పట్ల నిరసనలకు నిదర్శనంగా చూడాలి. ఉద్యోగాల భర్తీపై నిరుద్యోగుల్లో ఉన్న నిసనగా చూడాలి. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానంలో బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి, టీచర్ ఎమ్మెల్సీలో మల్క కొమురయ్యలు విజయం సాధించారు. ఉమ్మడి కరీంనగర్–ఆదిలాబాద్–నిజామాబాద్–మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాన్ని ఆరేళ్ల క్రితం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నెగ్గిన కాంగ్రెస్‌కు ఇప్పుడు అధికారంలో ఉన్నా ఎదురుదెబ్బ తగిలింది. సిటింగ్ స్థానం కావడం... రాష్ట్రంలో పార్టీ అధికారంలో ఉన్నందున తప్పనిసరిగా గెలిచి తీరాలని అధిష్ఠానం పీసీసీకి, మంత్రులకు, ఎమ్మెల్యేలకు దిశానిర్దేశర చేసినా చివరికి ఓటమి తప్పలేదు. త్వరలో మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పోస్టుల్లో నియామకాలు, పీసీసీ కార్యవర్గంలో పదవుల పంపకం ఉంటుంది కాబట్టి ఆశావహులు ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపును ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని పనిచేస్తారని తొలుత అందరూ భావించారు. కానీ వారు కూడా పెద్దగా క్షేత్రస్థాయిలో తిరగలేదు. అలాగే అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌కు వచ్చే మెజార్టీనే ఎమ్మెల్యేల పనితీరుకు గీటురాయిగా పరిగణిస్తామని పార్టీ ముందే అంతర్గతంగా చెప్పినా ఫలితం లేకపోయింది. కాంగ్రెస్‌ను దెబ్బ కొట్టాలని భాజపాకు పరోక్షంగా మద్దతు ఇచ్చేందుకు భారాస లోపాయికారీ ఒప్పందం చేసుకుందని తాము ముందే పలుమార్లు చెప్పినా ఈ వ్యూహాన్ని ఛేదించేందుకు క్షేత్రస్థాయిలో పక్కా ప్రణాళికతో పనిచేయలేదని అధికార పార్టీ నేతలు పేర్కొన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ సొంత జిల్లా నిజామాబాద్‌లో సైతం నేతలు సరిగా పనిచేయలేదు. పైగా ఆయన పీసీసీ పగ్గాలు చేపట్టిన తరవాత నేరుగా జరిగిన తొలి ఎన్నిక ఇది. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు, ఉద్యోగాల భర్తీ వంటి అంశాలను పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు ఓటర్ల దగ్గరకు వెళ్లి చెప్పి ఆకట్టుకోలేకపోయారు. ఓటర్లంతా పట్టభద్రులు కావడంతో వారిని ఆకట్టుకోవడానికి ప్రత్యర్థులు సోషల్ మీడియాలో ప్రచారాన్ని ప్రధాన అస్త్రంగా వినియోగించుకుంటే కాంగ్రెస్ నేతలు ఈ విషయంలో పట్టనట్లు వ్యవహరించారనే విమర్శలున్నాయి. అభ్యర్థి ఎంపికలో జాప్యం జరగడం, ముందు నుంచి అనుకున్నవారికి కాకుండా చివరి క్షణంలో మరొకరికి టిక్కెట్ ఇవ్వడం కూడా పార్టీకి నష్టం కలిగించిందన్న విమర్శలు ఉన్నాయి. పోలింగ్‌కు కొద్దిరోజుల ముందు సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా వెళ్లి మూడు చోట్ల సభలు పెట్టినా ఫలితం దక్కలేదు. ప్రధాన ప్రతిపక్ష పార్టీ భారాస ఈ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండటంతో కాంగ్రెస్, భాజపాల మధ్య ద్విముఖ పోరు గురించే ఎక్కువగా చర్చ జరిగింది. కానీ బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ గట్టి పోటీనివ్వడం కాంగ్రెస్‌ను దెబ్బతీసింది. వాస్తవానికి ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్ తనకే వస్తుందని హరికృష్ణ చాలా ముందు నుంచే క్షేత్ర స్థాయిలో పనిచేశారు. చివరిక్షణంలో నరేంద్‌రెడ్డిని తెరపైకి తేవడంతో హరికృష్ణ బీఎస్పీ నుంచి బరిలోకి దిగడం కాంగ్రెస్‌కు ప్రతికూలంగా మారింది. హరికృష్ణకు టికెట్ ఇవ్వాలని కోరిన కొందరు కాంగ్రెస్ నేతలు పార్టీ అభ్యర్థి నరేందర్‌రెడ్డి విజయానికి కష్టపడి పనిచేయలేదని తెలుస్తోంది. ఉద్యోగులకు, రిటైరైన వారికి బిల్లుల చెల్లింపులు రాష్ట్ర ప్రభుత్వం బాగా ఆలస్యం చేస్తుండటం కూడా విద్యావంతుల్లో అసంతృప్తి ఉన్నట్లు పార్టీ వర్గాలు అంటున్నాయి. ఈ ఎమ్మెల్సీ నియోజకవర్గం 15 జిల్లాలు, 42 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో విస్తరించి ఉంది. ఈ జిల్లాల పరిధిలో కాంగ్రెస్ పార్టీకి ముగ్గురు మంత్రులు, నలుగురు ఇంఛార్జి మంత్రులు, 23 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. పైగా భారాసకు చెందిన కొందరు ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్‌కు మద్దతిచ్చారు. నేరుగా ఎమ్మెల్యేలు లేని అసెంబ్లీ నియోజకవర్గాలకు పార్టీ ఇంఛార్జులను సైతం నియమించింది. ప్రధాన ప్రత్యర్థి భాజపాకు నలుగురు ఎంపీలుండటం, వారిలో ఒకరు కేంద్ర మంత్రి అయినందున గట్టిగా పోరాడతారని, దాన్ని దృష్టిలో పెట్టుకుని ఎక్కడికక్కడ పార్టీ స్థానిక శ్రేణులతో కలసి వ్యూహం రచించాలని సీఎం రేవంత్‌రెడ్డి ముందే సూచించారు. కానీ క్షేత్రస్థాయిలో చాలామంది ఆ మేరకు శ్రద్ధతో పనిచేయలేదు. ఈ ఎన్నికలతో ఓ రకంగా అధికార పార్టీకి హెచ్చరిక లాంటిది. మంత్రులు విమర్శలకే పరిమితం అవుతున్నారు. పనులు జరగడం లేదు. మూసపద్ధతిలో పాలన సాగిస్తున్నారు. ఇచ్చిన హామీలు పక్కన పెట్టినా, రోజువారీ కార్యక్రమాలు సజావుగా సాగడం లేదన్న విమర్శలు ఉన్నాయి.



# గంజాయి మాదక ద్రవ్యాల వినియోగంపై ఉక్కుపాదం

- **రాష్ట్రాన్ని గంజాయి రహిత రాష్ట్రంగా మార్చుతాం**
  **- హెూంమంత్రి వంగలపూడి అనిత**

**అమరావతి,మార్చి6( వెలుతురు):**

గంజాయి మాదక ద్రవ్యాల వినియోగంలో కూటమి ప్రభుత్వం సహించేదే లేదని హెూంమంత్రి వంగలపూడి అని అన్నారు. ఏపీ శాసమండలిలో మాదక ద్రవ్యాల వినియోగంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా హెూంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. గంజాయిపై ఉక్కు పాదం మోపుతామని మొట్టమొదటి టార్గెట్‌గా పెట్టుకొని ముందుకు వెళ్తున్నామని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గంజాయి నియంత్రణ కోసం ఈగల్ వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. గత ప్రభుత్వంలో సీఎం ఇంటి దగ్గరే గంజాయి తాగి అత్యాచారం చేస్తే కనీసం నిందితులను గుర్తించే పరిస్థితి లేకుండా ఉన్నాయని మండిపడ్డారు. 2021 దేశ వ్యాప్తంగా 7 లక్షల 40 వేల గంజాయి దొరికితే అందులో 2 లక్షల గంజాయి ఏపీలో పట్టుపడిందని వెల్లడించారు. డ్రోన్ కార్పొరేషన్‌తో డ్రోన్‌లు వాడకం తీసుకొచ్చామని తెలిపారు. డ్రోన్ వస్తే పోలీసులు వస్తారని అనేక ప్రాంతాల్లో స్వయంగా గంజాయి పండిస్తున్న వాళ్లే ధ్వంసం చేసుకుంటున్న పరిస్థితులు ఉన్నాయన్నారు. గంజాయి సాగు అనేది 90% వరకు తగ్గిపోయిందని తెలిపారు. నార్కోటిక్ చట్టం ప్రకారం సాగు చేసిన, అమ్మిన, దానిని ప్రేరేపించిన, దానిని ఉపయోగించిన




గంజాయి విషయంలో కఠినమైన చట్టాలు ఉన్నాయన్నారు. అనేక మంది వెనుకబడిన వర్గాల పిల్లలు ఈ కేసుల్లో ఇరుక్కున్న మాట వాస్తవమన్నారు. అన్ని డిపార్ట్‌మెంట్లలో గంజాయి నియంత్రణపై కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. గంజాయి నియంత్రణలో భాగంగా ఆస్తులు జప్తు కూడా చేస్తున్నామని తెలిపారు. దేశంలోనే మొట్టమొదటి కొకైన్ కేసు కూటమి ప్రభుత్వంలో కాదని.. 2021లో వైజాగ్‌లో మూడు గ్రాములకు సంబంధించి కొకైన్ కేసు నమోదు జరిగిందని చెప్పారు. 2025లో గుంటూరులో కొకైన్ కేసు నమోదు చేశామన్నారు. డ్రగ్ కంట్రోల్.. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌లతో కోఆర్డినేషన్ చేస్తున్నామన్నారు. గంజాయికి అలవాటు పడిన వారిని మత్తు పదార్థాలకు బానిసలైన వారిని డీ అడిషన్ సెంటర్లకు పంపిస్తున్నామన్నారు. ఏపీలో సాగు తగ్గిన తర్వాత ఒడిస్సా నుంచి ఏపీకి ఎక్కువగా ట్రాన్స్‌పోర్టు అవుతుందన్నారు. 70 వేల కిలోల గంజాయిని ఒడిస్సా నుంచి వస్తున్న నేపథ్యంలో పట్టుకోవడం జరిగిందని.. దానిని స్మాష్ చేయడం జరిగిందన్నారు. ఒడిస్సా ప్రభుత్వంతో కూడా ఒక కోఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేశామని తెలిపారు. తెలంగాణ, తమిళనాడు ప్రభుత్వాలతో కూడా కోఆర్డినేషన్ మీటింగ్లు ఏర్పాటు చేస్తున్నామని హెూంమంత్రి అనిత పేర్కొన్నారు.

# గత కాలాన్ని చెప్పేదే చరిత్ర

- **ప్రపంచ చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించిన వెంకయ్యనాయుడు**
- **తెలుగులో పుస్తకం రాయడం అంతతేలికేమీ కాదు : వెంకయ్యనాయుడు**

**అమరావతి,మార్చి6( వెలుతురు):**

తెలుగు భాషలో ప్రపంచ చరిత్ర పుస్తకం ఆవిష్కరణ హర్షణీయమని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. విశాఖ గీతం యూనివర్సిటీలో దగ్గుబాటి వెంకటేశ్వరరావు రచించిన ప్రపంచ చరిత్ర పుస్తకావిష్కరణ కార్యక్రమంలో వెంకయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మన గుర్తింపునకు చరిత్ర అనేది ఒక పునాది అని తెలిపారు. ప్రపంచ చరిత్రను పుస్తకంగా రాయడం అంత తేలికేమీ కాదన్నారు. ఎన్టీఆర్ నటన గురించి పుస్తకం రాయడం కూడా సాధ్యమయ్యే పని కాదన్నారు. వివిధ సంఘటనల క్రమేణా ఎలా మారాయో చరిత్ర చెబుతుందని తెలిపారు. రాజకీయాలు, ఆర్థికశాస్త్రం, మానవ సమాజంలోని అన్ని అంశాలు చరిత్ర చెబుతుందని చెప్పారు. చరిత్ర ద్వారా అన్ని తెలుసుకుని భవిష్యత్‌లో ముందుకెళ్లాలని ఆయన అన్నారు. చరిత్రను సరిగా నమోదు చేయడం చాలా అవసరమని చెప్పుకొచ్చారు. భారత దేశ



చరిత్ర వక్రీకరణకు గురైందన్నారు. ప్రపంచ చరిత్రలో జరిగిన పరిణామ క్రమాన్ని సరళమైన భాషలో తీసుకురావడం ముదావహమని పేర్కొన్నారు. “నేను ప్రస్తుతం రాజకీయాల్లో లేను. నేను పదవి విరమణ చేశానే కానీ పెదవి విరమణ చేయలేదు” అని అన్నారు. మాతృభాషలో విద్యను ప్రోత్సహించాలని తెలిపారు. ముందు మాతృభాషను అందరూ నేర్చుకోవాలని సూచించారు. మాతృభాష కళ్ల వంటిది.. ఆంగ్ల భాష కళ్లద్దాల వంటిదని మాజీ ఉపరాష్ట్ర పతి వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ హాజరయ్యారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com